తరంగాలు
రిపోర్టర్లు కావలెను
అతి తక్కువ కాలంలో తెలుగు రాష్ట్రాల్లో అత్యంత ప్రజాదరణ పొందుతున్న 'తరంగాలు' జాతీయ దినపత్రిక నందు పనిచేయుటకు తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌లోని అన్ని జిల్లాలోని అన్ని మండలాల నుండి రిపోర్టర్లు కావలెను.
సంప్రదించండి...
94949 23460

ఎడిటర్ : గడ్డం నాగరాజు
RNI . TELTEL / 2022 / 83463
జాతీయ దిన పత్రిక
# తరంగాలు
Tharangalu Daily News Paper
ప్రతి అక్షరం.... సామాన్యుడి అస్త్రం...

హైదరాబాద్
బుధవారం
23 అక్టోబర్ 2024
సంపుటి : 02
సంచిక : 128
పేజీలు : 12
వెల రూ.5.00

Epaper : WWW.tharangalu.comEpa
Published From: Hyderabad,Circulated: Hyderabad,Nalgonda,Khammam,Rangareddy,sangareddy,Warangal,Kurnool,Kadapa,Amaravathi,Krishna




## ఎన్ఐసికి ధరణి పోర్టల్ నిర్వహణ బాధ్యత

మూడేండ్ల పాటు నిర్వహణ బాధ్యత

- పనితీరు బాగుంటే మరో రెండేళ్ల పెంపు
- ఉత్తర్వులు జారీ చేసిన రాష్ట్ర సర్కారు
- ఈ నెల 29తో ముగియనున్న ప్రస్తుత సంస్థ గడువు
- ఈ నెల 25న సెక్రటేరియట్ లో జాయింట్ మీటింగ్

హైదరాబాద్,
ధరణి పోర్టల్ నిర్వహణ బాధ్యతలను కేంద్ర ప్రభుత్వ సంస్థ నేషనల్ ఇన్ఫర్మేటిక్స్ సెంటర్ ఎన్ఐసీకి రాష్ట్ర ప్రభుత్వం అప్పగించింది. ఈ -మిగతా 3 లో



## సవాళ్ల సమయంలోనూ అభివృద్ధి బాట

- నూతన అవకాశాలను అందిపుచ్చుకుంటున్న భారత
- ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ వెల్లడి

న్యూఢిల్లీ,
ప్రపంచం సవాళ్లను ఎదుర్కొంటున్న వేళ కూడా నూతన వృద్ధి అవకాశాలను అందిపుచ్చుకోవడంలో భారత్ మెరుగైన స్థానంలో ఉందని ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ అన్నారు. వస్తు, సేవల విభాగంలో అనేక దేశాలకు భారత్ కీలక భాగస్వామిగా మారాలని భావిస్తోందన్నారు. కొలంబియా యూనివర్సిటీలో -మిగతా 3 లో



## పార్లమెంట్ తరహాలో అసెంబ్లీ సెంట్రల్ హాల్

- కేటీఆర్ ఇఆర్వీ వద్దకు వెళ్లడం జోక్
- ఫోన్ ట్యాపింగ్‌లో బండారం బయటకపడక తప్పదు
- మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి వెల్లడి

హైదరాబాద్,
పార్లమెంట్ సెంట్రల్ హాల్ తరహాలో అసెంబ్లీ, కౌన్సిల్ ఒకే దగ్గర ఏర్పాటు చేస్తున్నామని మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి వెల్లడించారు. తెలంగాణ అసెంబ్లీని అఘాఖాన్ ట్రస్ట్ రూ. 49 కోట్ల అంచనాతో రెనోవేట్ చేస్తుందని మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి తెలిపారు. 3 నెలల్లో అసెంబ్లీలో చేపట్టిన పనులు పూర్తి చేయాలని సీఎం రేవంత్‌రెడ్డి చెప్పారని అన్నారు. నిజాం తరహాలో అసెంబ్లీని ఎలా కట్టారో అలా మార్పులు చేస్తున్నామని తెలిపారు. మంగళవారం అసెంబ్లీలో మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి పనులను పరిశీలించిన అనంతరం మీడియాతో మాట్లాడుతూ.... -మిగతా 3 లో



## రష్యాలో బ్రిక్స్ దేశాల సదస్సు

- రష్యాకు చేరుకున్న ప్రధాని మోడీ

న్యూఢిల్లీ,
ప్రధానమంత్రి నరేంద్ర మోదీ రెండు రోజుల రష్యా పర్యటనకు బయల్దేరారు. రష్యాలోని కజాన్‌లో 16వ బ్రిక్స్ సమ్మిట్‌లో మోదీ పాల్గొంటారు. ఈ పర్యటనలో ప్రధాని బ్రిక్స్ సభ్య దేశాల అధినేతలతో ద్వైపాక్షిక చర్చలు జరుపుతారు. బ్రిక్స్ ప్రారంభించిన కార్యక్రమాల -మిగతా 3 లో

## ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి అనుచరుడు దారుణ హత్య



- మీకో దండం.. మీ పార్టీకో దండ
- కాంగ్రెస్ హయాంలో ఇంత దారుణమా
- బిఆర్ఎస్ రాజ్యంలో ఉంది ..
- ప్రమాదం ఉన్నదని చెప్తూనే ఉన్నా..
- హత్యకు నిరసనగా అనుచరులతో కలిసి జీవన్‌రెడ్డి ధర్నా
- హత్యను తీవ్రంగా ఖండించిన ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్

జగిత్యాల,
కాంగ్రెస్ ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి ముఖ్య అనుచరుడు, మాజీ ఎంపీటీసీ మారు గంగారెడ్డి (58) దారుణహత్యకు గురయ్యారు. జగిత్యాల జిల్లా జాబితాపూర్‌లో ఈ ఘటన చోటుచేసుకుంది. ఆదివారం ఉదయం సంతోష్ అనే వ్యక్తి గంగారెడ్డిని కారుతో ఢీకొట్టాడు. ఆ తర్వాత కత్తితో పొడిచాడు. తీవ్రగాయాలపాలైన గంగారెడ్డిని స్థానికులు ఆస్పత్రికి తరలిస్తుండగా -మిగతా 2 లో



## శాంతిభద్రతలపై వివేకంతో ఆలోచించండి

బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్

హైదరాబాద్,
రాష్ట్రంలో శాంతి భద్రతలు కాపాడే విషయంలో ఇకనైనా ప్రభుత్వ పెద్దలు వివేకంతో ఆలోచించాలని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. పోలీసు ఉన్నతాధికారులకు పూర్తి స్వేచ్ఛనివ్వాలని సూచించారు. -మిగతా 3 లో

## నేడు వయనాడ్‌లో ప్రియాంక నామినేషన్



- హాజరవుతున్న సోనియా, రాహుల్, ఖర్గే
- నామినేషన్ కార్యక్రమానికి రేవంత్ రాక

తిరువనంతపురం,
కేరళలోని వయనాడ్ లోక్‌సభ ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థిగా తొలిసారి ఎన్నికల బరిలోకి దిగుతున్న ప్రియాంక గాంధీ బుధవారం నామినేషన్ దాఖలు చేయనున్నారు. 23వ తేదీ బుధవారంనాడు ఆమె నామినేషన్ వేయనున్నట్టు పార్టీ వర్గాల సమాచారం ఇచ్చాయి. ప్రియాంక నామినేషన్ కార్యక్రమానికి కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే, పార్టీ మాజీ అధ్యక్షులు సోనియాగాంధీ, రాహుల్ గాంధీ హాజరవుతున్నారు. మధ్యాహ్నం 11 గంటలకు కల్పెట్ట న్యూ బస్టాండ్ నుంచి రాహుల్, ప్రియాంక కలిసి రోడ్‌షోలో పాల్గొంటారు. అక్కడి నుంచి నేరుగా జిల్లా -మిగతా 3 లో

## ఇవాళ రేపు భారీ వర్షాలు..

- తీరం వైపు దూసుకొస్తున్న వాయుగుండం
- వంద కిలోమీటర్ల వేగంతో ఈదురుగాలులు
- ఉభయ తెలుగు రాష్ట్రాలకు భారీ వర్ష సూచన

అమరావతి/హైదరాబాద్,
ఈనెల 23,24వ తేదీల్లో ఏపీలో భారీ వర్షాలు కురుస్తాయని వాతావరణశాఖ హెచ్చరించింది. బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడనం వాయుగుండంగా మారి బుధవారం నాటికి తుఫాన్‌గా బలపడనుందని వెల్లడించింది. రెండు రోజుల పాటు ఉత్తరకోస్తాలో భారీ వర్షాలు కురుస్తాయని స్పష్టం చేసింది. తీరం వైపు వెళ్లే కొద్దీ తుఫాన్ మరింత బలపడనున్నట్లు అధికారులు తెలిపారు. తుఫాను తీరందాటే సమయంలో గంటకు 100-110 కి.మీ వేగంతో ఈదురుగాలులు వీస్తాయని, సముద్రం అలజడిగా ఉంటుందని, మత్స్యకారులు వేటకు -మిగతా 3 లో



## కాళేశ్వరంపై నేటినుంచి క్రాస్ ఎగ్జామినేషన్



**తరంగాలు** హైదరాబాద్,

కాళేశ్వరం వ్యవహారంలో బుధవారం నుంచి మళ్లీ క్రాస్ ఎగ్జామినేషన్ జరగనుంది. ఇంజినీర్లు, విశ్రాంత ఇంజినీర్లు, ఉన్నతాధికారులను న్యాయ విచారణ జరుపుతున్న జస్టిస్ పీసీ ఘోష్ విచారించనున్నారు. గతంలో విచారణ చేసిన వారిని కూడా మళ్లీ పిలవనున్నారు. ఈనెల 29 వరకు క్రాస్ ఎగ్జామినేషన్ కొనసాగనుంది. మంగళవారం నీటిపారుదలశాఖ అధికారులతో ఆయన సమావేశ మయ్యారు. వీలైనంత త్వరగా తుది నివేదిక ఇవ్వాలని విజిలెన్స్ డీజీని జస్టిస్ పీసీ ఘోష్ ఆదేశించారు. ఆనకట్టలు నిర్మించిన సంస్థల ప్రతినిధులనూ జస్టిస్ పీసీ ఘోష్ విచారించనున్నారు. నిర్మాణానికి సంబంధించిన అన్ని రికార్డులు, సంస్థల లావాదేవీల వివరాలను కమిషన్ పరిశీలించనుంది. అఫిడవిట్ దాఖలు చేసిన వి. ప్రకాశ్‌ను కూడా విచారించనుంది. ఎన్డీఎస్ఏ, కాగ్ నివేదికల ఆధారణంగా విచారణ జరగనుంది.

## తొమ్మదో అంతస్తు నుంచి దూకి టెకీ ఆత్మహత్య




**తరంగాలు** హైదరాబాద్,

రామంతపూర్ లో సాఫ్ట్ వేర్ ఉద్యోగిని ఆత్మహత్య కలకలం రేపుతోంది. రామంతపూర్ లోని సీఎస్ టెక్నాలజీ లో కస్టమర్ రిలేషన్స్ ఎగ్జిక్యూటివ్ గా విధులు నిర్వహిస్తున్న పిన్నపాటి హరిత (24) తొమ్మిదవ అంతస్తు నుంచి దూకి ఆత్మహత్య చేసుకుంది. తుకారం గేట్ నార్త్ లాలాగూడ, సికింద్రాబాద్ కు చెందిన పినపాటి రమేష్ (64) కు ఇద్దరు కూతుళ్లు. ఇటీవలే పెద్ద కూతురు పెళ్లి అయింది. చిన్న కూతురు హరిత క్లైంట్ సర్వీస్ సొల్యూషన్స్ లో కస్టమర్ రిలేషన్స్ ఎగ్జిక్యూటివ్ గా విధులు నిర్వర్తిస్తుంది. అక్టోబర్ 21న యధావిధిగా సాయంత్రం ఐదు గంటలకి డ్యూటీకి వెళ్లి అక్టోబర్ 22 న ఉదయం నాలుగు గంటలకు రావాల్సి ఉండగా రాలేదు.. రాత్రి 2 గంటలకు హరిత టీం లీడర్ నుంచి తండ్రి రమేష్ కి కాల్ చేసి ఈ విషయం చెప్పారు. ఆర్థిక ఇబ్బందులే కారణమని పోలీసులు అనుమానిస్తున్నారు. ఈ ఘటనపై కేసు నమోదుచేసి దర్యాప్తు చేస్తున్నారు.

## సీయోల్‌లో కొనసాగుతున్న మంత్రుల పర్యటన

హన్‌నది పునరుజ్జీవ ప్రాజెక్టు సందర్శన



**తరంగాలు** హైదరాబాద్,

సియోల్: దక్షిణ కొరియా రాజధాని సియోల్‌లో తెలంగాణ మంత్రుల పర్యటన కొనసాగుతోంది. దక్షిణ కొరియాలోని ముఖ్యమైన హన్ నది పునరుజ్జీవన ప్రాజెక్ట్‌ను మంత్రులు, అధికారుల బృందం పరిశీలించింది. సియోల్ నగరంలో నీటి సరఫరా, పర్యావరణం, ఆర్థిక వ్యవస్థకు ఈ నది కీలకంగా మారింది. కాలుష్యానికి గురైన హన్ నదిని శుభ్రపరిచి దక్షిణ కొరియా ప్రభుత్వం పునరుద్ధరించింది. మొత్తం 494 కి.మీ. విస్తీర్ణంలో ఉన్న ఈ నది.. సియోల్ నగరంలో 40 కి.మీ. మేర ప్రవహిస్తోంది. ప్రక్షాళన తర్వాత శుభ్రంగా మారి, ఇప్పుడు సియోల్ నగరానికి ఒక ముఖ్యమైన పర్యాటక ప్రదేశం, జలవనరుగా మారింది. మంత్రులు పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, పొన్నం ప్రభాకర్, సీఎం సలహాదారు వేం నరేందర్‌రెడ్డి, పురపాలకశాఖ, జీహెచ్‌ఎంసీ ఉన్నతాధికారులు ఈ నదిని పరిశీలించారు.

## అధ్యక్ష తరహా పాలనల కోసమే జమిలి

**తరంగాలు** హైదరాబాద్,

అధ్యక్షతరహా పాలన వైపు మోడీ అడుగులు వేస్తున్నారని సీపీఎం పొలిట్ బ్యూరో సభ్యుడు బీవీ రాఘవులు ఆరోపించారు. జమిలి ఎన్నికల ఉద్దేశ్యం అదేనని అన్నారు. కేంద్ర ప్రభుత్వం ఒకే దేశం ఒకే ఎన్నిక తీసుకురావాలని చూస్తోందని.. దీని వల్ల చాలా ప్రమాదం ఉందని రాఘవులు ఆరోపించారు. ఒకే దేశం ఒకే ఎన్నికను దేశంలోని అనేక పార్టీలు వ్యతిరేకిస్తున్నాయని తెలిపారు. జమిలి ఎన్నికల వల్ల ఖర్చు తగ్గిపోతుందనేది బూటకమని వ్యాఖ్యానించారు. హైదరాబాద్ సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో సీపీఎం నగర కమిటీ ఆధ్వర్యంలో జరిగిన 'ఒకే దేశం- ఒకే ఎన్నికను వ్యతిరేకించండి' కార్యక్రమంలో పాల్గొన్న ఆయన మోదీ సర్కార్‌పై మండిపడ్డారు.

# అమిత్‌షాకు శుభాకాంక్షల వెల్లువ

-62వ ఏట అడుగిడిన హోంమంత్రి
-మోడీతో విడదీయరాని బంధం ఏర్పాటు



**తరంగాలు** న్యూఢిల్లీ,

బీజేపీ అపర చాణక్యుడిగాకేంద్ర హోంమంత్రి అమిత్ షా 60వ పుట్టినరోజు సందర్భంగా ఆయనకు పలువురు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేస్తున్నారు. ప్రధాని నరేంద్ర మోదీ, రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ సహా పలువురు ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు. ఆయనను అభినందిస్తూ సోషల్ మీడియా వేదికగా శుభాకాంక్షలు వెల్లువెత్తుతున్నాయి. ప్రధాని మోడీ అమిత్ షా బంధం కారణంగా ప్రతి ఒక్కొ అభినందనలు తెలుపుతున్నారు. గుజరాత్‌కు చెందిన అమిత్ షా 1964 అక్టోబర్ 22న ముంబైలో జన్మించారు. అతను గుజరాతీ వ్యాపారి కుటుంబానికి చెందినవాడు. షా మెహసానాలో విద్యాభ్యాసం పూర్తి చేసిన తర్వాత బయోకెమిస్ట్రీ చదవడానికి అహ్మదాబాద్ వచ్చాడు. షా ఇక్కడ నుండి బయోకెమిస్ట్రీలో డిగ్రీ పూర్తి చేసాడు. అతని వ్యాపారంలో తన తండ్రికి కూడా సహాయం చేశాడు. అహ్మదాబాద్‌లోని సహకార బ్యాంకుల్లో స్టాక్ బ్రోకర్‌గా కూడా పనిచేశాడు. అది 1995, గుజరాత్ అసెంబ్లీ ఎన్నికల్లో 182 స్థానాలకు గాను 121 స్థానాలను బీజేపీ గెలుచుకుంది. ఈ విజయంలో పార్టీ కార్యదర్శి నరేంద్ర మోదీ అవిశ్రాంత కృషికి ప్రతిఫలం లభించింది. సీనియర్ నేత కేశుభాయ్ పటేల్ ముఖ్యమంత్రి అయ్యారు. ముఖ్యమంత్రి పదవికి మరో పోటీదారు శంకర్ సింగ్ వాఘేలా ఈ నిర్ణయం నచ్చలేదు. ఎమ్మెల్యేల నుంచి భారీ మద్దతు ఉన్నప్పటికీ సీఎం, ఉప ముఖ్యమంత్రి కాలేకపోయారు. వాఘేలా తిరుగుబాటు చేశారు. పరిస్థితి చేయి దాటిపోవడంతో బీజేపీ కేంద్ర నాయకత్వం రంగంలోకి దిగింది. 1995లో నరేంద్రమోడీని గుజరాత్ నుంచి ఢిల్లీకి రీకాల్ చేయాలని నిర్ణయించుకున్నారు. ఈ క్లిష్ట సమయంలో, పార్టీ హైకమాండ్ నుండి చాలా మంది సహచరుల వరకు అందరూ నరేంద్ర మోడీని విడిచిపెట్టినప్పటికీ, ఒక వ్యక్తి ఎల్లప్పుడూ ఆయనతో ఉన్నారు.. అయనే అమిత్ షా. అక్కడి నుంచి వారి స్నేహం మరింతగా పెరిగింది. సోహ్రాబుద్దీన్ బూటకపు ఎన్‌కౌంటర్ ఆరోపణల కారణంగా 2010లో అమిత్ షా మంత్రి పదవికి రాజీనామా చేయాల్సి వచ్చింది. 2010 జూలై 25న సీబీఐ అరెస్టు చేసింది. దాదాపు మూడు నెలల పాటు జైలులో ఉండాల్సి వచ్చింది. షా జైలుకు వెళ్ళిన తరువాత, మోదీ అతనిని జైలు నుండి బయటకు తీసుకురావడానికి ప్రయత్నించారు. ఆ సమయంలో షా కుటుంబానికి మోదీ అండగా నిలిచారు. జైలు నుంచి బయటకు వచ్చిన తర్వాత కూడా అమిత్ షా గుజరాత్‌లో అడుగుపెట్టకుండా నిషేధం విధించారు. అయితే ఈ కేసులో అమిత్ షాకు క్లీన్ చిట్ లభించింది. ఈ రెండు ఘటనలు మోదీ, షా మధ్య స్నేహం బంధం బలపడింది. అప్పటినుంచి మోడీ సిఎం కావడంతో ఇక తిరుగులేకుండా పోయింది. ఇద్దరి మధ్య బంధం బలోపేతం అయ్యింది. గుజరాత్ నుంచి కేంద్రానికి ఇద్దరూ దిగుమతి అయ్యారు. మోడీతోపాటే కేబినేట్‌లో షా చోటు దక్కించుకున్నారు.

# బిజెపిని బలోపేతం చేసే దిశగా సభ్యత్వ నమోదు

-బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు డాక్టర్ పెసరు విజయచందర్ రెడ్డి

**తరంగాలు/ పరకాలటీ**



తెలంగాణలో బిజెపిని బలోపేతం చేసే దిశగా రాష్ట్రవ్యాప్తంగా జరుగుతున్న సభ్యత్వ నమోదు కార్యక్రమంలో భాగంగా మంగళవారం రోజున పరకాల రూరల్ మండలం కామారెడ్డి పల్లి గ్రామంలో ఇంటింటికి తిరుగుతూ కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను ప్రజలకు తెలియజేస్తూ భారతీయ జనతా పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని నిర్వహించిన బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు డాక్టర్ పెసరు విజయచందర్ రెడ్డి ఈ సందర్భంగా మాట్లాడుతూ దేశ అభివృద్ధి కేవలం భారతీయ జనతా పార్టీతోనే సాధ్యమని, దేశ అంతర్గత భద్రత, విదేశాలతో సత్సం బంధాలు వంటి అంశాలను ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వం విజయవంతంగా కొనసాగిస్తున్నదని అన్నారు. దేశ ప్రజల సంక్షేమం, పేదరిక నిర్మూలన, దేశంలో అవినీతి నిరోధం వంటి కార్యక్రమాలను మరింత పకడ్బందీగా అమలు చేసేందుకు భారతీయ జనతా పార్టీకి మద్దతు ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో బూత్ అధ్యక్షుడు కోరే సురేష్, తండ కుమారస్వామి, సీనియర్ నాయకులు కొమ్మిడి మహేందర్ రెడ్డి, మాజీ సర్పంచ్ చిర్ర చక్రపాణి, ఎదునూరి లింగయ్య, కాసగాని రాజ్ కుమార్, జన్ను లింగయ్య, కాసగాని సాయి కుమార్, ఏ ప్రమోద్ కుమార్, పుచ్చకాయల మల్లారెడ్డి, బిజెపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# రాష్ట్రస్థాయి రెజ్లింగ్ పోటీలకు ఎంపికైన ఆదర్శవాణి విద్యార్థులు

**తరంగాలు /నర్సంపేట ఆర్సీ**




ఈనెల 20వ తేదీన ఉమ్మడి వరంగల్ జిల్లా స్థాయి అండర్ 14,17 ఇయర్స్ రెజ్లింగ్ పోటీలు హనుమకొండ జే ఎన్ ఎస్ స్టేడియంలో నిర్వహించారు. ఈ పోటీలలో శ్రీ ఆదర్శవాణి హై స్కూల్ దుగ్గొండి బ్రాంచ్ కి చెందిన ఐదుగురు క్రీడాకారులు రాష్ట్రస్థాయికి ఎంపికయ్యారు. చొప్పరి రామ్ చరణ్ 35 కేజీల విభాగంలో, ఆకుల సాయి తేజ 48 కేజీల విభాగంలో,ఎంబడి అజయ్ 62 కేజీల విభాగంలో, ఎంబడి అక్షయ్ 68 కేజీల విభాగంలో, కొండ్లె రుత్విక్ 65 కేజీల విభాగంలో రాష్ట్రస్థాయికి ఎంపికైన క్రీడాకారులతో పాటు కోచ్ ఇటికాల దేవేందర్ ను ఆదర్శవాణి విద్యా సంస్థల చైర్మన్ నాగనబోయిన రవి అభినందించారు. అదేవిధంగా రాష్ట్రస్థాయిలో మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రీడలు శారీర దృఢత్వాన్ని,మానసిక ఉల్లాసాన్ని,మానసిక స్థితి మెరుగుపడుతుందని అన్నారు. ఎంతటి సమస్య నైనా ఒక క్రీడాకారులు మాత్రమే తేలికగా తీసుకుంటారని,క్రీడలలో పాల్గొన్న ప్రతి విద్యార్థిని, విద్యార్థులు పోటీ పరీక్షలకు సైతం ఉద్యోగరీత్యా స్థిరపడడానికి ఎక్కువ అవకాశాలు ఉంటాయని తెలియజేశారు. అలాగే రాష్ట్రస్థాయిలో వరంగల్ జిల్లాకి మంచి పేరు తీసుకురావాలని ఆదర్శవాణి క్రీడాకారులను అభినందించారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్ బిక్షపతి,ప్రిన్సిపాల్ మణికంఠ, కోచ్ ఇటికాల దేవేందర్, పి ఈ టి లు పాషా, విజయ్ సందీప్, చైతన్య,చందన, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# రోల్స్ రాయల్ రిజిస్ట్రేషన్ చేసిన రామ్‌చరణ్

-స్వయంగా ఆర్టీఏ కార్యాలయానికి చెర్రీ
-చెర్రీతో ఫోటోలు దిగిన స్టాఫ్, ప్రజలు

**హైదరాబాద్,**



ఖైరతాబాద్ ఆర్టీఏ ఆఫీసులో హీరో రామ్‌చరణ్ సందడి చేశారు. తాను ఇటీవల కొనుగోలు చేసిన రోల్స్ రాయ్స్ కారు రిజిస్ట్రేషన్ కోసం ఆర్టీఏ ఆఫీస్‌కు రామ్‌చరణ్ వచ్చారు. ఈ సందర్భంగా ఖైరతాబాద్ ఆర్టీఏ ఆఫీసు స్టాఫ్, అక్కడికి వచ్చిన వారు ఆయనతో సెల్ఫీలు, ఫోటోలు దిగేందుకు పోటీ పడ్డారు. రోల్స్ రాయిస్ కంపెనీకి చెందిన ఈ కారు ధర ఏకంగా ఏడున్నర కోట్లు. ఇక ఆన్ రోడ్ ధర ఇంకా ఎక్కువ. రోల్స్ రాయిస్ స్పెక్టాగ్రా పిలువబడే ఈ కారు ఇండియాలో రెండవ కారు అని తెలుస్తోంది. రామ్ చరణ్ కారుకు ఆయన కోరుకున్న విధంగా టీజీ 09 సీ 2727 అనే నెంబర్‌ను అధికారులు కేటాయించారు. ఆ మధ్య చరణ్, ఉపాసన ముంబైలో జరుగుతున్న అనంత్ అంబానీ పెళ్లి వేడుకలకు వెళ్ళడానికి ఎయిర్ పోర్ట్ లో ఈ రోల్స్ రాయిస్ కారులో వెళ్లగా అక్కడ వీడియోలు వైరల్ గా మారాయి. రోల్స్ రాయిస్ కారు చరణ్ స్వయంగా డ్రైవ్ చేసుకుంటూ రాగా ఉపాసన కూడా ఈ కారులో కూతురు క్లీంకారాతో కలిసి వచ్చింది. నిజానికి రోల్స్ రాయిస్ కంపెనీ ఈ కారుని జనవరిలో రిలీజ్ చేయగా అప్పుడే చరణ్ బుక్ చేయించగా అది జూలై నెలలో మధ్యనే డెలివరీ అయింది. ఇది దేశంలో రెండవ కారు కాగా హైదరాబాద్ లో ఈ కార్ ఫస్ట్ కస్టమర్ రామ్ చరణ్ కావడం గమనార్హం.

తరంగాలు జాతీయ దిన పత్రిక RNI TELTEL / 2022 / 83463 Tharangalu Daily News Paper

# ఎన్ఐసికి ధరణి పోర్టల్ నిర్వహణ బాధ్యత

(మొదటి తరువాయి)

మేరకు మంగళవారం ఉత్తర్వులు జారీ చేసింది. రాష్ట్రంలోని వ్యవసాయ భూముల లావాదేవీల అంశాన్ని మూడేండ్ల పాటు నిర్వహించాలని సూచించింది. పనితీరు బాగుంటే మరో రెండేండ్లు పెంచుతామని ఉత్తర్వుల్లో వివరించింది. బీఆర్ఎస్ ప్రభుత్వం 2020 అక్టోబర్ 29న ధరణి పోర్టల్‌ను అందుబాటులోకి తెచ్చింది. నిర్వహణ బాధ్యతను టెర్రా సీఐఎస్ టెక్నాలజీస్ లిమిటెడ్ కంపెనీకి అప్పగించింది. వ్యవసాయ భూముల అమ్మకం, కొనుగోళ్లు అన్నీ ధరని పోర్టల్ ద్వారానే కొనసాగుతున్నాయి. ఈ పోర్టల్ లో ప్రస్తుతం 35 రకాల మాడ్యుల్స్ అందుబాటులో ఉన్నాయి. ప్రతి సమస్యకు ఇందుకు సంబంధించి రిజిస్ట్రేషన్ ఫీజులను ధరణి పోర్టల్ ఆన్?లైన్?లోనే వసూలవుతున్నాయి. భూ సమస్యల పరిష్కారానికి ఒక్కో అప్లికేషన్‌కు వెయ్యి రూపాయల చొప్పున వసూలు చేస్తున్నారు. ఇప్పటి దాకా మొత్తం సుమారు 40 లక్షల లావాదేవీలు అయినట్లు సమాచారం. ప్రాథమిక సమాచారం నమోదులో జరిగిన అలసత్వం కారణంగా రైతులు అనేక ఇబ్బందులు పడ్డారు. ఎప్పుడో కొనుగోలు చేసి సాగు చేసుకుంటున్న భూములకు, గతంలో అమ్మినవాళ్ల పేర్లు రావడం, కొన్నిచోట్ల పట్టా భూములు ప్రభుత్వ, అసైన్డ్? భూములుగా నమోదవడం గమనార్హం. విస్తీర్ణంలో హెచ్చు, తగ్గులు.. పట్టాభూమి అయినప్పటికీ నిషేధిత జాబితాలో ఉండటం కూడా సమస్యాత్మకంగా మారింది. పేర్లు తప్పుగా నమోదు కావడం, కొందరు భూము లు అసలు ధరణిలోనే నమోదు గాకపోవడం గమనార్హం. ఈ నేపథ్యంలో గ్రామాల్లో భూ వివాదాలు పెరిగిపోయాయి. వాటిని పరిష్కరించేందుకు ధరణి పోర్టల్ ను సమూలంగా ప్రక్షాళన చేస్తామని ఎన్నికలకు ముందు కాంగ్రెస్ పార్టీ ప్రకటించింది. అధికారంలోకి రాగానే ధరణి ప్రక్షాళన కోసం సబ్ కమిటీ వేసి విచారణ చేపట్టింది. కాంగ్రెస్ సీనియర్ నేత ఎం.కోదండరెడ్డి, రిటైర్డ్ ఐఏఎస్ పీటర్ అడ్వొకేట్ సునీల్, మాజీడిప్యూటీ కలెక్టర్ మధుసూదన్ సహా సీసీఎల్ఏ మెంబర్ కన్వీనర్ ధరణీ కమిటీలో సభ్యులు. ధరణీ సమస్యలు, పరిష్కారాలపై ఈ కమిటీ అధ్యయనం చేసింది. ధరణి పోర్టల్ నిర్వహణ బాధ్యతను ఎన్ఐసీకి అప్పగిస్తున్న నేపథ్యంలో ఈ నెల 25న సెక్రటేరియట్ లో జాయింట్ మీటింగ్ నిర్వహించనున్నట్టు ప్రభుత్వం తెలిపింది. ఈ సమావేశానికి ప్రస్తుతం పోర్టల్ నిర్వహిస్తున్న టెర్రా సీఐఎస్ టెక్నాలజీస్ కంపెనీ ప్రతినిధులతో పాటు, నూతనంగా బాధ్యతలు నిర్వర్తించనున్న ఎన్ఐసీ అధికారులు, సాంకేతిక నిపుణులు, తెలంగాణ టెక్నాలజీ సర్వీసెస్ అధికారులు హాజరు కావాలని పేర్కొన్నది. ఆ రోజు ఉదయం 11 గంటలకు సచివాలయంలో గ్రౌండ్ ఫ్లోర్ లోని రూం నంబర్ 22లో ఈ జాయింట్ మీటింగ్ ఉంటుందని వివరించింది. టెరాసిస్ నుంచి ఎన్ఐసీకి అప్పగించడం ద్వారా దాదాపు కోటి రూపాయల నిర్వహణ భారం కూడా తగ్గుతుందని రెవెన్యూ అధికారులు భావిస్తున్నారు. అయితే ధరణి పోర్టల్‌కు చెందిన సాంకేతిక అంశాలను పూర్తి స్థాయిలో ఎన్ఐసీకి బదలాయించనున్నారు. నవంబరు 30వ తేదీ వరకు టెరాసిస్ సంస్థ సిబ్బంది ఎన్ఐసీకి సహకరిస్తారని రెవెన్యూ ప్రిన్సిపల్ సెక్రటర్ నవీన్ మిట్టల్ ఉత్తర్వుల్లో స్పష్టం చేశారు. మరోవైపు ధరణి పోర్టల్ స్థానంలో భూ మాత పేరుతో పోర్టల్ ఏర్పాటుకు సర్కార్ కసరత్తు చేస్తున్న విషయం తెలిసిందే. రాష్ట్ర వ్యాప్తంగా రైతులు ఏళ్ల తరబడి ఎదుర్కొంటున్న భూ సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం నడుం బిగించింది. ధరణి వైఫల్యాలను అధిగమించే లక్ష్యంతో క్షేత్రస్థాయి అధ్యయానికి శ్రీకారం చుట్టింది. త్వరలో దేశానికే రోల్ మోడల్‌గా ఉండేలా నూతన ఆర్‌వోఆర్ చట్టాన్ని తెచ్చే పనిలో పడింది. ధరణి పోర్టల్‌ను ప్రైవేటు సంస్థ నుంచి ప్రభుత్వ ఎన్ఐసీకి బదలాయింపు పక్రియను సర్కార్ ఇటీవల పూర్తిచేసింది. ఇక పేరు మార్పు మారిస్తే పక్రియ పూర్తవుతుంది. ధరణి పోర్టలల్‌లో ఉన్న పెండింగ్ దరఖాస్తుల స్పెషల్ డ్రైవ్ ద్వారా దాదాపు పరిష్కరించారు. కొత్త చట్టంతో ముడిపడి ఉన్న అంశాలకు సంబంధించిన దరఖాస్తులే మిగిలి పోయినట్లు సంబంధిత వర్గాల సమాచారం. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక.. ధరణి సమస్యలకు చరమగీతం పాడాలని సీఎం రేవంత్‌రెడ్డి నిర్ణయించారు. ఈ క్రమంలోనే ధరణి పోర్టల్ సమస్యలపై ప్రత్యేకంగా ఓ కమిటీని ఏర్పాటు చేశారు. ఆ కమిటీ చేత క్షేత్రస్థాయిలో అధ్యయనం చేయించారు. అందులో సేకరించిన విషయాలన్నింటినీ క్రోడీకరించి కొత్త ఆర్‌వోఆర్ చట్టాన్ని తెచ్చేందుకు ప్రభుత్వం కృషి చేస్తున్నది. క్షేత్రస్థాయిలో భూ సమస్యల అధ్యయానికి రాష్ట్రంలో రెండు మండలాలను ఎంపిక చేసింది. అందులో ఒకటి నల్లగొండ జిల్లాలోని తిరుమలగిరి మండలం. ఇక రెండోది రంగారెడ్డి జిల్లా యాచారం మండలం. నిర్ణీత కాలంలో భూ సమస్యలను పరిష్కరించి ఇక్కడ వచ్చిన ఫలితాల ద్వారా ఇదే నమూనాను రాష్ట్రమంతటా అమలు చేయాలని ప్రభుత్వం భావిస్తోంది.

# ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి అనుచరుడు దారుణ హత్య

(మొదటి తరువాయి)

మృతిచెందాడు. ఈ హత్యకు నిరసనగా జగిత్యాల పాతబస్టాండ్ వద్ద తన అనుచరులతో కలిసి జీవన్‌రెడ్డి ధర్నాకు దిగారు. కాంగ్రెస్ నాయకులకు రక్షణ లేనప్పుడు తామెందుకని తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం.. జగిత్యాలలో భారాస ప్రభుత్వమా అని మండిపడ్డారు. ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి ముఖ్య అనుచరుడు మారు గంగారెడ్డి (55) హత్య రాష్ట్ర వ్యాప్తంగా సంచలనం సృష్టిస్తోంది. అనుచరుడి హత్యపై జీవన్ రెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. తన అనుచరుడిని హత్య చేయడం అంటే తనను కూడా హత్య చేసినట్లే అని ఎమ్మెల్సీ అన్నారు. హత్యకు నిరసనగా ఆస్పత్రి వద్దకు చేరుకుని నిరసనకు దిగారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిందని సంతోషపడాలా.. తన అనుచరులను చంపేస్తున్నారని బాధపడాలో తెలియని పరిస్థితిలో తాను ఉన్నానని



ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి అన్నారు. తన అనుచరుడిని చంపిన నిందితుడు ఎన్నికల్లో బీఆర్ఎస్ తరఫున డబ్బులు పంచారని ఆరోపించారు. బీఆర్ఎస్ నేతలకు అడ్డువస్తే భౌతికంగా దాడులు చేస్తున్నారని మండిపడ్డారు. నిందితుడు తన అనుచరుడిని చంపేస్తానని ముందే హెచ్చరించాడని అన్నారు. అంత హెచ్చరించినా పోలీసులు కనీసం ఎందుకు పట్టించుకోవడంలేదని ప్రశ్నించారు. జరుగుతున్న పరిణామాలను తలుచుకుంటే గుండె తరుక్కుపోతుందని ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు.

ఇదిలా ఉండగా... మారు గంగారెడ్డి హత్యపై ఎమ్మెల్యే సంజయ్ ఆరా తీశారు. జగిత్యాల ఎస్పీకి ఎమ్మెల్యే ఫోన్ చేసి హత్య గురించిన వివరాలు అడిగి తెలుసుకున్నారు. నిందితులను కఠినంగా శిక్షించాలని, హత్యలో ప్రమేయం ఉన్న ఏ ఒక్కరినీ వదలొద్దని ఆదేశాలు జారీ చేశారు. శాంతి భద్రతలకు విఘాతం కల్గించే వారి పట్ల కఠినంగా వ్యవహరించండి అంటూ ఎస్పీకి ఎమ్మెల్యే సంజయ్ ఆదేశించారు.

# పార్లమెంట్ తరహాలో అసెంబ్లీ సెంట్రల్ హాల్


(మొదటి తరువాయి)

ఇప్పుడు అసెంబ్లీ నుంచి కౌన్సిల్‌కు వెళ్లాలంటే వాహనంలో సీఎం, మంత్రులు వెళ్లాల్సి వస్తోందని తెలిపారు. ఒకే దగ్గర ఉంటే టైం సేవ్ అవుతుందని చెప్పారు. మాజీ మంత్రి కేటీఆర్‌పై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. విద్యుత్ చార్జీల అంశంపై ఈఆర్సీ దగ్గరకు వెళ్లటం పెద్ద జోక్ ..... ఆయన ఓ జోకర్ అని విమర్శించారు. పార్లమెంట్‌లో బీఆర్ఎస్‌కు ఒక్క సీటు కూడా రాలేదని, అసెంబ్లీ ఎన్నికల్లో ఓడించిన కూడా బీఆర్ఎస్ నేతలకు ఇంకా బుద్ధి రావడం లేదని మండిపడ్డారు. 200 యూనిట్ల ఫ్రీ కరెంటు పేదవారికి తమ ప్రభుత్వం ఇస్తుందని తెలిపారు. కేంద్ర మంత్రులు కిషన్ రెడ్డి, బండి సంజయ్ తెలంగాణ అభివృద్ధికి కేంద్రం నుంచి ఎన్ని నిధులు తెచ్చారని మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి ప్రశ్నించారు. భాధ్యత గల ప్రతిపక్షంగా మూసీ పునరుజ్జీవనానికి బీఆర్ఎస్ సహకరించాలని మంత్రి కోరారు. హైదరాబాద్ అభివృద్ధిలో మూసీని భాగస్వామ్యం చేయాలని ప్రభుత్వం భావిస్తోందని అన్నారు. నిర్వాసితుల కష్టాలు తమకు తెలుసునని అన్నారు.. నిర్వాసితులకు ఏ కష్టం రానివ్వమని చెప్పారు. పునరావాసం, విద్యా, వైద్యం, ఉపాధి అవకాశాలు కల్పిస్తామని హామీ ఇచ్చారు.. కేటీఆర్ గతంలో విదేశీ పర్యటనలు ఎందుకు చేశారని ప్రశ్నించారు. ఫోన్ ట్యాపింగ్ వ్యవహారంలో త్వరలోనే వారి బండారం బయటపడుతుందని అన్నారు. అప్పుడు వారి రాజకీయ జీవితం క్లోజ్ అననారు.

# ఇవాళ రేపు భారీ వర్షాలు..

(మొదటి తరువాయి)

వెళ్లవద్దని హెచ్చరించారు. తూర్పుమధ్య బంగాళాఖాతంలో కేంద్రీకృతమైన అల్పపీడనం అక్టోబరు 24, 25న పూరీ, సాగర్ ద్వీపం మధ్య తీరం దాటే అవకాశం ఉందని ఈ ప్రభావంతో అనకాపల్లి విజయనగరం, మన్యం, శ్రీకాకుళం, విశాఖపట్నం, అల్లూరి జిల్లాల్లోని కొన్ని చోట్ల భారీ వర్షాలు, మిగిలిన చోట్ల విస్తారంగా తేలికపాటి నుంచి మోస్తారు వర్షాలు కురిసే అవకాశం ఉందని విపత్తుల నిర్వహణ సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ ఆర్ కూర్మనాథ్ తెలిపారు. అలాగే తెలంగాణలో రాబోయే రెండురోజులు తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురుస్తాయని హైదరాబాద్ వాతావరణ కేంద్రం తెలిపింది. ఆ తర్వాత పొడి వాతావరణం ఏర్పడే అవకాశాలున్నాయని పేర్కొంది. తూర్పు మధ్య బంగాళాఖాతంలో ఏర్పడిన వాయుగుండం గంటకు ఆరు కిలోమీటర్ల వేగంతో పశ్చిమ వాయువ్య దిశగా కదులుతుందని.. పారాదీప్‌కు 700 కిలోమీటర్ల దూరంలో కేంద్రీకృతమైందని తెలిపింది. పశ్చిమ వాయువ్య



దిశగా కదిలి తూర్పు మధ్య బంగాళాఖాతంలో బుధవారం నాటికి తుఫానుగా మారే అవకాశం ఉందని చెప్పింది. ఆ తర్వాత వాయువ్య దిశగా కదులుతూ 24వ తేదీ వరకు తీవ్ర తుఫానుగా మారుతుందని హెచ్చరించింది. అదే రోజు రాత్రి, 25న ఉదయం ఒత్తర ఒడిశా, పశ్చిమ బెంగాల్ తీర ప్రాంతమైన పూరీ, సాగర్ ద్వీపం మధ్య తుఫాను తీరం దాటే అవకాశం ఉందని తెలిపింది. తుఫాను తీరం దాటే సమయంలో బలమైన ఈదురుగాలులు వస్తాయని.. గంటకు 100 నుంచి 120 కిలోమీటర్ల వేగంతో బలమైన గాలులు వీస్తాయని పేర్కొంది. అలాగే, ఉపరితల ద్రోణి వాయుగుండం నుంచి దక్షిణ తమిళనాడు తీరం వరకు సగటు సముద్రమట్టానికి 1.5 కిలోమీటర్ల ఎత్తు వరకు విస్తరించి ఉందని చెప్పింది. ఈ క్రమంలో మంగళవారం రాష్ట్రంలో కొత్తగూడెం, ఖమ్మం, నల్గొండ, సూర్యాపేట, మహబూబాబాద్, వరంగల్, హన్మకొండ, జనగాం, సిద్దిపేట, యాదాద్రి భువనగిరి, రంగారెడ్డి, హైదరాబాద్, మేడ్చల్ మల్కాజ్‌గిరి, వికారాబాద్, సంగారెడ్డి, మెదక్, కామారెడ్డి, మహబూబ్‌నగర్, నాగర్ కర్నూల్, నారాయణపేట, జోగులాంబ గద్వాల జిల్లాల్లో అక్కడక్కడ వర్షాలు కురిసే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం వివరించింది.

## సవాళ్ల సమయంలోనూ అభివృద్ధి బాట

(మొదటి తరువాయి)

నిర్వహించిన ఓ సదస్సులో పాల్గొన్న మంత్రి ఉపాధి కల్పన, ఆర్థిక వృద్ధి తదితర అంశాలపై మాట్లాడారు. దేశీయంగా సమర్థతను పెంచుకోవడంతో పాటు.. బయటి నుంచి వచ్చే సవాళ్లను తట్టుకొనేలా ఆర్థిక వ్యవస్థను తీర్చిదిద్దాలని భావిస్తున్నట్లు సీతా రామన్ చెప్పారు. భారత్‌లోని పెట్టుబడి అవకాశాలను ఆమె ప్రస్తావించారు. ఉపాధి కల్పనే దేశం ముందున్న అతిపెద్ద సవాలన్నారు. 'చాలా మంది యువత డిగ్రీ పట్టాలతో బయటకు వస్తున్నారు. కానీ, తమకున్న అర్హతకు, సాధించిన ఉద్యోగానికి మధ్య వ్యత్యాసం ఉందని వారు భావిస్తున్నారు. ఈ లోటును భర్తీ చేసేందుకు ప్రభుత్వం కృషి చేస్తోంది. కృత్రిమ మేధ వంటి సాంకేతికతల్లో నైపుణ్యాన్ని అందించేందుకు యువతను సన్నద్ధం చేస్తోంది' అని ఆర్థిక మంత్రి అన్నారు. యూన్గి÷డ్ పేమెంట్ ఇంటర్‌ఫేస్ గురించి ఆర్థిక మంత్రి ప్రస్తావించారు. భారత్ ఎ÷-లాస్టిక్ కార్డుల నుంచి క్యూఆర్ కోడ్‌కు వేగంగా మారినట్లు ఆమె తెలిపారు. చిరు దుకాణాలు, కూరగాయల కోసం కూడా దీనిని వినియోగిస్తున్నామన్నారు. ఫలితంగా చెల్లింపులు మరింత పారదర్శకంగా మారాయని, నగదుపై ఆధారపడటం తగ్గిందన్నారు. థర్మల్ పవర్ ప్రాజెక్ట్ నుంచి సౌరశక్తి వంటి పునరుత్పాదక ఇంధనం వైపు వేగంగా మారుతోందన్నారు.

## రష్యాలో బ్రిక్స్ దేశాల సదస్సు

(మొదటి తరువాయి)

పురోగతిని అంచనా వేయడంతోపాటు.. ప్రపంచాభివృద్ధి, భద్రతపై చర్చిస్తారు. చైనా అధ్యక్షుడు జిన్‌పింగ్ ఇందులో పాల్గొంటారు. బ్రిక్స్‌కు భారత్ అధిక ప్రాధాన్యం ఇస్తోందని ప్రధాని మోదీ ట్వీట్ చేశారు. ఈ బ్రిక్స్
సదస్సులో పలువురు నేతలను కలుసుకుంటానని చెప్పారాయన. పలు అంశాలపై విస్తృతంగా చర్చ జరుగుతుందని మోదీ ట్వీట్‌లో తెలిపారు. ఈ పర్యటనలో ప్రధాని మోదీ బ్రిక్స్ సభ్య దేశాల అధినేతలతో ద్వైపాక్షిక చర్చలు జరుపుతారు. రష్యా అధ్యక్షుడు పుతిన్ తో ప్రత్యేకంగా భేటీ కానున్నారు. అంతేకాకుండా విడివిడిగా కూడా పలువురు నేతలను కలవనున్నట్లు తెలుస్తోంది.. ఈ సమ్మిట్ లో యుద్ధం సహా పలు కీలక అంశాలపై కూడా చర్చించనున్నట్లు తెలుస్తోంది. బ్రిక్స్ ప్రారంభించిన కార్యక్రమాల పురోగతిని అంచనా వేయడంతోపాటు.. ప్రపంచాభివృద్ధి, ఆర్థిక వృద్ధి, భద్రతపై చర్చించనున్నారు. ఈ క్రమంలో ప్రధాని మోదీ ప్రసంగంపై ఉత్కంఠ నెలకొంది. ప్రధాని మోదీ నాలుగు నెలల్లో రష్యా పర్యటనకు వెళ్లడం ఇది రెండోసారి. ఈ ఏడాది జులైలో మోదీ రష్యాలో పర్యటించారు. యుక్రెయిన్‌పై రష్యా దాడి తరువాత మాస్కోలో ప్రధాని తొలిసారి పర్యటించారు. రష్యాలోని భారత సంతతి ప్రజలతో ముఖాముఖిలో పాల్గొన్నారు. రష్యా అధ్యక్షుడు పుతిన్ ఆహ్వానం మేరకు కజాన్ వేదికగా జరిగే 16వ బ్రిక్స్ సమ్మిట్‌లో మోదీ పాల్గొంటున్నారు. 2006లో బ్రెజిల్, రష్యా, ఇండియా, చైనా దేశాలు బ్రిక్ గ్రూపును ప్రారంభించాయి. 2010లో దక్షిణాఫ్రికా చేరిన తరువాత అది బ్రిక్స్‌గా మారింది. ఈ ఏడాది జనవరిలో ఈజిప్ట్, ఇథియోపియా, ఇరాన్, సౌదీ అరేబియా, యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్ దేశాలు కూడా చేరాయి. దీంతో బ్రిక్స్ గ్రూపులో ఉన్న దేశాల సంఖ్య పదికి చేరింది.

## శాంతిభద్రతలపై వివేకంతో ఆలోచించండి

(మొదటి తరువాయి)

రాష్ట్రంలో శాంతిభద్రతలు అదుపుతప్పడంపై కాంగ్రెస్ ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి అసహనం వ్యక్తం చేసిన నేపథ్యంలో కేటీఆర్ ట్విట్టర్ (ఎక్స్) వేదికగా స్పందించారు. రాష్ట్రంలో శాంతి భద్రతలు అదుపు తప్పాయని కొన్ని నెలల నుంచి జనం ఆందోళన వ్యక్తం చేస్తూనే ఉన్నారని కేటీఆర్ తెలిపారు. ఇప్పుడు అదే విషయాన్ని స్వయంగా కాంగ్రెస్ సీనియర్ నాయకుడు, మాజీ మంత్రి, ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి కూడా ఆవేదనతో చెబుతున్నారని పేర్కొన్నారు. తెలంగాణలో అదుపు తప్పిన లా అండ్ ఆర్డర్ పరిస్థితి చూస్తుంటే ఆందోళన కలుగుతోందని అన్నారు. రాష్ట్రానికి హోంమంత్రి లేకపోవటం, పోలీసులు రాజకీయ వ్యవహారాల్లో బిజీగా ఉండటంతోనే ఈ సమస్య తలెత్తిందని అభిప్రాయపడ్డారు. ఇకనైనా శాంతి భద్రతలు కాపాడే విషయంలో ప్రభుత్వ పెద్దలు వివేకంతో ఆలోచించాలని కేటీఆర్ కోరారు. పోలీసు ఉన్నతాధికారులకు పూర్తి స్వేచ్ఛనివ్వాలని సూచించారు. రాష్ట్రంలో సమర్థవంతమైన పోలీసు ఉన్నతాధికారులు ఉన్నారని.. వారి పని వారిని చేసుకొనిస్తే శాంతి భద్రతలు, రాష్ట్రంలో సామరస్యాన్ని కాపాడగలుగుతారని అన్నారు.

## నేడు వయనాడ్‌లో ప్రియాంక నామినేషన్

(మొదటి తరువాయి)

కలెక్టర్ కార్యాలయానికి చేరుకుంటారు. మధ్యాహ్నం12 గంటలకు ప్రియాంక నామినేషన్ వేస్తారు. ఐదేళ్లుగా పార్టీ క్రియాశీలక రాజకీయాల్లో ఉంటున్న ప్రియాంకగాంధీ తొలిసారి ఎన్నికల పోటీలోకి దిగుతున్నారు. ఇటీవల లోక్‌సభ ఎన్నికల్లో రెండు చోట్ల గెలిచిన రాహుల్ గాంధీ వయనాడ్ నియోజకవర్గాన్ని వదులుకోవడం అక్కడ ఉపఎన్నిక అనివార్యమైంది. గత వారంలో రెండు రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికలతో పాటు పలు రాష్ట్రాల్లోని అసెంబ్లీ స్థానాలు, లోక్‌సభ స్థానాలకు ఉపఎన్నికలను ఈసీ ప్రకటించింది. ఆ వెంటనే వయనాడ్ నుంచి ప్రియాంకగాంధీని తమ అభ్యర్థిగా కాంగ్రెస్ ప్రకటించింది. నవంబర్ 13న వయనాడ్ లోక్‌సభకు ఎన్నిక జరుగనుండగా, నవంబర్ 23న ఫలితాలు వెలువడతాయి. కాగా, వయనాడ్‌లో ప్రియాంక గాంధీకి పోటీగా నవ్య హరిదాస్‌ను బీజేపీ పోటీలోకి దింపింది. బీజేపీలో డైనమిక్ నేతగా నవ్య హరిదాస్‌కు పేరుంది. వృత్తిరీత్యా మెకానికల్ ఇంజనీర్ అయిన ఆమె 2007 బీటెక్ పూర్తి చేశారు. కోజికోడ్ కార్పొరేషన్ కౌన్సిలర్‌గా, బీజేపీ మహిళా మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా కూడా నవ్యహరిదాస్ సేవలందించారు.ఇదిలావుంటే మంగళవారం ఢిల్లీలోని తన నివాసం నుంచి రాహుల్ సోదరిత ప్రియాంకతో కలసి వాయనాడ్ కు బయలుదేరారు. బుధవారం వాయనాడ్ లోక్‌సభ స్థానానికి కాంగ్రెస్ అభ్యర్థిగా ప్రియాంకాగాంధీ వాద్రా నామినేషన్ వేయనున్నారు. ఈ నేపథ్యంలో సోదరితో కలిసి రాహుల్‌గాంధీ వాయనాడ్‌కు బయలుదేరారు. రాత్రికి అక్కడే బస చేసి రేపు నామినేషన్ దాఖలు చేయనున్నారు. తాను రాజీనామా చేసినా తాను ఇక్కడి ప్రజలకు దూరం కాబోనని, ఇక్కడి నుంచి తన సోదరిని బరిలో దించుతామని చెప్పారు. ఈ నేపథ్యంలోనే ఇటీవల కాంగ్రెస్ హైకమాండ్ ప్రియాంకాగాంధీని వాయనాడ్ లోక్‌సభ అభ్యర్థిగా ప్రకటించింది. ఇదిలావుంటే ప్రియాంక నామినేషన్ కార్యక్రమంలో పాల్గొనేందుకు తెలంగాణ సిఎం రేవంత రెడ్డి మంగళవారం సాయంత్రం కేరళకు బయలుదేరారు.

## స్థానిక సంస్థల ఎన్నికలకు సిద్ధం కండి



**తరంగాలు /పాలేరు ఆర్సీ :**
నియోజకవర్గంలో తిరుమలాయపాలెం మండల కేంద్రంలో బహుజన్ సమాజ్ పార్టీ పాలేరు అసెంబ్లీ స్థాయి ముఖ్య కార్యకర్తల సమావేశం అసెంబ్లీ అధ్యక్షులు మట్టే నాగేశ్వరరావు ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది.ఈ సమావేశానికి ముఖ్య అతిధులుగా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బుర్ర ఉపేంద్ర సాహు,జిల్లా అధ్యక్షులు చెరుకుపల్లి నాగేశ్వరరావు పాల్గొని మాట్లాడుతూ ఈ కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు, బీసీలకు మరియు నిరుద్యోగులకు ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో పూర్తిగా విఫలమైందని,ఈ సందర్భంగా జీవో 29ను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. జీవో 29 వలన ఎస్సీ,ఎస్టీ,బీసీ మైనారిటీ వర్గాల నిరుద్యోగులకు తీవ్రమైన నష్టం జరుగుతుంది.కావున ప్రభుత్వం వెంటనే ఈ జి.ఓ.ను రద్దు చేయాలని డిమాండ్ చేశారు.అదేవిధంగా బహుజన్ సమాజ్ పార్టీ కార్యకర్తలు రానున్న స్థానిక సంస్థల ఎన్నికలకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో ఖమ్మం జిల్లా బీఎస్పీ ప్రధాన కార్యదర్శి మిర్యాల నాగరాజు,జిల్లా కార్యదర్శి,పాలేరు అసెంబ్లీ ఇన్చార్జి బుర్ర ఉపేందర్,జిల్లా నాయకులు ఎన్నబోయిన రమేష్ ,తిరుమలయపాలెం ముఖ్య నాయకులు పల్లెల రాజేంద్రప్రసాద్,నల్లగట్టు శంకర్, కొండ్రు రమేష్, కూసుమంచి మండల అధ్యక్షుడు సాయి చరణ్,అసెంబ్లీ నాయకులు బచ్చలకూర శ్రీకాంత్, తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ గూటికి-వాసిరెడ్డి.నేతాజీ



**పినపాక/తరంగాలు**
నియోజకవర్గ అభివృద్ధి కోసం ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు చేస్తున్న కృషికి ఆకర్షితులై మండల పర్యటనలో భాగంగా భట్టుపల్లి మాజీ సర్పంచ్ తొలేం నాగేశ్వరావు ఆధ్వర్యంలో బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు, మాజీ ఎమ్మెల్యే రేగా కాంతారావు అనుచరుడు వాసిరెడ్డి నేతాజీ కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా పినపాక శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి సాధారణంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా వాసిరెడ్డి నేతాజీ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలు పట్ల ఆకర్షితులై బిఆర్ఎస్ పార్టీని విడి కాంగ్రెస్ పార్టీలోకి చేరుతునట్లు అయన తెలిపారు.అనంతరం ఎమ్మెల్యే పాయం మాట్లాడుతూ కాంగ్రెస్ లో చేరిన నేతలకు పార్టీలో సముచిత స్థానం కల్పిస్తామని హామీనిచ్చారు.

## ఆకస్మికంగా పాఠశాల తనిఖీ చేసిన ఎంఈఓ

**తరంగాలు/ ప్రతినిధి, కేసముద్రం:**



మహబూబాబాద్ జిల్లా కేసముద్రం మండలం గాంధీనగర్ గ్రామపంచాయతీ పరిధిలోని వెంకటరామ్ తండా ప్రాథమిక పాఠశాలను మంగళవారం ఉదయం ఎనిమిది గంటల 45 నిమిషాలకు పాఠశాల తనిఖీ చేయగా ఇద్దరు ఉపాధ్యాయులకు ఒక ఉపాధ్యాయురాలు సెలవులో ఉన్నారు.వెంటనే ఎంఈఓ కాలేరు యాదగిరి విద్యార్థులు తో కలిసి ప్రార్థన నిర్వహించారు.అనంతరం పాఠశాలలోని రికార్డ్స్ తనిఖీ చేశారు.విద్యార్థులతో నల్లబల్లపై రాయడం దస్తూరి ఎలా ఉందో విద్యార్థులతో రాయించారు.అనంతరం ఇంగ్లీష్ తెలుగు చదివించి పరీక్ష పేపర్లను తనిఖీ చేసి పాఠశాలపై సంతృప్తి వ్యక్తం చేశారు.

## యాదాద్రి శ్రీ లక్ష్మీ నరసింహస్వామి దర్శించుకున్న ఎమ్మెల్సీ ఎగ్గే మల్లేశం

**తరంగాలు/ఆలేరు ఆర్సీ :**



యాధాద్రి శ్రీ లక్ష్మీనరసింహ స్వామిని దర్శించుకున్న తెలంగాణ రాష్ట్ర కురుమ సంఘం అధ్యక్షుడు ఎమ్మెల్సీ ఎగ్గె మల్లేష్,కురుమ సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్,భువనగిరి పార్లమెంట్ బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్ క్యామ మల్లేష్ మరియు రాష్ట్ర కురుమ సంఘం నాయకులు శ్రీ లక్ష్మీ నరసింహస్వామి వారిని ధర్శించుకున్నారు.

# రైతు భరోసాను వెంటనే ఇవ్వాలి

-సిపిఎం డిమాండ్

**తరంగాలు ప్రతినిధి/ భువనగిరి నియోజకవర్గం**
రైతు భరోసాను రాష్ట్ర ప్రభుత్వం వెంటనే రైతులకు అందించాలని సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు మద్దెల రాజయ్య మండల కార్యదర్శి సిర్పంగి స్వామి లు డిమాండ్ చేశారు.సోమవారం రాత్రి జాలు కాలువలో జరిగిన సిపిఎం గ్రామ శాఖ మహాసభలో వారు పాల్గొనిమాట్లాడుతూ ప్రభుత్వం రైతు భరోసాను ఇస్తానని ఎన్నికల్లో చెప్పి అధికారంలోకి వచ్చిన తర్వాత నేడు రైతు భరోసా ఊసేఎత్తడం లేదని విమర్శించారు పెట్టుబడి సాయం కింద వెంటనే రైతులందరికీ రైతు భరోసాను ఇచ్చి ఆదుకోవాలని డిమాండ్ చేశారు.అదేవిధంగా నెలల తరబడి రైతులు వరి పంటలు కోస్తున్న మార్కెట్లను నేటికీ ప్రారంభం చేయకపోవడం వల్ల వర్షాకాలం కావడంతో రైతులంతా తీవ్రమైన ఇబ్బందులు పడుతూ బయట ప్రైవేటు వ్యక్తులకు మద్దతు ధర లేకుండా అమ్ముకోవాల్సిన పరిస్థితులు వచ్చాయని దీంతో వారు తీవ్రంగా నష్టపోయపోతున్నారని అన్నారు.వెంటనే



ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభిస్తూ వర్షాకాల సీజన్లో కొనుగోలు కేంద్రాల్లో సౌకర్యాలు కల్పిస్తూ టార్పిన్ పట్టాలను ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు ప్రభుత్వం ఇండ్లు లేని పేదలందరికీ ఇండ్లు ఇస్తామని ఒకవైపు చెబుతూనే మరోవైపు ఇందిరమ్మ ఇందిరమ్మ కమిటీల పేరుతో కాంగ్రెస్ కార్యకర్తల కమిటీలను వేస్తున్నారని గ్రామ సభల ద్వారా అన్ని రాజకీయ పార్టీలకు అవకాశం కల్పిస్తూ కమిటీలను ఏర్పాటు చేసి నిజమైన లబ్ధిదారుల్ని గుర్తించి ఇండ్లను మంజూరు చేయాలని డిమాండ్ చేశారు.సిపిఎం మండల కార్యదర్శి వర్గ సభ్యులు తుర్కపల్లి సురేందర్ మాట్లాడుతూ ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన వాగ్దానాల్ని అమలు చేయాలని మహిళలకు 2500 రూపాయలు వెంటనే ఇవ్వాలని రుణమాఫీ కానీ రైతులందరికీ వెంటనే రుణమాఫీని చేయాలని డిమాండ్ చేశారు.ఈ సమావేశంలో సిపిఎం సీనియర్ నాయకులు పబ్బు నారాయణ,నారీ రామస్వామి,సిర్పంగి కిష్టయ్య,ఆకుల పరమేశ,మద్దెల మారయ్య,కళ్లెం బిక్షపతి,బడే సాబ్, కళ్లెం మారయ్య,శాఖ కార్యదర్శి బండమీది సుందరయ్య, నాయకులు బండమీది సత్తయ్య, ఆకుల రమేష్, ఆకులరాజు,రాపోతు నవీన్,తదితరులు పాల్గొన్నారు.అనంతరం నూతన శాఖ కార్యదర్శిగా ఆకుల రాజు,సహాయ కార్యదర్శిగా రాపోతు నవీన్ లను ఎన్నుకోవడం జరిగింది.

## మున్సిపాలిటీ పాలన మాకొద్దు...

-నాగులపల్లి గ్రామాన్ని నర్సంపేటలో విలీనం చేయొద్దు...


-వరంగల్ జిల్లా కలెక్టర్ కు వినతి.



**తరంగాలు/ నర్సంపేట ఆర్సీ :**
బహుజన్ సమాజ్ పార్టీ ఆధ్వర్యంలో నాగులపల్లి గ్రామం నర్సంపేటలో విలీనం కావద్దని,మాకు మునిసిపాలిటీ పాలన వద్దని జిల్లా కలెక్టర్ కు వినతి పత్రం అందజేశారు. నాగులపల్లి పల్లె పూర్తిగా వ్యవసాయ పై ఆధారపడి ఉంది వ్యవసాయ కూలీలు నిరక్షరాస్తులు గా ఉన్నారు. ఏ సర్టిఫికెట్ దరఖాస్తు చేసుకోవాలన్న నాలుగు కిలోమీటర్ల దూరానికి వెళ్లి దరఖాస్తు చేసుకోవాల్సిన అవసరం వస్తుందని,మార్కెట్ దూరంగా ఉంటుందని,ఉపాధి కూలీలకు ఉపాధి కల్పించాలని,నిరుద్యోగులుగా మిగిలిపోతున్నారు.కరువు పని 100 రోజుల పని పోతుంది కాబట్టి ఎట్టి పరిస్థితుల్లో మా గ్రామాన్ని నర్సంపేటలో విలీనం కావద్దని వినతిపత్రం కలెక్టర్ కు అందజేశారు.ఈ కార్యక్రమంలో బుర్రి సాగర్,బీఎస్పీ నర్సంపేట నియోజకవర్గం అధ్యక్షులు శ్రీకాంత్, నర్సంపేట నియోజకవర్గం ప్రధాన కార్యదర్శి తనుగుల రామచంద్రు,నర్సంపేట మండల అధ్యక్షుడు గొర్రె రాములు, తనుగుల దేవరాజ్, జిలకర యాకయ్య ముదిరాజ్, గొర్రె యాకోబు,తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డుకు ఇరువైపులా పిచ్చి మొక్కల తొలగింపు

-ప్రయాణికులకు ఇబ్బంది కలుగుతుందని యువకుడి దాతృత్వం



**తరంగాలు /ప్రతినిధి,కేసముద్రం:**
రోడ్డుకు ఇరువైపులా పిచ్చి మొక్కలు గుబురుగా పెరగడంతో ప్రయాణికులకు, వాహనదారులకు అలాగే,స్కూల్ పిల్లల ప్రయాణానికి ఆటంకం కలుగుతుందని రోడ్డుకి ఇరువైపులా ఉన్న పిచ్చి మొక్కలను ఒక యువకుడు డోజర్ సహాయంతో తొలగించి దాతృత్వం చాటుకున్న ఘటన మత్రి తాండలో చోటు చేసుకుంది.వివరాల్లోకి వెళితే మత్రితండా గ్రామపంచాయతీ లోని చెరువుముందు తండా నుండి మహబూబాబాద్ మహర్షి పాఠశాలలో అనేకమంది విద్యార్థులు చదువుకుంటున్నారు.అలాగే వాహనదారులు ప్రయాణికులు నిత్యం ఈ మార్గం నుండి తమ ప్రయాణాన్ని సాగిస్తున్నారు.రోడ్డుకు ఇరువైపులా పిచ్చి మొక్కలు ఏపుగా పెరగడంతో ప్రయాణానికి ఇబ్బందిగా మారింది.ఇట్టి విషయాన్ని గమనించిన వాంకుడోత్ తరుణ్ డోజర్ సహాయంతో పిచ్చి మొక్కలను తొలగింప చేశారు.విద్యార్థుల మరియు గ్రామస్తుల ప్రయాణాన్ని సులభతరం చేసిన తరుణ్ ను ఈ సందర్భంగా గ్రామస్తులు అభినందించారు.ఈ కార్యక్రమంలో గణేష్,సోలో,బసు,సంతోష్,అభి,అశోక్,గోపి తదితరులు పాల్గొన్నారు.

## ఏమైనా ఇబ్బందులు ఉంటే తన దృష్టికి తీసుకురావాలి.

-ఎమ్మెల్యే పాయం






భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కరకగూడెం మండలం రేగళ్ల గ్రామ పంచాయతీ మరియు సమత్ బట్టుపల్లి గ్రామంలో అన్ని శాఖల అధికారులతో మంగళవారం పంచాయితీ సమీక్ష సమావేశాన్ని నిర్వహించిన పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు ఈ సందర్భంగా.. ఆయా శాఖల అధికారులతో ప్రజల సమక్షంలోనే మాట్లాడి ఆయా పంచాయతీ పరిధిలో గల గ్రామలలో ప్రభుత్వం ప్రారంభించిన గ్యారెంటీ పథకాలు ప్రజలకు చేరుతున్నాయా లేదా ఏమైనా ఇబ్బందులు ఉంటే తన దృష్టికి తీసుకురావాలని ప్రజలకు తెలియజేసారు అలాగే పంచాయతీలలో నీటి సరఫరా గురుంచి,కరెంటు సమస్యల గురుంచి, ఇరిగేషన్, విద్య, వైద్యం అన్ని సమస్యలను అధికారుల దృష్టిలోకి తెచ్చి వారం లోగ అన్ని సమస్యలు పరిష్కారం చేయాలనీ అదేశించారు ఈనెల ఆకారిలోగా ఇందిరమ్మ ఇండ్ల పథకం అలాగే కొత్త ఫ్యామిలీ కార్డు సర్వే జెరుగుతుంది అని అర్హులయినా ప్రతీ ఒక్కరికి ఇప్పించే బాధ్యత తనదని చెప్పడం జరిగింది అలాగే ప్రజలకి ఎలాంటి కష్టం రాకుండా అధికారులతో పనులు చేపిస్తూ ప్రభుత్వం చేపట్టే ప్రతీ పథకం అర్హులైన ప్రతీ ఒక్కరికి అందేలా చూసుకునే బాధ్యత తనై చూసుకుంటానని అని ప్రజలకు హామీ ఇచ్చారు అనంతరం స్థానిక ప్రజలు పలు సమస్యలపై ఎమ్మెల్యే పాయం కి వినతి పత్రాలు అందజేశారు తక్షణమే తగు అధికారులకు పరిష్కరించాలని ఆదేశించారు ఈ యొక్క కార్యక్రమానికి అన్ని శాఖల ప్రభుత్వ అధికారులు కరకగూడెం కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు సయ్యద్ హుసేన్ సమత్ బట్టుపల్లి మాజీ సర్పంచులు పోలేబోయిన తిరుపతయ్య, శ్రీవాణి, బట్టుపల్లి మాజీ సర్పంచ్ తోలెం నాగేశ్వరరావు, మండల నాయకులు ఎర్ర సురేష్, గొగ్గలి రవి, జలగం కృష్ణ, వట్టం చుక్కయ్య, పూణేమ్ బుచ్చయ్య, పడిగా సమ్మయ్య, మోడెపు సాంబయ్య, కరకపల్లి నగేష్, బిజ్జా రామనాథం, బుడుగుల మధు తదితరులు పాల్గొన్నారు

## కేంద్ర హెూం శాఖ మంత్రి అమిత్ షాకి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన కుమారస్వామి



**తరంగాలు/ఆలేరు ఆర్సీ:**
యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండలం పారుపల్లి గ్రామానికి చెందిన బిజెవైఎం జిల్లా నాయకులు దయ్యాల కుమారస్వామి కేంద్ర హెూంశాఖ మంత్రి అమిత్ షాకి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. వీరితోపాటు బిజెపి, బిజెవైఎం నాయకులు పాల్గొన్నారు.

తరంగాలు Tharangalu Daily News Paper RNI . TELTEL / 2022 / 83463

# పి.డి.ఎస్.యు అర్ధ శతాబ్దోత్సవ సభను జయప్రదం చేయండి

**-ఖిలా వరంగల్ లో పోస్టర్ ఆవిష్కరించిన నాయకులు**




**తరంగాలు ప్రతినిధి /వరంగల్:**
ఈనెల 24వ తేదీన హైదరాబాద్ ఉస్మానియా యూనివర్సిటీ ఠాగూర్ ఆడిటోరియంలో నిర్వహించే పిడిఎస్యు అర్ధ శతాబ్దోత్సవ సభను జయప్రదం చేయాలని కోరుతూ ఖిలా వరంగల్ పడమరకోట జంక్షన్లో పిడిఎస్యు ప్రస్తుత,పూర్వ నాయకులు పోస్టర్ ను ఆవిష్కరించారు.పోస్టర్ ఆవిష్కరించిన అనంతరం జరిగిన సమావేశానికి పిడిఎస్యు వరంగల్ ఉమ్మడి జిల్లా పూర్వ అధ్యక్షులు రాచర్ల బాలరాజు అధ్యక్షత వహించగా పిడిఎస్యు రాష్ట్ర మాజీ ఉపాధ్యక్షులు, వరంగల్ బార్ అసోసియేషన్ అధ్యక్షులు తీగల జీవన్, పూర్వ అధ్యక్షులు ఎస్ రవి, పూర్వ రాష్ట్ర కార్యదర్శి బండి కోటేశ్వరరావు,ఎలకంటి రాజేందర్,పిడిఎస్యు రాష్ట్ర నాయకులు గుర్రం అజయ్ లు మాట్లాడుతూ దేశంలో జరిగిన నక్సల్ బరి శ్రీకాకుళ సాయుధ రైతాంగ ఉద్యమాలు విప్లవ విద్యార్థి సంఘ నిర్మాణానికి ఊపిరిని ఇచ్చాయి. ఈ క్రమంలోనే ప్రధమ విప్లవ విద్యార్థి సంఘంగా ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం 1974 అక్టోబరు 12,13 తేదీలలో మొదటి మహాసభ హైదరాబాదులో జరుపుకొని నేటికీ 50 ఏళు పూర్తయ్యాయని అన్నారు.విప్లవ ప్రజాసంఘాలలో విప్లవోద్యమ నిర్మాణంలో పనిచేస్తున్నారని,రాజ్య హింసకు, శత్రు దాడులకు గురై అమరులైన వారిని ఈ సందర్భంగా స్మరించుకున్నారు.విద్యార్థుల సమస్యలపైనే కాక కార్మిక కర్షక మహిళా పోరాటాలకు మద్దతుగా నిలిచిందని వారన్నారు.రాజీవ్ గాంధీ ప్రభుత్వం ప్రవేశపెట్టిన నూతన విద్యా విధానాన్ని వ్యతిరేకిస్తూ పోరాడిందని విద్యా ప్రవేటీకరణ దేశంలో విదేశీ యూనివర్సిటీల ఏర్పాటుకు అనుమతి ఇచ్చిన కేంద్రం ప్రభుత్వ విధానాలపై పోరాటాలు చేసిందని ఇదే కాక నేడు విద్యారంగంలో జరుగుతున్న మోడీ ప్రభుత్వం తీసుకువచ్చిన నూతన జాతీయ విద్యా విధానం 20 20 విద్యా కాషాయీకరణ కు వ్యతిరేకంగా ఉద్యమంలో అగ్ర భాగాన నిలబడుతున్నదని వారు అన్నారు.ఈ సభలో ప్రముఖ సైంటిస్ట్ కవి గౌహర్ రాజా,ప్రొఫెసర్ హరగోపాల్, ప్రొఫెసర్ లక్ష్మీనారాయణ, పూర్వ విద్యార్థి సంఘ నాయకులు సాదినేని వెంకటేశ్వరరావు, బి ప్రదీప్,పి ప్రసాద్, తదితరులు ప్రసంగిస్తారని ఈ సభను జయప్రదం చేయాలని విద్యార్థి శ్రేణులను కోరారు.పోస్టర్ ఆవిష్కరణలో మైదం సంజీవ, పాలకుర్తి సత్యం, నళిగంటి విజయ్ పాల్, మైదం పాణి, గంగుల దయాకర్,ఇనుముల కృష్ణ, రంజిత్, తదితరులు పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లి ఖమ్మం ప్రధాన ఆస్పత్రికి అధిక నిధులు తీసుకొస్తా

**-ఎంపీ రామసహాయం రఘురాం రెడ్డి**

**-హాస్పిటల్ పరిశీలన,మెడికల్ సూపరింటెండెంట్, వైద్యులతో భేటీ**



**తరంగాలు/ఖమ్మం జిల్లా బ్యూరో ఖమ్మం:**
ఉభయ జిల్లాల ప్రజలకు ఇంకా మెరుగైన వైద్యం అందించేలా ఖమ్మంలోని జిల్లా ప్రధాన ఆస్పత్రిని మరింత అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తానని ఖమ్మం ఎంపీ రామసహాయం రఘురాం రెడ్డి అన్నారు. మంగళవారం హాస్పిటల్ ను సందర్శించి.. వార్డులను పరిశీలించారు. పై కప్పు కురుస్తుందని తెలుసుకొని అక్కడికి వెళ్లి చూశారు. అనంతరం మెడికల్ సూపర్ ఎంటెండెంట్ కిరణ్ కుమార్ చాంబర్లో వైద్యులతో సమావేశమయ్యారు. 570 బెడ్లు ఉండి,రోజుకు 2000మంది ఓపీ పేషంట్లు వస్తున్నారని ఈ సందర్భంగా వారు ఎంపీకి తెలిపారు.వైద్య విధాన పరిషత్ వైద్య కళాశాల ఉన్నప్పటికీ పూర్తి స్థాయిలో వైద్య సిబ్బంది లేరని వివరించారు.స్పందించిన ఎంపీ రఘు రాం రెడ్డి మాట్లాడుతూ..ముఖ్యమంత్రి, హెల్త్ మినిష్టర్ దృష్టికి తీసుకెళ్లి అధిక నిధులతో అభివృద్ధి పనులు చేయిస్తామన్నారు. హాస్పిటల్ అవసరాల కోసం నాలుగు ఫ్రీజర్లను ఏర్పాటు చేయిస్తామని తెలిపారు.అలాగే టీఎస్ఎంఎస్ఐడిసీ సంస్థ ఇంజనీర్తో ఎంపీ ఫోన్లో మాట్లాడి..త్వరితగతిన మరమ్మతులు చేపట్టి,రోగులకు ఇబ్బంది కలగకుండా పూర్తి చేయాలని అదేశించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ జిల్లా నాయకులు కొప్పుల చంద్రశేఖర్,చావా శివరామకృష్ణ,నాయకులు మిక్కిలినేని నరేందర్,ఇమామ్ భాయ్,దుంపల రవి,రామకృష్ణా రెడ్డి,శ్రీఖళా,తదితరులు పాల్గొన్నారు.

## పెండింగ్ బిల్లులను 5 డి.ఏలను వెంటనే విడుదల చేయాలి

**-టిపియూఎస్ జిల్లా ఉపాధ్యక్షులు వోమ సంతోష్**




**తరంగాలు/ ప్రతినిధి, కేసముద్రం:**
తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం రాష్ట్ర శాఖ పిలుపుమేరకు తమకు రావాల్సిన 5 డి ఏ లను పిఆర్సి మరియు పెండింగ్ బిల్లులను తక్షణ పరిష్కారం కోరుతూ నిర్వహిస్తున్న ఉపాధ్యాయ ధర్మ గ్రహ దీక్ష చేపట్టారు. దీక్షలో భాగంగా మొదటి దశ ఉద్యమం పాఠశాల స్థాయిలో నల్ల బ్యాడ్జిలు ధరించి నిరసన తెలిపే కార్యక్రమం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకేసముద్రం (స్టే ) నందు టిపియూఎస్ మహబూబాబాద్ జిల్లా ఉపాధ్యక్షులు వోమ సంతోష్ ఆధ్వర్యంలో నిర్వహించారు.ఈ నిరసన కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు బి.రాజు, మరియు ఉపాధ్యాయులు గంగుల శ్రీనివాస్, కుమారస్వామి, సత్యనారాయణ, సదయ్య, చిలుక నాగయ్య,కొమ్ము రాజేందర్, సామల రమేష్ లు పాల్గొన్నారు.

## కోమటిపల్లి ఉపాధ్యాయులు ఇల్లెందుల నరేందర్ రాష్ట్ర స్థాయిలో టీచర్ ఎక్సలెన్సీ అవార్డు



**తరంగాలు/ ప్రతినిధి, కేసముద్రం:**
అంతర్జాతీయ ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా శారదా ఎడ్యుకేషనల్ సొసైటీ మరియు స్మైలైఫ్ ఫౌండేషన్ హైదరాబాద్ వారు ప్రతి ఏటా రాష్ట్ర స్థాయిలో ప్రధానం చేసే టీచర్ ఎక్సలెన్సీ అవార్డు-2024 కు ఇనుగుర్తి మండలంలోని కోమటిపల్లి ఉన్నత పాఠశాల గణితశాస్త్ర ఉపాధ్యాయులు ఇల్లెందుల నరేందర్, ఎంపికయ్యారు . హైదరాబాద్ లోని బిర్లా ఆడిటోరియంలో నిర్వహించిన అవార్డు ప్రధాన కార్యక్రమంలో పద్మశ్రీ అవార్డు గ్రహీత శ్రీ కేతావత్ సోమ్లాల్, సైంటిస్ట్ తన్నీరు నిరంజన్, పారిశ్రామికవేత్త డా॥ మైనేష్ జిందాల్, డా॥జ్యోత్స్నా రావు, శారదా ఎడ్యుకేషనల్ సొసైటీ వ్యవస్థాపకులు పట్నం కమలా మనోహర్ మరియు స్మైలైఫ్ ఫౌండేషన్ చైర్మన్ పసుపులేటి నరేంద్ర స్వామి గారి చేతుల మీదుగా అవార్డు స్వీకరించి ,సన్మానపత్రంతో పాటు శాలువాతో సత్కరించారు. కోమటిపల్లి ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులు నరేందర్ గారికి టీచర్ ఎక్సలెన్సీ అవార్డు రావడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ పాఠశాల ఉపాధ్యాయ బృందం,పాఠశాల ఏఏపిసి చైర్మన్ కొట్టం చామంతి యాకమూర్తి, మాజీ సర్పంచులు నీలం యాకయ్య,రావుల మల్లేషం,పాఠశాల విద్యాకమిటీ పూర్వ వైస్ చైర్మన్ అల్లి వెంకన్న , గ్రామస్తులు మరియు విద్యార్థులు ఈ సందర్భంగా అవార్డు గ్రహీత నరేందర్ గారికి అభినందనలు తెలిపారు.

# ధరణి' అక్రమ పట్టాలు రద్దు

**-రూ.8కోట్ల విలువైన భూములు స్వాధీనం**



**తరంగాలు/మిర్యాలగూడ ప్రతినిధి**
ధరణిలో జరిగిన అక్రమాలపై అధికారులు దృష్టి సారించారు. విలువైన భూములను కాజేసేందుకు ధరణిలో నమోదు చేయించుకుని పట్టాలు పొందిన వారి వివ రాలను వెలికితీస్తున్నారు. దామరచర్ల మండ లం కొత్తపల్లి గ్రామ రెవెన్యూ పరిధి తాళ్లవీర ప్పగూడెం శివారులో 23.37 ఎకరాల సీలింగ్ భూమిపై ఉన్న పట్టాలను రద్దు చేసి స్థలాన్ని స్వాదీనం చేసుకున్నారు. ఆ భూమల విలువ బహిరంగ మార్కెట్ లో సుమారు రూ.8 కోట్లు ఉంటుందని తెలుస్తోంది. ఇందుకు సంబంధించిన వివరాలను సోమవారం దామరచర్ల తహసీల్దార్ జవహర్లాల్ వెల్లడించారు. యాదాద్రి పవర్ ప్లాంట్కు సమీపంలో తాళ్ల వీరప్పగూడెం వద్ద సర్వే నంబర్ 66లో 15.082, ఎకరాలు సర్వేనెంబర్ 67 లో 8.29 ఎకరాలు మొత్తం 23.37 ఎకరాల భూమి జాబిశెట్టి శేషమ్మ పేరుతో ఉండగా 1997లో సీలింగ్ యాక్ట్ ప్రకారం పట్టాదారు నుంచి ప్రభుత్వం స్వాధీనం చేసుకుంది. ఈ భూము లపై నిబంధనలకు విరుద్ధంగా పట్టాలు పొం దినట్లు ఇటీవల కలెక్టర్కు ఫిర్యాదులు అందడంతో అధికారులు విచారణ జరిపారు. సర్వే నంబర్ 67లో 8.29 ఎకరాలు, సర్వే నంబర్ 66లో 12.39 ఎకరాలకు అక్రమంగా పట్టాలు పొందినట్లు గుర్తించారు. ఈ భూములను అం బటి రామాంజనేయులు 6 ఎకరాలు, వింజం ముసలయ్య 5.29 ఎకరాలు, సాధినేని శ్రీనివాస్ రావు 2.25 ఎకరాలు, రాయికింది. దివ్య 3 ఎకరాలు, నాలావత్ కమిలి 3 ఎక రాలు, ఇండియా సిమెంట్స్ 1 ఎకరం పట్టా పొందారు. ఈ పట్టాలను రద్దు చేస్తున్నామని, భూములను స్వాధీనం చేసుకుంటున్నట్లు తహసీల్దార్ తెలిపారు. ఈ రెవెన్యూ గ్రామ పరిధిలో వివిధ సర్వే నంబర్లలో 120 ఎకరాల సీలింగ్ భూమి ఉందని.. ధరణి అమలు కాగానే పలువురు అక్రమంగా పట్టాలు పొం దినట్లు ఆరోపణలు ఉన్నాయని.. వీటన్నిం టిని కూడా సమగ్రంగా విచారణ జరుపుతు న్నట్లు అధికారుల వెల్లడించారు.

# జర్నలిస్టుల హక్కుల సాధన టీయుడబ్ల్యూజే (ఐజేయు) లక్ష్యం

**-స్టేట్ కమిటీ మెంబర్ బండి సంపత్ కుమార్**



**తరంగాలు /ప్రతినిధి, కేసముద్రం:**
జర్నలిస్టుల హక్కుల సాధనలో టీయూడబ్ల్యూజే (ఐజేయు) ముందుండి పోరాడుతుందని,జర్నలిస్టుల సంక్షేమం,ఇండ్ల స్థలాలు కల్పించడంలో ప్రముఖ పాత్ర పోషిస్తుందని టియుడబ్ల్యూజే (ఐజేయు) స్టేట్ వెల్ఫేర్,హౌజ్ సైట్స్ కమిటీ మెంబర్ బండి సంపత్ కుమార్ అన్నారు.మంగళవారం కేసముద్రం మండల కేంద్రంలో జర్నలిస్టులకు సంక్షేమ,ఇండ్ల స్థలాల కోసం ప్రభుత్వానికి దరఖాస్తులను చేసుకునే ప్రక్రియను లాంచనంగా సంపత్ కుమార్ ప్రారంభించారు.ఈ సందర్భంగా సంపత్ కుమార్ మాట్లాడుతూ రాష్ట్రంలో వర్కింగ్ జర్నలిస్టుల సంక్షేమం,హక్కుల సాధనలో టియుడబ్ల్యూజే (ఐజేయు) నిరంతరం కృషి చేస్తుందని చెప్పారు.గ్రామీణ ప్రాంత విలేకరులకు అక్రిడేషన్లు,ఆర్టీసీ బస్సులో ఉచిత ప్రయాణం తదితర సౌకర్యాలు టీయూడబ్ల్యూజే (ఐజేయు) కృషితోనే సాధ్యమైనట్లు చెప్పారు.రాష్ట్ర ప్రభుత్వం వర్కింగ్ జర్నలిస్టుల సంక్షేమం పట్ల సానుకూలతగా ఉందని,ఈ మేరకు త్వరలో సీఎం రేవంత్ రెడ్డితో ఆత్మీయ సమ్మేళనం నిర్వహించడం జరుగుతుందని, ఆ సమ్మేళనంలో జర్నలిస్టులకు ఇండ్లు,ఇళ్లస్థలాలు కేటాయించడానికి,సమస్యలకు పరిష్కారం లభిస్తుందని చెప్పారు.ఇందుకోసం ప్రెస్ అకాడమీ చైర్మన్ శ్రీనివాసరెడ్డి,టియుడబ్ల్యూజే (ఐజేయు) రాష్ట్ర అధ్యక్షుడు విరాహత్ అలీ ఆధ్వర్యంలో ప్రత్యేక కార్యాచరణ చేపట్టడం జరిగిందని చెప్పారు.సీఎంతో ఆత్మీయ సమ్మేళనం నిర్వహించడానికి ముందుగా మండల,పట్టణాల్లో పనిచేస్తున్న జర్నలిస్టులు ఇండ్ల స్థలాలు సంక్షేమ కార్యక్రమాల అమలు కోసం దరఖాస్తులు సమర్పించాలని కోరారు.ఈ కార్యక్రమంలో టీయూడబ్ల్యూజే (ఐజేయు) కేసముద్రం మండల నాయకులు,జర్నలిస్టులు వేల్పుల రాజేశ్వర్ రావు,గంట మహేందర్ రెడ్డి,దూదికట్ల రామాచారి,బండారు మధు,పిన్ని రాము,చలమల్ల బాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## కెపాసిటర్లను వాడాలి..
## ఆటోమేటిక్ స్టార్టర్లను తొలగించాలి..



**తరంగాలు/ ప్రతినిధి, కేసముద్రం:** వ్యవసాయ బావుల వద్ద విద్యుత్ మోటార్లకు కెపాసిటర్లు వినియోగిస్తే విద్యుత్ వాడకం ఆదా అవుతుందని విద్యుత్ శాఖ డి ఈ ఈ విజయ్ కోరారు. కేసముద్రం మండలంలోని అర్పణ పల్లి గ్రామంలో వ్యవసాయ భూముల్లో మంగళవారం విద్యుత్ శాఖ డి ఈ ఈ ఆధ్వర్యంలో పొలంబాట మరియు విద్యుత్ వినియోగదారుల అవగాహన సదస్సు కార్యక్రమం నిర్వహించి రైతులతో కలిసి వ్యవసాయ బావులకు అమర్చిన విద్యుత్ మోటార్లను పరిశీలించారు.కేపాసిటర్లు వాడడం వలన విద్యుత్ ఆదా అయ్యే విధానాన్ని ప్రయోగాత్మకంగా చేసి చూపించారు.ఆటో మెటిక్ స్టార్టరు వాడడం వలన విద్యుత్ నియంత్రిక పాడయ్యే ప్రమాదం ఉందని తెలియచేశారు.విద్యుత్ వాడకం పట్ల అప్రమత్తంగా ఉండాలని,విద్యుత్ ప్రమాదాల బారిన పడకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.నాణ్యమైన తీగలు వాడడం,ఇంట్లో మరియు బావుల దగ్గర ఎర్థింగ్ చేయడం,రేకుల షెడ్ పై నుండి తీగలని తీసుకొని వెలితే పీవీసి పైపును వాడాలని కోరారు.విద్యుత్ సమస్యలు ఉంటే సంప్రదించాలని రైతులకు సూచించారు.ఈ కార్యక్రమంలో ఏ డి ఈ ఏం.ఐలయ్య ,ఏఈ రాజు,ఎస్ ఎల్ ఐ పెద్దాపురం ఎల్ ఐ లు రవి,తిరుపతి రెడ్డి మరియు విద్యుత్ సిబ్బంది పాల్గొన్నారు.

## వేటు పడింది

**-పాలకుర్తి ఎస్సై సాయి ప్రసన్న సీసీఎస్ కు బదిలీ**
**-కొత్త ఎస్సైగా దూలం పవన్ కుమార్ నియామకం**
**-ఉత్తర్వులు జారీచేసిన సీపీ అంబర్ కిషోర్ ఝూ**
**-గిరిజన యువకుడి ఆత్మహత్య నేపథ్యంలో..**



**తరంగాలు- పాలకుర్తి:** జనగామ జిల్లా పాలకుర్తి ఎస్సైపై బదిలీ వేటు పడింది. గిరిజన యువకుడు పోలీస్ స్టేషన్లో లో ఒంటిపై పెట్రోల్ పోసుకొని నిప్పంటించుకొని మరణించడంతో ఎస్సై మోదెం సాయి ప్రసన్న కుమార్ను వరంగల్ సీసీఎస్ కు ఐ చేశారు. సస్పెండ్ చేయాలంటూ మృతుడి బంధువులు, గిరిజన సంఘాలు డిమాండ్ చేయగా బదిలీ వేటు వేశారు. ఆయన స్థానంలో పాలకుర్తి ఎస్సైగా దూలం పవన్ కుమారు నియమిస్తూ వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝూ మంగళవారం ఉత్తర్వులు జారీ చేశారు. అక్టోబర్ 18న పాలకుర్తి పోలీస్ స్టేషన్లో పెట్రోల్ పోసుకొని ఆత్మహత్యకు యత్నించిన మేకల తండాకు చెందిన శ్రీను వరంగల్ ఎంజీఎం దవాఖానలో చికిత్స పొందుతూ 19న ఉదయం మరణించిన సంగతి తెలిసిందే. దీంతో మృతుడి బంధువులు, తండావాసులు పాలకుర్త పోలీస్ స్టేషన్ను ముట్టడించారు. శ్రీను మృతికి కారణమైన వారిని అరెస్టు చేయాలని ఎస్పీ, సీఐలను సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు. ఈ నేపథ్యంలోనే సీపీ అంబర్ కిషోర్ ఝూ ఎస్సైపై బదిలీ వేటు వేసిన ఘటన కమిషనరేట్ పరిధిలో చర్చనీయాంశమైంది.

## పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో
## రాష్ట్రం దోపిడీకి గురైంది

**-జిల్లా యూత్ కాంగ్రెస్ నాయకులు చిర్ర సతీష్ గౌడ్**



**తరంగాలు- నర్సింహులపేట** పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో తెలంగాణ రాష్ట్రం పూర్తిగా దోపిడీకి గురైందని మానుకోట జిల్లా యూత్ కాంగ్రెస్ నాయకులు చిర్ర సతీష్ గౌడ్ సంచలన వ్యాఖ్యలు చేశారు. మంగళవారం నర్సింహులపేట మండల కేంద్రంలో ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కొట్లాడి సాధించుకున్న రాష్ట్రాన్ని కేసీఆర్ కుటుంబం నిలువునా దోచేసిందని కామెంట్ చేశారు. రాజకీయాల్లో వచ్చిన నాటి నుంచి కేసీఆర్ ఆస్తులను ప్రజల ముందుకు పెట్టాలని ఆయన డిమాండ్ చేశారు.బీఆర్ఎస్ , బీజేపీ (బీజేపీ )లకు తెలంగాణ రాష్ట్రంపై ప్రేమ లేదని.. ఆ రెండు పార్టీలు కేవలం ప్రేమ ఉన్నట్లుగా నటిస్తున్నాయంటూ సంచలన వ్యాఖ్యలు చేశారు. ప్రజల తరపున పోరాటం చేయాల్సిన వారు నేడు రాష్ట్రంలో అధికారం కోసం పోటీ పడుతున్నారని ఆయన ఫైర్ అయ్యారు. ఎన్నికల్లో ఓటమి పాలైన నాటి నుంచి ప్రధాన ప్రతిపక్ష నేత కేసీఆర్ కేవలం ఫామ్‌హౌస్‌కే పరిమితం అయ్యారని ఎద్దేవా చేశారు. రానున్న రోజుల్లో బీజేపీ, బీఆర్ఎస్ పార్టీలు రాష్ట్రంలో కనుమరుగవ్వడం ఖాయమని సతీష్ గౌడ్ జోస్యం చెప్పారు.

# పోలీస్ అమరవీరుల సంస్మరణ కార్యక్రమాలను విజయవంతంగా నిర్వహించాలి






**-జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఐపిఎస్**

**తరంగాలు/భద్రాద్రి ప్రతినిధి/** ఈ రోజు జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఐపిఎస్ గారు జిల్లా పోలీస్ హెడ్క్వార్టర్స్ నందు గల కాన్ఫరెన్స్ హాల్ నందు జిల్లా పోలీసు అధికారులతో నెలవారీ సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు.న్యాయాధికారులతో సమన్వయం పాటిస్తూ పెండింగ్లో ఉన్న కేసుల సత్వర పరిష్కారానికి అధికారులందరూ బాధ్యతగా వ్యవహరించాలని సూచించారు. అనంతరం జిల్లా వ్యాప్తంగా పెండింగ్లో ఉన్న పలు కేసులు వివరాలను,వాటి పురోగతిని స్వయంగా అడిగి తెలుసుకున్నారు.కొత్త కొత్త టెక్నాలజీలతో సైబర్ నేరగాళ్లు అమాయక ప్రజల ఖాతాల నుండి నగదు మాయం చేస్తున్నారు.ప్రతీ కేసులో సమగ్ర దర్యాప్తును చేపట్టి "క్వాలిటీ ఆఫ్ ఇన్వెస్టిగేషన్" ద్వారా నేరస్తులకు శిక్ష పడే విధంగా బాధ్యతగా ప్రతి ఒక్కరూ పనిచేయాలని సూచించారు.దొంగతనం కేసుల్లో చోరీ సొత్తును రికవరీ చేసి బాధితులకు న్యాయం చేయాలని సూచించారు.సైబర్ నేరాల బారిన పడకుండా జిల్లా ప్రజలకు అనునిత్యం అవగాహనా కార్యక్రమాలను ఏర్పాటు చేస్తూ వారిని అప్రమత్తం చేయాలని తెలిపారు.గంజాయి లాంటి మత్తు పదార్థాలను రవాణా చేసే వారితో పాటు సేవించే వారిపై కూడా కేసులు నమోదు చేసి కఠినంగా వ్యవహారించాలని తెలిపారు.గుట్కా,మట్కా,జూదం,బెట్టింగు లాంటి అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వ్యక్తులపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసి అట్టి వ్యక్తులపై చట్ట ప్రకారం కేసులు నమోదు చేయాలని తెలిపారు.రౌడీషీటర్లు మరియు పాత నేరస్తుల కదలికలపై ఎప్పటికప్పుడు నిఘా ఏర్పాటు చేసుకుని వారికి కౌన్సిలింగ్ నిర్వహిస్తూ ఉండాలని తెలిపారు.బహిరంగ ప్రదేశాలలో మద్యం సేవించే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని అన్నారు.సాధారణ ప్రజానీకానికి ఇబ్బందులు కలిగించే విధంగా ప్రవర్తించే వ్యక్తుల పట్ల కఠినమైన చర్యలు తీసుకోవాలని సూచించారు.విధుల పట్ల ఎవరైనా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే శాఖాపరమైన చర్యలు తప్పవని తెలిపారు.జిల్లాలో అన్ని పోలీస్ స్టేషన్ల పరిధిలో రోడ్డు ప్రమాదాలు అధికంగా జరిగే ప్రదేశాలను గుర్తించి సంబంధిత అధికారులతో సమన్వయం పాటిస్తూ నివారణాచర్యలు చేపట్టాలని సూచించారు .మావోయిస్టు ప్రభావిత ప్రాంతాల్లో పనిచేసే పోలీసు అధికారులు ఎప్పటికప్పుడు అప్రమత్తంగా ఉంటూ వారి కదిలికలపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. మహిళలు, చిన్నపిల్లలపై అఘాయిత్యాలకు పాల్పడే నేరస్తులపై కఠినంగా వ్యవహరించాలని సూచించారు. అధికారులందరూ తమ క్రింది స్థాయి సిబ్బందికి ఎప్పటికప్పుడు వ్యక్తిగత జీవితంలో మరియు ఉద్యోగ జీవితంలో ఒత్తిడిని తగ్గించుకునే విధంగా అవగాహన కల్పించాలని అన్నారు.అనంతరం ఇటీవల హైదరాబాదులో జరిగిన రాష్ట్ర స్థాయి పోలీస్ డ్యూటీ మీట్లో ఫింగర్ ప్రింట్స్ విభాగంలో కాంస్య పతకం సాధించిన చంద్రుగొండ ఎస్సై స్వప్నను అభినందించారు.ఈ సమావేశంలో ఇల్లందు డిఎస్పీ చంద్రభాను,కొత్తగూడెం డిఎస్పీ రెహమాన్, పాల్వంచ డిఎస్పీ సతీష్ కుమార్ ,మణుగూరు డిఎస్పీ రవీందర్ రెడ్డి,డీసీఆర్బీ డిఎస్పీ మల్లయ్య స్వామి, ఇన్స్పెక్టర్ శ్రీనివాస్,ఎస్బి ఇన్స్పెక్టర్ నాగరాజు,జిల్లా పోలీస్ కార్యాలయ ఏవో జయరాజు మరియు సీఐలు,ఎస్సైలు,సిబ్బంది పాల్గొన్నారు.

## అధికార పార్టీ నాయకుల అండదండలతో
# దొడ్డిదారిలో ఇసుక చేజిక్కించుకున్న ఓ గుత్తేదారు...

**-ఎలాంటి పత్రిక ప్రకటన లేకుండా పాట నిర్వహించకుండా ఇసుకను చేజిక్కించుకున్న గంట్ల రమేష్....**
**-వెంటనే వారి ఆర్డర్ ను రద్దు చేయాలని ఉన్నతాధికారులకు వినతి పత్రాన్ని అందజేసిన సొసైటీ సభ్యులు..**



**-పినపాక/తరంగాలు** మణుగూరు మండల పరిధిలోని చినరావిగూడెం సమ్మక్క సారక్క సొసైటీ కి కేటాయించిన 2,40,000క్యూబిక్ మీటర్లు ఇసుకను ప్రభుత్వం ఆన్లైన్ ద్వారా అమ్మకాలు జరపగా మిగిలిన ఇసుక ను ఎలాంటి పత్రిక ప్రకటన లేకుండా దొడ్డి దారిన గంట్ల రమేష్ స్టాక్ యార్డ్ లో ఉన్న ఇసుకకు అనుమతులు తెచ్చుకున్నారు.ఇసుకను గిరిజనేతరుడి కి అడ్డదారిలో దారా దత్తం చేశారని సంబంధిత గిరిజన మహిళలు ఆరోపణలు చేశారు. ఈ అక్రమ అనుమతిని రద్దు చేసి, మా సొసైటీ కి న్యాయం చేయాలని మహిళలు అని చూడకుండా ఇష్టం వచ్చినట్లు బూతులు తిడుతూ మండలంలో నేను ఏది చెబితే అదే అని మీ సొసైటీ రద్దు చేపిస్తానని బెదిరించిన ఆ గిరిజనేతరుడి పై ఎస్సీ ఎస్టీ అట్రసిటి నమోదు చేయాలని అంటూ చినరావిగూడెం గ్రామానికి చెందిన సమ్మక్క సారలమ్మ ట్రైబల్ శాండ్ క్వారి లేబర్ కాంట్రాక్టు మ్యుచువల్ ఎయిడెడ్ కో-ఆపరేటివ్ సొసైటీ మహిళలు మమ్మల్ని ఆదుకోవాలని తహసిల్దార్ ను అభ్యర్థించారు.



# రాష్ట్ర ప్రభుత్వం క్రీడలకు అత్యంత ప్రాధాన్యత

**-ప్రతిభ కలిగిన క్రీడాకారులను ప్రోత్సహిస్తుంది**
**-ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ తాతయ్య**



**తరంగాలు/ఆంధ్ర ప్రదేశ్ స్టేట్ బ్యూరో ఎన్టీఆర్ జిల్లా :** జిల్లా స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ వారి ఆధ్వర్యంలో జగ్గయ్యపేట పట్టణంలో జీ.వి.జే బాయ్స్ హై స్కూల్ నందు ఈరోజు ఉమ్మడి కృష్ణాజిల్లా స్థాయి పాఠశాలల అండర్ 14 /అండర్ 17 బాలికలు, బాలుర కబడ్డీ పోటీలను నిర్వహించి ప్రతిభ కనబరిచిన క్రీడాకారులను రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీలకు సెలెక్ట్ చేయడం జరుగుతుంది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ తాతయ్య రిబ్బన్ కట్ చేసి పోటీలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే శ్రీరాం తాతయ్య మాట్లాడుతూ...రాష్ట్ర ప్రభుత్వం క్రీడలకు ఎంతో ప్రాధాన్యతనిస్తూ క్రీడాకారులను ప్రోత్సహిస్తుందన్నారు. విద్యార్థులకు చదువుతోపాటు క్రీడలు ముఖ్యమని పాఠశాల స్థాయి నుండి క్రీడలను ప్రోత్సహించాలని అన్నారు. క్రీడలు శారీరకంగానే కాకుండా ఏకాగ్రతను పెంపొందిస్తాయని తెలిపారు. క్రీడాకారులు రాష్ట్ర, జాతీయ స్థాయిలో రాణించాలన్నారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ రంగాపురం రాఘవేంద్రరావు, కౌన్సిలర్లు కంచేటి గీతారాణి, పేరం సైదేశ్వర రావు నాయకులు పితాని శ్రీనాథ్, చిట్టూరి రమేష్, చెన్న బాలకృష్ణ, కట్ట నవీన్ మరియు వివిధ పాఠశాలల క్రీడా ఉపాధ్యాయులు, స్కూలు యాజమాన్యం తదితరులు పాల్గొన్నారు.



# ఎక్కడ సమస్య ఉన్న అక్కడ స్పందించే తత్వం కమ్యూనిస్టులది

**తరంగాలు/ పరకాల**

దేశవ్యాప్తంగా ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై సిపిఎం నిరంతరం ప్రజా ఉద్యమాలను చేపడుతుందని, ప్రజా ఉద్యమాలకు సిద్ధం కావాలని, భారత కమ్యూనిస్టు పార్టీ (మార్క్సిస్ట్ ) సిపిఎం హనుమకొండ జిల్లా కమిటీ సభ్యులు డి.తిరుపతి పిలుపునిచ్చారు. పరకాల పట్టణంలో రెండో వార్డులో సిపిఎం శాఖా మహాసభలు నిర్వహించారు. సిపిఎం శాఖ కార్యదర్శి బొచ్చు కళ్యాణ్ సిపిఎం జెండాను ఎగరవేశారు. ఈ సందర్భంగా తిరుపతి మాట్లాడారు. జాతీయ ఉద్యమ పోరాటంలో కమ్యూనిస్టులు విరోచితంగా పోరాటాలు నిర్వహించాలని, ఆనాటి నుంచే నిరుపేదల సమస్యల మీద నిరంతరం పోరాటాలు నిర్వహిస్తూ, ప్రజలకు అండగా ఉంటుందని, ఎక్కడ సమస్య ఉన్న అక్కడ స్పందించే తత్వం కమ్యూనిస్టులదని, ఓట్ల కోసం సీట్ల కోసం కాకుండా, గెలిచిన ఓడిన ప్రజలను అంటిపెట్టుకొని ఉండే పార్టీ సిపిఎం అని, ప్రజా పోరాటాలే లక్ష్యంగా పనిచేస్తున్న సిపిఎం, పాలకులు అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను7 ఎండగడుతూ, నిత్యవసర వస్తువుల ధరలు తగ్గింపుకై, దేశంలో నిరుద్యోగ యువతకు ఉద్యోగాలు కల్పించాలని, విద్యార్థులు, కార్మిక, కర్షక సమస్యలపై పోరాటాలు నిర్వహించే



పార్టీ సిపిఎం అని అన్నారు. కేంద్రంలో బిజెపి ప్రభుత్వం ప్రజా సమస్యలను పట్టించుకోవడంలేదని, కార్పొరేటు సంస్థలకు వత్తాసు పలికే విధంగా వ్యవహరిస్తుందని, నిత్యవసర వస్తువుల ధరలు పెరిగి ప్రజలకు భారంగా మారుతున్న అవేమీ పట్టించుకోవడం లేదని విమర్శించారు. ప్రజలపై భారాలు మోపడమే బిజెపి లక్ష్యంగా పనిచేస్తుందని, ప్రజా ఉద్యమాలతోనే ప్రభుత్వాల మెడలు వంచాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు మడికొండ ప్రశాంత్, సాయి తేజ, సిద్ధు, నరేష్ అనీల్, కుమార్ లు పాల్గొన్నారు



**సిపిఎం పరకాల కమిటీ ఎన్నిక బీ–**

పరకాల లో జరిగిన సిపిఎం శాఖ మహాసభలలో సిపిఎం శాఖ కార్యదర్శిగా బొచ్చు కళ్యాణ్, కమిటీ సభ్యులుగా మడికొండ ప్రశాంత్, బొజ్జ హేమంత్, బొచ్చు ఈశ్వర్, సాయి తేజ ఎన్నుకున్నట్టు తిరుపతి తెలిపారు.

# సఖి జాతీయ మహిళా మండలి ఆధ్వర్యంలో నవంబర్ 12న కార్తీక మాస వనభోజనాలు

**–నేషనల్ ఫౌండర్ అండ్ చైర్మన్ నరాల సత్యనారాయణ**

**తరంగాలు/ఖమ్మం జిల్లా బ్యూరో ఖమ్మం:**

వనభోజనాలు అనేవి పచ్చని పంటల నడుమ, సాంప్రదాయాలకు అనుగుణంగా పిల్లలు కుటుంబాలతో కలిసి సంతోషంగా చేసుకునే కార్యక్రమాన్ని వనభోజనాలు అంటారు.దీనిలో కులం మతం అలాంటిది ఏది కూడా ఉండదు. ఉన్నవారు లేనివారు అనే తేడా కూడా ఉండదు. ఇదే ఆదరణగా తీసుకొని సఖీ జాతీయ మహిళా మండలి సోదరీమణులు నవంబర్ 12 వ తారీఖున వన భోజనాల ప్రోగ్రాం నిర్ణయించడం జరిగినది. కార్తీకమాసం వనభోజనాలు మంచి సంస్కృతికి ఆచారాలకు సంప్రదాయాలకు నిదర్శనమని ఫౌండర్ అండ్ చైర్మన్ నరాల సత్యనారాయణ తెలియజేశారు. పచ్చని పంట పొలాలు,ప్రకృతి నడుమ,మంచి వాతావరణంలో, కుల,మత వర్గ ద్వేషాలు లేకుండా అన్ని కులాలు సంతోషముతో జరుపుకునే పండగే కార్తీక వనభోజనాలు. కార్తీక మాస వనభోజనాలు ప్రతి ఇంటా ఆనందాన్ని సంతోషాన్ని కలగజేస్తాయి ప్రతి మహిళ, ప్రతి కుటుంబం, సమాజంలోని విభిన్న కుల




మతాలు కలిసి ఒక్కటిగా ఒక సమూహాముగా జరుపుకునే అద్భుతమైన,ఆలాధకరమైన పండుగ కార్తీక వనభోజనాలు అని పౌండరన్ చైర్మన్ నరాలు సత్యనారాయణ తెలియజేశారు.ఈ కార్యక్రమంలో నేషనల్ కో చైర్ పర్సన్ అనికా గౌరి, నేషనల్ ట్రెజరర్ రాయలసంధ్య,నేషనల్ కోఆర్డినేటర్ దిరిశాల ఉమా, నేషనల్ కో కన్వీనర్స్ షేక్ సోనీ,గంగుల శ్రీదేవి, నేషనల్ ఆర్గనైజింగ్ సెక్రటరీ రణబోతు ఉమ,నేషనల్ జాయింట్ సెక్రటరీ ఊటుకూరు సింధు,నేషనల్ కమిటీ మెంబర్స్ రాజ్యలక్ష్మి, కల్వకుంట్ల శాంతి,సుబ్బకోటి రేణుక,నేషనల్ సెక్రటరీ సిహెచ్ నాగమణి తదితరులు పాల్గొన్నారు.



# ఈ నెల 25న రాష్ట్ర గవర్నర్ పర్యటనకు సిద్ధమవ్వాలి

**–స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డా. పి. శ్రీజ**

**–రాష్ట్ర గవర్నర్ పర్యటన ఏర్పాట్లపై జిల్లా అధికారులతో సమీక్షించిన అదనపు కలెక్టర్**

**తరంగాలు/ఖమ్మం జిల్లా బ్యూరో ఖమ్మం :**

ఈ నెల అనగా అక్టోబర్ 25న జిల్లాలో రాష్ట్ర గవర్నర్ పర్యటిస్తారని,పర్యటన ఏర్పాట్లు పకడ్బందీగా చేపట్టాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డా. పి. శ్రీజ అన్నారు.మంగళవారం కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో జిల్లా అధికారులతో గవర్నర్ పర్యటన ఏర్పాట్లపై అదనపు కలెక్టర్ సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ,రాష్ట్ర గవర్నర్,రాష్ట్ర స్థాయిలో భారత రాష్ట్రపతి ప్రతినిధి అని, ప్రోటోకాల్ పరంగా అన్ని జాగ్రత్తలు చేపట్టాలన్నారు.అధికారులు తమకు కేటాయించిన విధులను సమర్థవంతంగా నిర్వర్తించాలన్నారు.ఈ నెల 25న మధ్యాహ్నం ఎన్ఎస్పి గెస్ట్ హౌజ్ చేరుకొని, మధ్యాహ్నం 2.00 గంటలకు కలెక్టరేట్ చేరుకుంటారని, గంటపాటు జిల్లా అధికారులతో ఇంటరాక్ట్ అవుతారని,మ.3.00 గంటల నుండి ప్రసిద్ధ కవులు,కళాకారులు,రాష్ట్ర,కేంద్ర అవార్డు గ్రహీతలతో ఇంటరాక్ట్ అవుతారని,సాయంత్రం 4.00 గంటలకు హైదరాబాద్ బయలుదేరుతారని అదనపు కలెక్టర్ అన్నారు.జిల్లా అధికారులతో ఇంటరాక్ట్ సందర్భంగా అన్ని శాఖలకు సంబంధించి ఇక చక్కటి పిపిటి



రూపకల్పన చేయాలని, ఇందుకు సంబంధించి బుధవారం మధ్యాహ్నం లోగా తమ తమ శాఖలకు సంబంధించి స్లైడ్స్ పంపాలన్నారు. అధికారులు తమ శాఖల కార్యకలాపాలపై పూర్తి అవగాహన కలిగి ఉండాలన్నారు. శాఖలకు సంబంధించి స్టాళ్ల ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని అన్నారు. పర్యటన సందర్భంగా పటిష్ట బందోబస్తు, కాన్వాయ్ లో అంబులెన్స్ ప్రోటోకాల్ తో ఉండాలని,జిల్లా అధికారులు అందరూ అప్రమత్తంగా ఉండాలని అదనపు కలెక్టర్ తెలిపారు.ఈ సమావేశంలో జిల్లా రెవెన్యూ అధికారిణి ఎం.రాజేశ్వరి,డిఆర్డీవో సన్యాసయ్య,వివిధ శాఖల జిల్లా



అధికారులు,కలెక్టరేట్ ఏవో అరుణ,తదితరులు పాల్గొన్నారు.

## కడూరి అచ్చయ్య నూతన గృహ ప్రవేశంలో పాల్గొన్న ఎమ్మెల్సీ ఎగ్గే మల్లేశం



**తరంగాలు, ఆలేరు ఆర్సీ :**


యాదాద్రి భువనగిరి జిల్లా కురుమ సంఘం ప్రధాన కార్యదర్శి కడూరి అచ్చయ్య నూతన గృహప్రవేశంలో పాల్గొన్న రాష్ట్ర కురుమ సంఘం అధ్యక్షులు ఎమ్మెల్సీ ఎగ్గే మల్లేశం ,వర్కింగ్ ప్రెసిడెంట్ భువనగిరి పార్లమెంట్ బిఆర్ఎస్ ఇంచార్జ్ క్యామ మల్లేష్, జడ్పీటీసీలు తోటకూర అనురాధ బీరయ్య , సుబ్బూరు బీర మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

## తల్లాడలో మరుగుదొడ్లు వృధాగా పడి ఉన్న మరుగుదొడ్లు

**-మరుగుదొడ్ల తలుపులు తీసే నాధుడే లేడు**



**తరంగాలు/ఖమ్మం జిల్లా బ్యూరో ఖమ్మం :**




ఖమ్మం జిల్లా తల్లాడ మండల కేంద్రంలో నూతనంగా నిర్మించిన మరుగుదొడ్లను సత్తుపల్లి ఎమ్మెల్యే మట్టా రాగమయి దయానంద్ ప్రారంభించారు.ప్రభుత్వం లక్షలాది రూపాయలు ఖర్చుపెట్టి మండల పరిషత్ కార్యాలయానికి వెళ్లే దారిలో ప్రజా మరుగుదొడ్లను నిర్మిస్తే అవి నిరుపయోగంగా పడి ఉన్నాయి.నిర్మాణం జరిగి నెలలు గడిసినా ఇప్పటివరకు అందుబాటులోకి రావడం లేదు. మండల కేంద్రానికి నిత్యం వేలాదిగా ప్రజలు వస్తు పోతుంటారు. అదేవిధంగా ప్రధాన కార్యాలయాలు మండల పరిషత్, తహసిల్దార్,పోలీస్ స్టేషన్,బ్యాంకులు, వ్యవసాయ శాఖ, మీసేవా,ప్రధాన కార్యాలయాలన్నీ అన్ని ఆ ప్రాంతంలోనే ఉన్నాయి.దీంతో నిత్యం ప్రజలు భారీగా వస్తూ పోతుంటారు. ప్రజలు ఇబ్బందులు పడకుండా మండల కేంద్రంలోని మొదటిసారిగా ప్రజా మరుగుదొడ్లను నిర్మించారు. కానీ వాటి తలుపులు తీయకపోవటంతో మహిళలు ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. అదేవిధంగా నిర్మించిన భవనాలు శిధిలవస్థకు చేరుతున్నాయి. ఇప్పటికే భవనాలు పగుళ్లు రావడంతో వీటిపై ప్రజలు నాణ్యత పై పలు రకాలుగా ప్రచారాలు చేస్తున్నారు. వీటిని ప్రారంభించడానికి అధికారులు ఎందుకు నిర్లక్ష్యం వహిస్తున్నారోనని ప్రజలు పేర్కొంటున్నారు. ఇప్పటికైనా జిల్లా ఉన్నతాధికారులు కల్పించుకొని ప్రజా మరుగుదొడ్లను అందుబాటులోకి తేవాలని ప్రజలు ఆవేదన చెందుతున్నారు.

## ప్రపంచ తెలుగు సాహితీ కళాజాతరలో మెరిసిన యువకవి

**-లింగనబోయిన హనుమంతరావు**

**తరంగాలు/ఆంధ్ర ప్రదేశ్ స్టేట్ బ్యూరో**



ఈనెల 20వ తారీకు ఆదివారం నాడు పశ్చిమగోదావరి జిల్లా తాడేపల్లిగూడెం లోబుద్దాల కన్వెన్షన్ హాల్లో జరిగినశ్రీ శ్రీ కళావేదిక వారి 24 గంటల పాటు నిర్విరామంగా జరిగిన వరల్డ్ తెలుగు, కల్చరల్ ఫెస్ట్ కార్యక్రమంలోల గంట్రాయి గ్రామానికి చెందిన యువకవి లింగనబోయిన హనుమంతరావు పాల్గొని కవితా గానం చేసినందుకు గాను అతని సాహిత్య కృషిని అభినందిస్తూ అమేజింగ్ వరల్డ్ బుక్ ఆఫ్ రికార్డు,ఇంటర్నేషనల్ మార్వెల్ బుక్ ఆఫ్ రికార్డ్,టీఎన్ఏ బుక్ ఆఫ్ రికార్డు,కల్చరల్ టాలెంట్ బుక్ ఆఫ్ రికార్డు ల్లో పేరు నమోదు చేస్తూ శాలువాతో సన్మానించి అభినందన జ్ఞాపిక, ప్రశంసా పత్రాన్ని అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో శ్రీశ్రీ కళా వేదిక అంతర్జాతీయ చైర్మన్ కత్తి మండ ప్రతాప్ తాడేపల్లిగూడెం నియోజకవర్గ సభ్యులు బొలిశెట్టి శ్రీనివాస్ కవిసార్వభౌమ శ్రీనాధుని 13వ మునితరం వారసులు కావూరి శ్రీనివాస్ శర్మ పాల్గొన్నారు.

## ఉమ్మడి వరంగల్ జిల్లా బహుజన్ సమాజ్ పార్టీ ముఖ్య కార్యకర్తల సమీక్ష





తరంగాలు/ నడికూడ

హన్మకొండ హరిత కాకతీయ హెూటల్ లో బీఎస్పీ ఉమ్మడి వరంగల్ జిల్లా సమీక్షా సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమం రాష్ట్ర కార్యదర్శి శనిగరపు రాజు అధ్యక్షతన జరుగగా ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతున్న రాష్ట్ర అధ్యక్షుడు మంద ప్రభాకర్. ఆయనతో పాల్గొన్న రాష్ట్ర కో ఆర్డినేటర్ ఇబ్రాం శేఖర్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నిషాని రామచంద్రం రాష్ట్ర కార్యదర్శులు దార్ల శివరాజు,. కోశాధికారి నాయిని ప్రణయ్ కుమార్, రాష్ట్ర కమిటీ సభ్యులు బొల్లంపెల్లి సారయ్య, ఉమ్మడి జిల్లా ఇంఛార్జీలు, జిల్లా అధ్యక్షులు, 12 నియోజకవర్గాల ముఖ్యకార్యకర్తలు పాల్గొని విజయవంతం చేయడం జరిగింది.

## సత్తుపల్లి బండి శోభనాచలం కళాశాలలో 250 మంది విద్యార్థులకు యూనిఫామ్ అందజేత



తరంగాలు/ఖమ్మం జిల్లా బ్యూరో ఖమ్మం :

సత్తుపల్లి పట్టణం-శ్రీ బండి శోభనాచలం ప్రభుత్వ జూనియర్ కళాశాల లోని 250 మంది విద్యార్థులకు రాష్ట్ర కాంగ్రెస్ నాయుకులు డాక్టర్ మట్టా దయానంద్ విజయ్ కుమార్ యూనిఫామ్ అందజేశారు.అనంతరం కళాశాలలోని శిథిలావస్థలకు చేరుకున్న క్లాస్ రూమ్స్ పరిశీలించారు,అతి త్వరలో నూతన భవనం ఏర్పాటు చేయటానికి కృషి చేస్తామని,అదే విధంగా ఆషా స్వచ్ఛంద సేవ సంస్థ ద్వారా కళాశాల విద్యార్థుల అభివృద్ధికి లక్ష రూపాయలు డొనేట్ చేస్తానని ప్రకటించారు. ఈ కార్యక్రమంలో సత్తుపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ ఆనంద్ బాబు,పట్టణ కాంగ్రెస్ నాయకులు,కార్యకర్తలు,పాల్గొన్నారు.

## ఘనంగా వ్యవసాయ మార్కెట్ చైర్మన్ జన్మదిన వేడుకలు



తరంగాలు/ పరకాల

ఈరోజు పరకాల వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ చందుపట్ల రాజిరెడ్డి పుట్టిన రోజు సందర్భంగా మార్కెట్ కమిటీ పాలకవర్గ సభ్యులు కలిసి చైర్మన్ రాజిరెడ్డి జన్మదిన శుభాకాంక్షలు తెలుపుతూ కేక్ కట్ చేసి శాలువాతో సత్కరించి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పరకాల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కట్కూరి దేవేందర్ రెడ్డి, రాయపర్తి మాజీ ఎంపీటీసీ పర్నం మల్లారెడ్డి, మరియు మార్కెట్ కమిటీ పాలకవర్గ సభ్యులు దాసరి బిక్షపతి, బుడిమె రాజయ్య, నల్లెల్ల కుమారస్వామి, బోగం కమల, బొమ్మకంటి రుద్రమదేవి-చంద్రమౌళి, వైద్యుల వెంకట రాజిరెడ్డి, శానం కుమారస్వామి, ఎండి రజాక్ మరియు మల్లక్కపేట మాజీ సర్పంచ్ అల్లం రఘు నారాయణ, బీరప్ప దేవాలయ చైర్మన్ పోతురాజు కోటి, కడారి విజయ్, బోగం వినయ్ తదితరులు పాల్గొని శుభాకాంక్షలు తెలిపారు.

## తూనికలు,కొలతల శాఖ అధికారుల దాడులు



వనపర్తి తరంగాలు/

అమరచింత మండల కేంద్రంలో మంగళవారం వనపర్తి జిల్లా తూనికలు,కొలతల శాఖ అధికారులు దాడులు నిర్వహించారు. పత్తి కొనుగోలు కేంద్రాల వద్ద కాంటాల పనితీరును పరిశీలించారు. నిర్ణీత బరువు కంటే తక్కువ బరువు నమోదైన డిజిటల్ ఎలక్ట్రానిక్ కాంటాను స్వాధీనం స్వాధీనం చేసుకొని దుకాణదారుడుపై కేసును నమోదు చేశారు. అక్రమాలకు పాల్పడేవారిపై కఠిన చర్యలు తీసుకుంటామని వనపర్తి జిల్లా తూనికలు కొలతల శాఖ అధికారి సత్యనారాయణ హెచ్చరించారు.

# కేంద్ర ప్రాయోజిత పథకాలను పకడ్బందీగా అమలు చేయాలి





**-ఖమ్మం పార్లమెంట్ సభ్యులు రామ సహాయం రఘురాం రెడ్డి**

**-పాఠశాల హెడ్ మాస్టర్ పై విచారణ చేపట్టి నివేదిక సమర్పించాలి**

**-ఆసుపత్రి నిర్మాణం పనులు సకాలంలో పూర్తి చేయని కాంట్రాక్టర్ల పై ఉన్నతాధికారులకు నివేదిక సమర్పించాలి**

**-ఖమ్మం జిల్లా అభివృద్ధి,సమన్వయ,పర్యవేక్షణ కమిటీ సమావేశం నిర్వహణ**

తరంగాలు/ఖమ్మం జిల్లా బ్యూరో ఖమ్మం :

జిల్లాలోని ప్రజలకు కేంద్ర ప్రాయోజిత పథకాల లబ్ధి పొందేలా అధికారులు పని చేయాలని ఖమ్మం పార్లమెంట్ సభ్యులు రామసహాయం రఘురాం రెడ్డి అన్నారు.మంగళవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఖమ్మం పార్లమెంట్ సభ్యులు రామసహాయం రఘురాం రెడ్డి అధ్యక్షతన నిర్వహించిన జిల్లా అభివృద్ధి సమన్వయ,పర్యవేక్షణ కమిటీ (దిశ) సమావేశంలో జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్, పోలీస్ కమిషనర్ సునీల్ దత్,అదనపు కలెక్టర్ డా.పి.శ్రీజ, ఎమ్మెల్యేలు మట్టా రాగమయి, రాందాస్ నాయక్ లతో కలిసి నిర్వహించారు.దిశ సమావేశంలో ప్రస్తుతం వారి శాఖల పరిధిలో అమలు చేస్తున్న కేంద్ర ప్రభుత్వ కార్యక్రమాలు, రాబోయే 3 నెలల కాలంలో నిర్దేశించుకున్న లక్ష్యాలు,తదితర అంశాలపై జిల్లా సంక్షేమ అధికారి, జీఎం పరిశ్రమలు, జిల్లా పౌర సరఫరాల శాఖ అధికారి,జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి,ఈఈ హౌసింగ్,జిల్లా విద్యాశాఖ అధికారి, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి,ఖమ్మం మున్సిపల్ కమిషనర్, జాతీయ రహదారులు, విద్యుత్ శాఖ,వ్యవసాయ శాఖ అధికారులు నివేదికలు వివరించారు. ఈ సందర్భంగా పార్లమెంట్ సభ్యులు రామ సహాయం రఘురాం రెడ్డి మాట్లాడుతూ, బ్యాటరీ ఆధారిత వాహనాలను అవసరం, అర్హత ఉన్న దివ్యాంగులకు అందించేందుకు కేంద్ర అధికారులను ఫాలో అప్ చేస్తూ క్యాంపు నిర్వహణ కోసం కృషి చేయాలని,జిల్లా వ్యాప్తంగా అవసరమైన బ్యాటరీ ట్రై సైకిళ్లు నివేదిక తయారు చేయాలని అధికారులకు సూచించారు. పరిశ్రమల ప్రోత్సాహానికి తీసుకోవాల్సిన చర్యలు మొదలగు అంశాలపై గణాంకాలతో పక్కా నివేదిక తయారు చేయాలని అన్నారు. జిల్లాలో పత్తి పంట అధికంగా పండుతూ జిన్నింగ్ మిల్లులు లేని క్లస్టర్లను గుర్తించాలని,అక్కడ సిసిఐ ద్వారా జిన్నింగ్ మిల్లుల ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని ఎంపి అధికారులకు సూచించారు. సత్తుపల్లి ఎమ్మెల్యే ఫిర్యాదు ప్రకారం సంబంధిత పాఠశాల హెడ్మాస్టర్ పై వేరే మండలాలకు చెందిన అధికారులతో విచారణ నిర్వహించి ఆ నివేదికను నేరుగా జిల్లా కలెక్టర్,ఎంపీకి అందజేయాలని, విధుల పట్ల నిర్లక్ష్యం, అవినీతికి పాల్పడే సిబ్బంది,అధికారులను ఉపేక్షించేది లేదని ఎంపీ తెలిపారు. సత్తుపల్లిలో మంజూరైన ఆసుపత్రులలో సకాలంలో పూర్తి చేయని కాంట్రాక్టర్లపై ఉన్నతాధికారులకు కలెక్టర్ ద్వారా నివేదిక సమర్పించాలని ఎంపీ సూచించారు.జిల్లాలో మంజూరైన జాతీయ రహదారుల నిర్మాణ పనులు సకాలంలో పూర్తి చేయాలని అన్నారు.జాతీయ రహదారుల నిర్మాణానికి పెండింగ్ భూ సేకరణ పూర్తి చేసి జాతీయ రహదారుల అథారిటీకి అప్పగించాలని అన్నారు.జిల్లాలో చేపట్టే రోడ్డు మరమ్మత్తు పనులు నాణ్యతతో పకడ్బందీగా చేపట్టాలని ఎంపీ సూచించారు.అటవీ ప్రాంతం నుంచి వచ్చే ఇసుకను సొంత అవసరాలకు ప్రజలు వాడుకునేందుకు గల అవకాశాలను పరిశీలించి అనుమతించాలని ఎంపీ అధికారులను కోరారు. యాసంగి నుంచి పంట బీమా పథకాన్ని రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తుందని తెలిపారు. రైతుల తరఫున భీమా ప్రీమియం ప్రభుత్వమే చెల్లిస్తుందని అన్నారు.కేంద్ర ప్రభుత్వ పథకాలపై ప్రజా ప్రతినిధులకు అవగాహన కల్పించాలని, దీనికోసం ప్రత్యేకంగా ఒక కార్యక్రమాన్ని ఏర్పాటు చేయాలని ఎంపీ జిల్లా కలెక్టర్ కు సూచించారు.సమావేశంలో జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ, జిల్లాలో నూతనంగా అవసరం ఉన్న అంగన్వాడి భవనాలు, మరమ్మత్తులకు గురైన భవనాల మొదలగు వివరాలను పార్లమెంట్ సభ్యులకు అందించాలని అన్నారు. సుగమ్య భారత్ అభియాన్ క్రింద దివ్యాంగుల కోసం ప్రజా సంచార ప్రదేశాలలో ప్రభుత్వం కల్పించిన ఇన్ ఫ్రా వివరాలను ఆడిట్ చేయాలని అన్నారు.జిల్లాలోని అంగన్వాడీ కేంద్రాలకు సరఫరా అవుతున్న కోడిగుడ్లు, పాలు, ఇతర పోషకాహారం వినియోగం నాణ్యతను పరిశీలిస్తూ నివేదిక అందజేయాలని కలెక్టర్ సంబంధిత అధికారిని ఆదేశించారు.జిల్లాలో 5 మండలాలు,మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో పైలెట్ ప్రాజెక్టు క్రింద చిన్నారి కార్యక్రమం ప్రభుత్వ, ప్రైవేట్ విద్యా సంస్థలలో పిల్లల హెల్ప్ లైన్,డ్రగ్స్ వినియోగం,బాల్య వివాహాల నివారణ మొదలగు అంశాలపై అవగాహన కార్యక్రమం చేపట్టామని అన్నారు.లజిల్లాలో పండే పంటల ఆధారంగా ఏర్పాటు చేయడానికి అవకాశం గల పరిశ్రమల స్టడీ నిర్వహించామని అన్నారు.ఎథనాల్ ఫ్యాక్టరీ,పామ్ ఆయిల్ ఫ్యాక్టరీ,రైస్ మిల్లర్ల క్లస్టర్లు, పౌల్ట్రీ,కారం తయారీ కేంద్రం, మొదలగు పరిశ్రమల ఏర్పాటుకు మన జిల్లాలో మంచి అవకాశాలు ఉన్నాయని తెలిపారు.జిల్లాలో ప్రధానమంత్రి ఉపాధి కల్పన పథకం,ముద్రా రుణాలు, పిఎంఎఫ్ఎంఈ, ముద్రా రుణాలు మొదలగు అంశాలపై ప్రచారం కల్పిస్తూ,అవసరం ఉన్న ప్రతి ఒక్కరూ దరఖాస్తు చేసేలా చూడాలని,రుణాలు పొందేందుకు ఏ దరఖాస్తులు సమర్పించాలి,మొదలగు వివరాలను ఆసక్తి గల వారికి తెలియజేయాలని అన్నారు.జిల్లాలోని విద్యాసంస్థలకు సరఫరా చేసే బియ్యం నాణ్యతను ఎప్పటికప్పుడు పరిశీలించాలని అధికారులకు సూచించారు.అక్రమ బియ్యం తరలింపు నివారణకు తీసుకుంటున్న చర్యలు మరింత ఎన్ ఫోర్స్ మెంట్ ఉండాలని అన్నారు.ప్రస్తుతం సన్న రకం ధాన్యం 500 రూపాయలు క్వింటాల్ బోనస్ అందిస్తున్న నేపథ్యంలో మరింత అప్రమత్తంగా ఉండాలని కలెక్టర్ తెలిపారు. సన్న రకం బోనస్ లో అవకతవకలను అరికట్టేందుకు ధాన్యం నాణ్యతతో పాటు సన్న రకం ధాన్యం రైతు ఆ గ్రామంలో పండించారని,ఇంత దిగుమతి వచ్చిందని వ్యవసాయ విస్తరణ అధికారులు ధృవీకరించాలని కలెక్టర్ తెలిపారు.జిల్లా కేంద్రంతో పాటు నియోజకవర్గ కేంద్రాలలో కూడా సదరం క్యాంప్ నిర్వహణకు ప్రణాళికలు సిద్ధం చేశామని కలెక్టర్ తెలిపారు. జిల్లాలో మొత్తం లక్షా 50 వేల పైగా వివిధ రకాల పెన్షన్లు అందుతున్నాయని,మరో 15 వేల వరకు పెన్షన్లు జారీ చేయాల్సి ఉంటుందని,ఇందులో డయాలసిస్ పేషెంట్లు కూడా ఉన్నారని,ప్రభుత్వం నుంచి నూతన పెన్షన్ మంజూరు కొరకు ఆదేశాలు వచ్చిన వెంటనే నూతన పెన్షన్ మంజూరుకు చర్యలు తీసుకుంటామని కలెక్టర్ తెలిపారు.ఇంటి స్థలం లేని నిరుపేదలకు ఇందిరమ్మ ఇండ్లు నిర్మించేందుకు అనువైన స్థలాలను ఎంపిక చేస్తున్నామని, జిల్లా వ్యాప్తంగా ఇండ్లు లేని ప్రజలు ఎంతమంది ఉన్నారు,అందులో నిరుపేదలు ఎంతమంది మొదలగు ప్రాథమిక సర్వే నిర్వహించామని కలెక్టర్ వివరించారు. జిల్లాలో లబ్ధిదారులకు పంపిణీ చేసిన డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల అప్రోచ్ రోడ్, ఇతర మౌళిక వసతుల కల్పనకు చర్యలు తీసుకుంటామని అన్నారు. నూతన డీఎస్సీతో మన జిల్లాలో 500 మంది ప్రభుత్వ ఉపాధ్యాయులు వచ్చారని అన్నారు. ఉపాధ్యాయుల కొరత లేనందున పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్య పెంచే దిశగా పటిష్ట చర్యలు తీసుకుంటున్నామని అన్నారు. అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీల ద్వారా పాఠశాలలో కనీస మౌళిక వస్తువులు కల్పించామని అన్నారు. పాఠశాల నిర్వహణ కోసం ప్రత్యేకంగా నిధులు మంజూరు చేస్తున్నామని అన్నారు.ప్రోటోకాల్ ఉల్లంఘనలను ఎట్టి పరిస్థితులలో ఉపేక్షించడానికి వీలు లేదని,సంబంధిత అధికారులపై వెంటనే చర్యలు తీసుకొని నివేదికను సత్తుపల్లి ఎమ్మెల్యేకు అందజేయాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. సమావేశంలో సత్తుపల్లి ఎమ్మెల్యే మట్టా రాగమయి మాట్లాడుతూ అంగన్వాడీ కేంద్రాలకు సరఫరా చేసే కోడిగుడ్ల నాణ్యతను తనిఖీ చేయాలని అన్నారు. అంగన్వాడీ కేంద్రాల నుంచి పాలు, ఆయిల్ దుర్వినియోగం అవుతున్నాయని అధికారులు దృష్టి సారించాలని ఎమ్మెల్యే సూచించారు.చిన్న,సూక్ష్మ పరిశ్రమల ఏర్పాటుకు కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు అందేంచే సబ్సిడీలు, రుణాలు మొదలగు అంశాలపై విస్తృత ప్రచారం నిర్వహించాలని అన్నారు. పిఎంఎఫ్ఎంఈ ద్వారా గిరిజనులను పారిశ్రామికవేత్త తీర్చిదిద్దేందుకు ప్రభుత్వం అందిస్తున్న అవకాశం గురించి తెలియజేస్తూ ఆసక్తి గలవారు అంది పుచ్చుకునేలా చూడాలని అన్నారు. మిల్లుల దగ్గర ధాన్యం నాణ్యతపై ఎటువంటి కొర్రీలు జరగకుండా చూడాలని,రైతులకు ఎటువంటి కోతలు విధించడానికి వీలు లేదని,కొనుగోలు కేంద్రాల వద్ద నాణ్యతను పరిశీలించి కొనుగోలు చేయాలని ఎమ్మెల్యే సూచించారు.సదరం సర్టిఫికెట్ల జారీ కోసం ఖమ్మం జిల్లా కేంద్రానికి రావాల్సి ఉందని,ఇది దివ్యాంగులకు చాలా ఇబ్బందిగా ఉందని, నియోజకవర్గం హెడ్ క్వార్టర్ లో కూడా నిర్వహించాలని ఎమ్మెల్యే తెలిపారు.డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల వద్ద మౌళిక వసతుల కల్పన చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు.విధుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న హెడ్ మాస్టర్ కు అనుకూలంగా రిపోర్ట్ తయారు చేసి,సస్పెన్షన్ కు గురైన హెడ్మాస్టర్ ను అదే పాఠశాలలో ఎలా పోస్టింగ్ ఇచ్చారని, ఫిర్యాదు చేసిన తన అభిప్రాయం అడగకుండా విచారణ రిపోర్టు ఎలా రూపొందించారని అన్నారు.అదే హెడ్ మాస్టర్ నేడు పిల్లలతో సొంత పనులు చేయిస్తున్నారని,పెద్ద ఎత్తున అవినీతికి పాల్పడుతున్నట్లు అన్నారు.సత్తుపల్లిలో మంజూరు చేసిన ఆసుపత్రి నిర్మాణ పనులు ఎప్పుడు పూర్తవుతాయి మొదలగు వివరాలను ఆరా తీశారు.పనులు పూర్తి చేయడంలో ఆలస్యంచేస్తున్న కాంట్రాక్టర్ కు నర్సింగ్ కళాశాల నిర్మాణ పనులు ఎలా అప్పగించారని, సింగల్ టెండర్ ఎలా అనుమతి ఇస్తున్నారని ఎమ్మెల్యే అధికారులను ప్రశ్నించారు. రోడ్డు మరమ్మత్తు పనులు త్వరగా పూర్తి చేయాలని ప్రమాదాలు ఎక్కువ అవుతున్నాయని అన్నారు. సత్తుపల్లి నుంచి కొవ్వూరు దారి మధ్యలో రైల్వే లైన్ దగ్గర ఆర్.ఓ.బి లేదా అండర్ బ్రిడ్జి మంజూరు చేయాలని కోరారు.సమావేశంలో వైరా ఎమ్మెల్యే రాందాస్ నాయక్ మాట్లాడుతూ వైరా బ్రిడ్జి మరమ్మత్తు పనులు యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయాలని, అక్కడ ప్రమాదాలు అధికంగా జరుగుతున్నాయని, ఇది అత్యంత ప్రాధాన్యతగా భావించి పనులు పూర్తి చేయాలని ఎమ్మెల్యే కోరారు.గత 10 సంవత్సరాల కాలంలో పేదలకు ఇండ్లు మంజూరు కాలేదని, రాబోయే రోజుల్లో పెద్ద ఎత్తున ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేస్తున్నామని అన్నారు.ఇసుక తరలింపు అవకాశం కల్పించాలని అన్నారు.స్టీల్ ప్లాంట్ రైల్వే లైన్, ఖమ్మం ఇల్లందు దారిలో రైల్వే లైన్ ఉందని,ఇక్కడ ఆర్.ఓ.బి. లేదా అండర్ బ్రిడ్జి మంజూరు చేయాలని ఎమ్మెల్యే కోరారు. గ్రామాల్లో గతంలో వేసిన విద్యుత్ స్తంభాలు మాత్రమే ఉన్నాయని,నూతన విద్యుత్ స్తంభాలు అవసరమున్న చోట వేయాలని ఎమ్మెల్యే అధికారులను సూచించారు. ఈ సమావేశంలో మునిసిపల్ కమీషనర్ అభిషేక్ అగస్త్య,శిక్షణ సహాయ కలెక్టర్ మృణాల్ శ్రేష్ఠ, డి.ఎఫ్.ఓ. సిద్దార్థ విక్రమ్ సింగ్, జెడ్పి సిఇఓ దీక్షా రైనా,డిఆర్డీవో సన్యాసయ్య, వివిధ శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రజలు సురక్షిత,ఆనంద దీపావళి జరుపుకునేలా పటిష్ట చర్యలు చేపట్టాలి

**-స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డా.పి.శ్రీజదీపావళి టపాసుల షాపుల ఏర్పాట్లు,జాగ్రత్తలపై అధికారులతో సమీక్షించిన అదనపు కలెక్టర్**

**తరంగాలు/ఖమ్మం జిల్లా బ్యూరో ఖమ్మం :** జిల్లా ప్రజలు సురక్షిత, ఆనందమయ దీపావళి జరుపుకునేలా అధికారులు పటిష్ట చర్యలు తీసుకోవాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డా.పి.శ్రీజ అన్నారు.మంగళవారం అదనపు కలెక్టర్, కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో అధికారులతో దీపావళి టపాసుల షాపుల ఏర్పాట్లు,చేపట్టాల్సిన జాగ్రత్తలపై సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ,ఈ నెల 31న జరుపుకునే దీపావళీ పండుగకు అన్ని ఏర్పాట్లు త్వరితగతిన పూర్తిచేయాలని అన్నారు. పోలీస్, మునిసిపల్,రెవిన్యూ, పంచాయతీ తదితర శాఖలన్ని సమన్వయంతో పనిచేసి,ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా అన్ని జాగ్రత్తలు చేపట్టాలన్నారు.స్థానిక ఎస్ఆర్&బిజీఎన్ఆర్ కళాశాల మైదానంలో టపాసుల షాపుల ఏర్పాటుకు చర్యలు చేపట్టాలన్నారు. షాపుల ఏర్పాటు అనుమతుల మంజూరు లో నిబంధనలు ఖచ్చితంగా పాటించాలన్నారు. అగ్నిమాపక శాఖ ఎన్ఓసి, మునిసిపల్, గ్రామ పంచాయతీ అనుమతులు ఉండాలన్నారు.షాపులు ప్రేలుడు రహిత సామాగ్రితో తయారయి ఉండాలన్నారు.షాపు షాపుకు కనీసం 3 మీటర్ల దూరం పాటించాలన్నారు.ఎదురెదురుగా షాపుల ఏర్పాటు వుండరాదన్నారు. ఒక క్లస్టర్ లో 50 షాపులకు మించి ఉండకుండా చూడాలన్నారు. నిషేధిత టపాసులు అమ్మకుండా నిఘా పెట్టాలన్నారు.మైదానంలో పారిశుధ్య చర్యలు చేపట్టాలన్నారు.ముందస్తు జాగ్రత్తల్లో భాగంగా ఇసుక,వాటర్ ట్యాంకర్లు,ఫైర్ ఇంజన్ల ను అందుబాటులో ఉంచాలన్నారు.విద్యుత్ పనుల్లో లూజ్ వైర్లు,అతుకుల వైర్లు లేకుండా చూడాలని,అన్ని ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని అదనపు కలెక్టర్ తెలిపారు.



హెల్త్ సూపర్వైజర్,ఏఎన్ఎం లతో వైద్య శిబిరం ఏర్పాటుచేసి,డ్రెస్సింగ్ కిట్స్ అందుబాటులో ఉంచాలని,దీపావళి పండుగ రోజు,స్పెషలిస్ట్ డాక్టర్లు ప్రభుత్వ ఆసుపత్రిలో 24 గంటలు అందుబాటులో ఉండేలా చూడాలన్నారు. ప్రజలు ప్రమాదాలు, ఫిర్యాదులకు టోల్ ఫ్రీ నెం. 1077 కు కాల్ చేస్తే, అధికారులు స్పందించి,వెంటనే చర్యలు చేపడతారని అదనపు కలెక్టర్ తెలిపారు.ఈ సమావేశంలో జిల్లా రెవెన్యూ అధికారిణి ఎం. రాజేశ్వరి, ఎస్బి ఏసీపీ సాంబరాజు,జిల్లా అగ్నిమాపక అధికారి బి. అజయ్ కుమార్, ఎస్ఆర్& బిజీఎన్ఆర్ కళాశాల ప్రిన్సిపాల్ ప్రొ. జకీరుల్లా, జిల్లా వైద్య,ఆరోగ్య అధికారి డా. వి. సుబ్బారావు,కల్లూరు ఆర్డీవో ఎల్.రాజేందర్, ఖమ్మం నగర పాలక సంస్థ సహాయ కమీషనర్ షఫీఉల్లా, మధిర,వైరా మునిసిపల్ కమిషనర్లు సంపత్ కుమార్, వేణు,అధికారులు,తదితరులు పాల్గొన్నారు.

## బాధితుని కుటుంబానికి సీఎంఆర్ఎఫ్ -ఎల్ ఓ సి 2,17,200 అందించిన ఎమ్మెల్యే శ్రీరాం తాతయ్య



**తరంగాలు/ఆంధ్ర ప్రదేశ్ స్టేట్ బ్యూరో ఎన్టీఆర్ జిల్లా :** వత్సవాయి మండలం, వత్సవాయి గ్రామానికి చెందిన బిట్ర నాగమణి మోకాల్లు ఆపరేషన్ కారణంగా విజయవాడ లో సన్రైజ్ హాస్పిటల్ లో చికిత్స పొందుతున్నారు. కడుపేద వారు కావడంతో వారికి వైద్యం చేయించే స్తోమత లేకపోవడంతో వారి కుటుంబ సభ్యులు ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ తాతయ్య సహాయం చేయాలని కోరగా ఎమ్మెల్యే ముఖ్య మంత్రి కి సిఫారసు లెటర్ చేసి వారిని దగ్గరుండి తీసుకొని వెళ్లి ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి 2,17,200 ముందస్తుగా ఎల్ఓసి ని మంజూరు చేయించడం జరిగింది.ఈరోజు ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ తాతయ్య బాధిత కుటుంబసభ్యులకు అందజేశారు.ఈ సందర్భంగా ముఖ్యమంత్రి సహాయ నిధి రావడానికి కృషి చేసిన ఎమ్మెల్యే శ్రీరాం తాతయ్య లబ్ధిదారులు కృతజ్ఞతలు తెలిపారు.

## కేయూ ఉపకులపతిని కలిసిన ఉద్యోగ సంఘాల జాక్



**తరంగాలు /హన్మకొండ ప్రతినిధి** కాకతీయ విశ్వవిద్యాలయం ఉపకులపతి ఆచార్య కర్నాటి ప్రతాప్ రెడ్డిని విశ్వవిద్యాలయ బోధనేతర కాంట్రాక్ట్ ఉద్యోగ సంఘాల జాక్ నాయకులు కలిసి శుభాకాంక్షలు తెలిపారు. మంగళవారం విశ్వవిద్యాలయంలోని పరిపాలన భవనంలో ఉపకులపతిని మర్యాద పూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించి పుష్పగుచ్ఛం అందించి శుభాకాంక్షలు తెలిపారు.కాంట్రాక్ట్ ఉద్యోగులను క్రమబద్ధీకరించాలని ఉపకులపతిని కోరగా త్వరలో సంఘ నాయకులతో సమావేశమై ఎదుర్కొంటున్న సమస్యలు తెలుసుకుని పరిష్కరించే విధంగా ప్రయత్నిస్తానని ఉపకులపతి హామీ ఇచ్చినట్లు సంఘ నాయకులు తెలిపారు. విశ్వవిద్యాలయ అభివృద్ధిలో అందరు మమేకం కావాలని కోరినట్లు తెలిపారు.ఉపకులపతిని కలిసిన వారిలో జాక్ నాయకులు డాక్టర్ పొడిచెట్టి విష్ణువర్ధన్,రాయికంటి సురేష్ కుమార్,నాగుల శివప్రసాద్, సంగాల రాజమౌళి,డాక్టర్ అకునూరి సుదయ్య,కొడవటిగంటి దయాకర్,సంగాల సుధాకర్,సల్ల చేరాలు,బొచ్చు గోపి,మొహమ్మద్ గౌస్ తదితరులు పాల్గొన్నారు.

## మాదిగల ధర్మ యుద్ధ మహాసభను విజయవంతం చేయండి..

**-ఏకు శంకర్ మాదిగ ఎమ్మార్పీఎస్ రాష్ట్ర కార్యదర్శి**



**తరంగాలు/ పరకాల** హనుమకొండ జిల్లా పరకాల మండలం కామరెడ్డి పల్లి గ్రామంలో ఎమ్మార్పీఎస్ గ్రామ శాఖ అధ్యక్షుడు తిక్క శీను మాదిగ ఆధ్వర్యంలో ఏకు శంకర్ మాదిగ ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి అసెంబ్లీ సాక్షిగా దేశంలోనే మొదటిసారి తానే వర్గీకరణ చేస్తానని అవసరమైతే గతంలో ఇచ్చిన ఉద్యోగ నోటిఫికేషన్ లకు ప్రత్యేకంగా ఆర్డినెన్స్ ను తీసుకువచ్చి మాదిగలకు న్యాయం చేస్తానని చెప్పి రెండు నెలలు గడుస్తున్న చేయకపోగా కమిటీలు కమిషన్ల పేర్లతో కాలయాపన చేస్తూ మాదిగలను నమ్మించి మోసం చేయడం గ్రూప్-1 గ్రూప్-2 తో పాటు డిసెంబర్ నాటికి లక్ష ఉద్యోగాలు భర్తీ చేస్తానని చెబుతున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వర్గీకరణ లేకుండానే వాటిని పూర్తిచేసే పనిలో ఉన్నారని మాదిగల ను మోసం చేస్తున్న రేవంత్ రెడ్డి ప్రభుత్వాన్ని ఖండిస్తూ మహాజన నేత మంద కృష్ణ మాదిగ తెలంగాణలో ఉన్న ఉమ్మడి జిల్లాల్లో పర్యటనలో భాగంగా ఈ నెల 26 న ఉమ్మడి వరంగల్ జిల్లా ధర్మ యుద్ధ మహాసభను జిల్లా లోని ప్రతి ఒక్క మాదిగ విద్యార్థి మరియు నిరుద్యోగులు అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో కామిరెడ్డిపల్లి మాజీ సర్పంచ్ బోర్ర రాజయ్య మాదిగ, కుల పెద్దమనిషి శ్రీపతి ఐలయ్య, మాజీ వార్డ్ మెంబర్ జేరిపోతుల రాజు, తిక్క భద్రయ్య, నాగయ్య, దిలీప్, రఘుపతి, యశ్వంత్, వినయ్, రాకేష్, మాదిగలు కామరెడ్డి పల్లి గ్రామ మాదిగ రక్త బంధువులు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# 29 జీవో కి వ్యతిరేకంగా బిసి పొలిటికల్ జాక్ ఆందోళన

**-అంబేద్కర్ విగ్రహం వద్ద నల్ల బ్యాడ్జీలతో ప్రభుత్వ వ్యతిరేక నినాదాలతో నిరసన**



**తరంగాలు /హన్మకొండ ప్రతినిధి** జీవో 29 ని వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ అంబేద్కర్ విగ్రహం దగ్గర నిరసన కార్యక్రమం నిర్వహించిన బీసీ ఇంటలెక్చువల్ ఫోరం,తెలంగాణ జిల్లాల పూలే యువజన సంఘం,ఆల్ ఇండియా ఓబిసి జాక్ ఇటీవల గ్రూప్ వన్ పరీక్షల నిర్వహిస్తున్నటువంటి రాష్ట్ర ప్రభుత్వం జీవో 55కు బదులుగా జీవో 29 ని తీసుకురావడానికి బీసీ ఎస్సీ ఎస్టీ విద్యార్థులు తీవ్రంగా ఖండించారు దీన్ని వ్యతిరేకిస్తూ గ్రూప్ వన్ అభ్యర్థులు నిరసన కార్యక్రమాలు నిర్వహించారు వారికి మద్దతుగా బీసీ ఇంటలెక్చువల్స్,పూలే యువజన సంఘం నాయకులు ఈ కార్యక్రమం నిర్వహించారు.వాస్తవంగా మెయిన్స్ ప్రిలిమ్స్ రెండు విభాగాల్లోనూ మెరిట్ పద్ధతులను ఉపయోగించే విధానంలో రోటరీ విధానాన్ని అన్యాయంగా రాజ్యాంగ విరుద్ధంగా జీవో 29 ద్వారా కేవలం అగ్రవర్ణాలకు లాభం చేకూర్చే విధంగా ఈ జీవో ఉందని బీసీ ఎస్సీ ఎస్టీ నాయకులు చెప్పడం జరిగింది 1:50 రేషియో ప్రకారం రిజర్వేషన్ల తర్వాత ఓపెన్ క్యాటగిరిలో రావలసినటువంటి మెరిట్లను కూడా జిల్లా ముందే నింపడం వల్ల అగ్రవర్ణాల విద్యార్థులకు లాభం చేకూర్చే విధంగా ఉందని ఈ పద్ధతి ద్వారా 560 పోస్టులకు గాను 210 పోస్టులు కేవలం అగ్రవర్ణాలకు మాత్రమే కేటాయించబడినట్టు ఉందని ప్రభుత్వం అవలంబిస్తున్న తీరుకు వ్యతిరేకంగా ఈ నిరసన కార్యక్రమాన్ని నిర్వహించారు.వెంటనే జీవో 29 రద్దుచేసి జీవో 55 ని అమలు చేసి మరోసారి పరీక్షలు నిర్వహించాలని నిరసన కార్యక్రమాల ద్వారా లాఠీ దెబ్బలు తిన్న బీసీ ఎస్సీ ఎస్టీ నాయకులు విద్యార్థులు పరీక్షలకు హాజరు కాలేకపోయారని ప్రతి ఒక్క విషయాన్ని మానవతా కోణంలో ఆలోచించి సుప్రీంకోర్టు,రాష్ట్ర ప్రభుత్వం మరోసారి పరీక్ష నిర్వహించాలని డిమాండ్ చేశారు.

**బీసీ పొలిటికల్ జాక్ చైర్మన్ సుందర్ రాజ్ యాదవ్ మాట్లాడుతూ...** జీవో 29 ను ప్రభుత్వం దురుద్దేశపూర్వకంగా తీసుకువచ్చిందని,బీసీ,ఎస్సీ, ఎస్టీ ఇతర అభ్యర్థులకు లబ్ధి చేకూర్చేందుకు ప్రభుత్వం బ్యాక్ డోర్ తో తలుపులు తెరిచిందన్నారు.ప్రభుత్వం బీసీ, ఎస్సీ,ఎస్టీ మైనార్టీలకు జీవో 29 తో మరణ శాసనం లికిస్తోందని,తెలంగాణ ఉద్యమానికి వరంగల్ ఎలా కేంద్రమైందో అదే తరహాలో ఇక్కడి నుంచి మరో బీసీ ఉద్యమం ఉద్భవిస్తుందన్నారు.ప్రభుత్వ విధానాలు ఇలాగే ఉంటే వేలాదిమంది బీసీలు ప్రభుత్వంపై దండెత్తాల్సిన అవసరం వస్తుందని,కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రావడానికి ముందు ఇచ్చిన హామీలను నెరవేర్చాలని డిమాండ్ చేస్తున్నాం,కామారెడ్డి డిక్లరేషన్ తో సహా బీసీ, ఎస్సీ,ఎస్టీ మైనార్టీ అభ్యర్థుల నియామకాల్లో ప్రభుత్వం సింహభాగం కేటాయించాలన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ కూడా చైర్మన్ సుందర్ రాజ్ యాదవ్,పూలే యువజన సంఘం రాష్ట్ర కన్వీనర్ తాడిశెట్టి క్రాంతి కుమార్ ఆల్ ఇండియా ఓబీసీ జాక్ చైర్మన్ సాయిని నరేందర్ బీసీ నాయకులు పులి రజనీకాంత్,ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ కాళీ ప్రసాద్,డాక్టర్ లక్ష్మీప్రసాద్, ప్రొఫెసర్ గడ్డం భాస్కర్,వేణుమాధవ్,విద్యార్థి నాయకులు వీరస్వామి తదితరులు పాల్గొన్నారు.

# రూ.1కోటి 80లక్షల పటాకులు సీజ్

**-టాస్క్ ఫోర్స్ దాడుల్లో బయటపడుతున్న పటాకుల అక్రమ డంప్,అమ్మకాలు...**



దీపావళి పండుగ సమీపిస్తున్న వేళ వరంగల్ జిల్లాలో పటాకుల అక్రమ దందా జోరుగా నడుస్తోంది.పండగ సీజన్ ను దృష్టిలో పెట్టుకుని ముందస్తుగానే భారీగా తెచ్చి గోదాముల్లో నింపేస్తున్నారు. అనుమతులతో పాటు కనీస భద్రతా చర్యలు కూడా తీసుకోకుండానే నిల్వ చేస్తున్నారు అనే పక్క సమాచారంతో వరంగల్ టాస్క్ ఫోర్స్ తనిఖీల్లో పెద్ద ఎత్తున ఫైర్ డంపులు బయటపడ్డాయి. వరంగల్ కమిషనర్ అంబర్ కిశోర్ ఝా , ఐపీఎస్ ఆదేశాల మేరకు, టాస్క్ ఫోర్స్ ఎ సి పి, ఎ. మధుసూదన్ ఆధ్వర్యంలో టాస్క్ ఫోర్స్ పోలీస్ లు మరియు మట్టెవాడ, ఇంతేజారగంజ్ పోలీసులు నమ్మదగిని సమాచారం మేరకు వరంగల్ పరిధిలో, ఓల్డ్ బీట్ బజార్ లోని 1.వజినేపల్లి రమేష్, బ్రదర్స్ షాప్ మరియు 2. శ్రీ సాయి ఫైర్క్రాకర్స్ నందు తనిఖీ చేయగా సుమారు 1 కోటి 80 లక్షల రూపాయల విలువ గల ఫైర్క్రాకర్స్ (బాణాసంచా) పర్మిషన్ తీసుకోకుండానే అమ్మడానికి అక్రమంగా నిల్వ ఉంచినట్లు గుర్తించారు. విచారణ లో భాగంగా పండగల సీజన్వస్తుండగా.. వరంగల్ తో పాటు చుట్టుపక్కల ప్రాంతాలకు చెందిన కొందరు వ్యాపారులు వివిధ ప్రాంతాల నుంచి భారీగా పటాకులు తెప్పిస్తూ.. ఎలాంటి పర్మిషన్లేకుండానే డంప్ చేస్తున్నారు.

**-బాణాసంచా విక్రయ కేంద్రాల అనుమతికై దరఖాస్తు చేసుకోండి**

**వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిశోర్ ఝా ,** తాత్కాలిక బాణాసంచా విక్రయాలకు అనుమతి కోసం ఆసక్తి కల్గిన వ్యక్తులు,సంస్థలు దరఖాస్తు చేసుకోవాలి. దరఖాస్తు చేసుకునే వారు దరఖాస్తు ఫారంతో తప్పనిసరిగా అగ్నిమాపక విభాగం అధికారులు జారీచేసిన ఎన్. ఓ. సి తో పాటు, ప్రవైయిటు స్థలాల్లో ఏర్పాటు చేస్తున్నట్లు అయితే స్థల యజమాని అనుమతి పత్రం, అలాగే ప్రభుత్వ స్థలాల్లో అయితే సంబందిత ప్రభుత్వ అధికారుల అనుమతి పత్రం, పక్క నిర్మాణాల్లో ఏర్పాటు చేసుతున్నట్లు అయితే పక్కవారి అనుమతితో పాటు పక్క భవన బ్లూ ప్రింట్ తో పాటు స్టేట్ బ్యాంక్ అఫ్ ఇండియా, ఆధాలత్ శాఖలో



ఎనిమిది వందల రూపాయలు ప్రభుత్వ ఖజానాకు జామచేసినట్లుగా బ్యాంక్ చాలన్ తో దరఖాస్తుదారులు దరఖాస్తు చేసుకోవాలని పోలీస్ కమిషనర్ తెలిపారు. వచ్చిన దరఖాస్తులను పరిశీలించిన అనంతరం సంబంధిత అధికారులు బాణాసంచా అనుమతులు జారీ చేస్తారు. ఎవరైనా ఎలాంటి అనుమతులు లేకుండా బాణసంచా విక్రయిస్తే చట్టపరమైన చర్యలు తప్పవని పోలీస్ కమిషనర్ తెలిపారు.ప్రతిభ కనబరిచిన టాస్కఫోర్స్ ఏసిపి మధుసూదన్, ఇన్స్పెక్టర్ ఎల్. పవన్ కుమార్, ఆర్ఎస్సై శరత్ కుమార్, సిబ్బందిని వరంగల్ పోలీస్ కమిషనర్ అభినందించారు.

తరంగాలు
Tharangalu Daily News Paper

# గాజర్ల అశోక్'కు సముచిత స్థానం దక్కేనా..?

**-ఎదురు చూస్తున్న అభిమానులు, సన్నిహితులు..**
**-కార్పోరేషన్ పదవి, లేదా జిల్లా పార్టీ పగ్గాలు అందే అవకాశం..**
**-జయశంకర్ జిల్లా కాంగ్రెస్ లో జోరుగా చర్చ..**



తరంగాలు /హన్మకొండ ప్రతినిధి
కాంగ్రెస్ పార్టీలో 'గాజర్ల అశోక్'కు సముచిత స్థానం దక్కేనా.. అని ఆయన అభిమానులు, సన్నిహితులు ఎంతో ఆశతో ఎదురు చూస్తున్నారు.. దశాబ్దాల పాటు అజ్ఞాత జీవితం గడిపి పోలీసులకు లొంగిపోయి, స్వేచ్ఛా జీవితం గడుపుతున్న గాజర్ల అశోక్ అలియాస్ ఐతు మొట్టమొదటిసారిగా రాజకీయాలవైపు అడుగులు వేశాడు.. ఎన్నికల ముందు అప్పటి టీపీసీసీ అధ్యక్షుడు, ప్రస్తుత సీఎం రేవంత్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరాడు.. అప్పటి నుండి పార్టీలో క్రియాశీలకంగా వ్యవహరిస్తూ పార్టీ బలోపేతానికి విశేష కృషి చేశాడు.. ఆయన సేవలను గుర్తించి పార్టీ అధినేత టీపీసీసీ రాష్ట్ర అధికార ప్రతినిధిగా అశోక్ ను నియమించారు.. అసెంబ్లీ, ఆ తరువాత జరిగిన పార్లమెంట్ ఎన్నికల్లో పార్టీ అభ్యర్థుల గెలుపునకు అశోక్ విశేష కృషి చేసి, అందరి మన్ననలు పొందారు.. అయితే అసెంబ్లీ ఎన్నికల ఫలితాలతో మెజారిటీ స్థానాలను కైవసం చేసుకున్న కాంగ్రెస్ పార్టీ రాష్ట్రంలో అధికారాన్ని చేపట్టింది.. అప్పటి నుండి పార్టీకోసం విశేష కృషి చేసిన గాజర్ల అశోక్ కు ఏదైనా ముఖ్యమైన పదవి వస్తుందని ఆయన అభిమానులు, పార్టీ కార్యకర్తలు ఎదురుచూస్తున్నారు..

**– లికార్పోరేషన్ పదవి, లేదా జిల్లా పార్టీ పగ్గాలు అందే అవకాశం..**

జయశంకర్ భూపాలపల్లి జిల్లాకు చెందిన గాజర్ల అశోక్ అలియాస్ ఐతుకు ఏదైనా రాష్ట్ర కార్పోరేషన్ పదవి లేదా కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్ష పదవి ఇచ్చే అవకాశాలు ఉన్నట్లు ఆయన సన్నిహితుల ద్వారా తెలుస్తోంది. స్థానిక కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు అయిత ప్రకాష్ రెడ్డికి తెలంగాణ ట్రేడ్ కార్పోరేషన్ చైర్మన్ పదవి ఇవ్వడంతో ప్రస్తుతం జిల్లా అధ్యక్ష పదవి ఖాళీగానే ఉంది. పార్టీ కోసం విశేషంగా కృషి చేస్తున్న అశోక్ కు ఏదైనా కీలక పదవి ఇస్తే ఈ ప్రాంతంలో కాంగ్రెస్ పార్టీ మరింత బలోపేతం అయ్యే అవకాశాలు ఉండడంతో పార్టీలోని ముఖ్య నేతలు కూడా అశోక్ కు ఈ పదవి ఇప్పించాలని పావులు కదుపుతున్నట్లు తెలుస్తోంది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరిన అశోక్ పార్టీ బలోపేతానికి విశేష కృషి చేస్తూనే, మరో వైపు పార్టీ నిర్ణయాలకు కట్టుబడి ఉంటూ ముందుకు సాగుతున్నారు. ఈ నేపథ్యంలో ఆయన సేవలు పార్టీకి ఎంతో అత్యవసరం కాబట్టి కీలకమైన పదవి అప్పగించాలని పార్టీ అధిష్టానం కూడా -సుముఖంగా ఉన్నట్లు తెలుస్తోంది.

**విప్లవోద్యమం నుండి రాజకీయాల్లోకి....**

విప్లవోద్యంలో 25 ఏళ్ళు పనిచేసిన గాజర్ల అశోక్ అలియాస్ ఐతు గత అసెంబ్లీ ఎన్నికలకు ముందు కాంగ్రెస్ పార్టీలో చేరారు. రాహుల్ గాంధీ భారత్ జోడో యాత్ర స్ఫూర్తితో రేవంత్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ తీర్థం పుచ్చుకున్నారు. ఉదయపూర్ డిక్లరే షన్ ప్రకారం బీసీలకు ప్రతి జిల్లాకు ఒకటి చొప్పున టికెట్లు ఇస్తామని కాంగ్రెస్ పార్టీ అప్పట్లో ప్రకటించింది. ఈ తరుణంలోనే పరకాల నుంచి బలమైన బీసీ అభ్యర్థిగా మావోయిస్టు పార్టీ చర్చల ప్రతినిధి గణేష్ స్వయాన సోదరుడు అయిన గాజర్ల అశోక్ (ఐతు) పేరును పీసీసీ నుండి ఏఐసీసీ వరకు పరిశీలించింది. గాజర్ల అశోక్ ను పార్టీలోకి తీసుకురావడంలో కీలకపాత్ర పోషించిన భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు కూడా అశోక్ కు టికెట్ ఇస్తే ఉత్తర తెలంగాణ వ్యాప్తంగా ప్రభావం ఉంటుందని, కాంగ్రెస్ పార్టీకి కలిసి వస్తుందని రేవంత్ దృష్టికి అప్పట్లో తీసుకెళ్లారు. పరకాల నుంచి కాంగ్రెస్ టికెట్ కేటాయించాలని కోరారు. ఇదే సమయంలో అనూహ్యంగా నర్సంపేట మాజీ ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డికి పార్టీ టికెట్ ఇచ్చింది.

**– పార్టీ లిఅభ్యర్థుల గెలుపు కోసం కృషి..**

రేవూరి ప్రకాష్ రెడ్డికి పరకాల టికెట్ కేటాయించిన అధిష్టానం, అశోక్ ను కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధిగా నియమించింది. అసెంబ్లీ ఎన్నికల్లో పార్టీ అభ్యర్థుల గెలుపు బాధ్యతను అధిష్టానం అప్పగించగా, భూపాలపల్లి, ములుగు, పరకాలతో పాటు వీలైనన్ని ప్రాంతాల్లో తిరిగి పార్టీని ముందుకు నడిపించారు. పార్టీ ఆదేశాల మేరకు అశోక్ వివిధ నియోజకవర్గాల్లో విస్తృతంగా పర్యటించారు. అలాగే రాష్ట్రంలో ఏర్పాటయ్యే కాంగ్రెస్ ప్రభుత్వంలో మీ సేవలను వినియోగించుకునే విధంగా కార్పొరేషన్ లేదా మరేదైనా రాష్ట్ర బాధ్యత లను అప్పగిస్తామని పీసీసీ ప్రతినిధులు, రేవంత్ రెడ్డి సన్నిహితులు అశోకు అప్పట్లో హామీ ఇచ్చినట్లు తెలిసింది. ఈ క్రమంలోనే నామినేటెడ్ పోస్టుల భర్తీలో ఈ సారి అశోక్ కు పదవి వస్తుందని ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.

**–అశోక్ అజ్ఞాత నేపథ్యం..**

నాటి పీపుల్స్ వార్ పార్టీ నుంచి ఇప్పటి మావోయిస్టు పార్టీకి అంకితమైన కుటుంబంగా గాజర్ల కుటుంబం పేరొందింది. వెలిశాల గ్రామానికి చెందిన గాజర్ల కనకమ్మ, మల్లయ్య దంపతులకు ఐదుగురు సంతానం కాగా, సారయ్య, రవి, అశోక్ ముగ్గురు సోదరులు విప్లవపంథాను ఎంచుకుని పీడిత వర్గాల కోసం అడవిబాట పట్టారు. 1994లో గాజర్ల అశోక్ ఉద్యమంలో చేరారు. రెండున్నర దశాబ్దాల ఉద్యమ ప్రస్థానంలో అనారోగ్యం సమస్యలు ఎక్కువవడంతో దండకారణ్య స్పెషల్ జోన్ కమిటీ మెంబర్ గా పనిచేసిన గాజర్ల అశోక్ అలియాస్ ఐతు 2016లో వరంగల్ పోలీసుల ఎదుట లొంగిపోయారు. కొంతకాలం సాధారణ జీవనం గడిపిన ఆయన మొదటిసారిగా కాంగ్రెస్ పార్టీలో చేరారు. జయశంకర్ భూపాలపల్లి జిల్లా టేకుమట్ల మండలం వెలిశాల అశోక్ స్వస్థలం. ఉమ్మడి వరంగల్ జిల్లాలో ప్రజా సంఘాలు, కమ్యూనిస్టులతో అశోక్ కు మంచి సంబంధాలు ఉన్నాయి. దాదాపు నాలుగు అసెంబ్లీ స్థానాల్లో అశోక్ ప్రభావం చూపించి పార్టీని విజయతీరాలకు చేర్చారు.

# యువత మత్తు పదార్థాలకు అలవాటు పడి జీవితాన్ని నాశనం చేసుకోవద్దు

**-ఖమ్మం పోలీస్ కమిషనర్ సునీల్ దత్**



తరంగాలు/ఖమ్మం జిల్లా బ్యూరో ఖమ్మం సత్తుపల్లి:
యువత మత్తు పదార్థాలకు అలవాటు పడి జీవితాలను నాశనం చేసుకోవద్దని పోలీస్ కమిషనర్ సునీల్ దత్ అన్నారు.మత్తు పధార్థాలకు అలవాటు పడిన వారితో పాటు వారి తల్లిదండ్రులకు మత్తు పదార్థాలతో కలిగే దుష్ప్రయోజనాలపై సత్తుపల్లి పోలీస్టేషన్ లో మంగళవారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ....గత నెలలో గంజాయి సప్లై చేస్తూ..పట్టుబడిన కేసులో నిందుతులను విచారించగా సత్తుపల్లి ప్రాంతాలలో కొంతమందికి గంజాయి సప్లై చేసినట్లు తెలిసిందని అన్నారు.ఈ నేపథ్యంలో గంజాయి సేవించిన వారందరిని గుర్తించి వారితో పాటు వారి తల్లిదండ్రులకు కౌన్సిలింగ్,అవగాహన కల్పించేందుకు ఈ అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేసినట్లు తెలిపారు.ముఖ్యంగా డ్రగ్స్ మహమ్మారి అత్యంత భయంకరమైన వ్యసనమని,మత్తు పదార్థాలు,గంజాయి లాంటివి శరీరానికి హానిచేయడంతో పాటు జీవితాలను అంధకారంలోకి నెట్టివేస్తాయని చెప్పారు.విద్యార్థులు,యువత చెడు వ్యసనాలు,చెడు అలవాట్లకు దూరంగా ఉండాలని సూచించారు.డ్రగ్స్,గంజాయి బారిన పడి ఎంతో మంది జీవితాలు దుర్భరమయ్యాయని అన్నారు. డ్రగ్స్, గంజాయి వంటివి సేవించడం వల్ల మత్తులో విచక్షణ కోల్పోతారని..ఆ సమయంలో ఎటువంటి అనార్థాలకు పాల్పడుతారో తెలియని పరిస్థితి నెలకొంటుందన్నారు. ఆ క్షణం చేసే తప్పుతో జీవితాంతం పోలీస్ స్టేషన్, కోర్టుల చుట్టూ తిరగాల్సి వస్తుందని చెప్పారు. తల్లిదండ్రులు తమ పిల్లల నడవడికను,అలవాట్లను ఎప్పటికప్పుడు గమనిస్తూ ఉండాలని సూచించారు. గంజాయి, ఇతర మత్తు పదార్థాల బారిన పడిన యువకులు సత్ప్రవర్తనతో మంచి మార్గంలో నడుచుకోవడానికి ఈ కార్యక్రమం మంచి మార్గమని అన్నారు. మాదక ద్రవ్యాల అలవాటు మానుకోలేని వారిని డి అడిక్షన్ సెంటర్లకు పంపి కౌన్సిలింగ్ ఇవ్వడం జరుగుతుంది తెలియజేశారు. గంజాయికి అలవాటు పడి మానుకో లేని పరిస్థితి ఉన్న వారికి ప్రభుత్వం వారు ఏర్పాటు చేయబడిన డి అడిక్షన్ సెంటర్ లో ఉచితంగా కౌన్సిలింగ్ అందించడం జరుగుతుందని మీ చుట్టుపక్కల లేదా మీ యొక్క గ్రామాల్లో ఎవరైనా గంజాయి కి అలవాటు పడిన పరిస్థితి ఉంటే వారి యొక్క వివరాలను తెలపాల్సిందిగా సూచించారు.గంజాయి అక్రమ రవాణా చేయడంతో పాటు మత్తు పదార్థాలు వినియోగాన్ని ప్రోత్సహించే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని ఈ సందర్భంగా అన్నారు.ఆనంతరం సత్తుపల్లి పోలీస్ స్టేషన్ సందర్శించిన పోలీస్ కమిషనర్ పోలీస్ సిబ్బందికి పలు సూచనలు చేశారు. అక్రమ రవాణా నియంత్రించాలని, దొంగతనాలు కట్టడికి రాష్ట్ర సరిహద్దు వద్ద వాహనాల తనిఖీలు విస్తృతంగా చేపట్టాలని అన్నారు.ఆనంతరం పోలీస్ స్టేషన్ అవరణలో మొక్కలు నాటారు. కార్యక్రమంలో కల్లూరు ఏసీపీ రఘు,సిఐ కిరణ్ పాల్గొన్నారు.

# కాంటింజెంట్ వర్కర్ల సదస్సులో జీతం, ఉద్యోగ భద్రతపై వినతులు

హైదరాబాద్, తరంగాలు
తెలంగాణ మెడికల్ & పబ్లిక్ హెల్త్ ఎంప్లాయిస్ యూనియన్ హెచ్1 ప్రెసిడెంట్ కర్నాటి సాయిరెడ్డి అధ్యక్షతన జరిగిన రాష్ట్ర స్థాయి కాంటింజెంట్ వర్కర్ల సదస్సులో, కాంటింజెంట్ వర్కర్ల జీతాలు, ఉద్యోగ భద్రతపై వినతులు వినిపించారు.ప్రతినిధి బృందం డైరెక్టర్ డా.రవీంద్ర నాయక్ ని కలిసి, పార్ట్ టైంమ్ కాంటింజెంట్ వర్కర్లను ఫుల్ టైంమ్ గా మార్చి, 10,400/- జీతం ఇవ్వాలని, హెల్త్ కార్డులు, పెన్షన్ సౌకర్యం మరియు ఉద్యోగ భద్రత కల్పించాలని మెమోరాండం ఇచ్చారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర వర్కింగ్ ప్రసిడెంట్ జి. రాజశేఖర్, ఖమ్మం జిల్లా కార్యదర్శి సందీప్, ఎన్ హెచ్ ఎం కాంటింజెంట్ సంఘ అధ్యక్షులు అశోక్, కార్యదర్శి పాండు, ఫుల్ టైం, పార్ట్ టైం సంఘ అధ్యక్షులు హరిప్రసాద్, కార్యదర్శి సువార్త, వర్కింగ్ ప్రెసిడెంట్ రాజసమయ్య తదితరులు పాల్గొన్నారు.



# రక్తదాన శిబిరాన్ని ప్రారంభించిన సీపీ





తరంగాలు ప్రతినిధి/ వరంగల్:
పోలీస్ అమరవీరుల సంస్మరణ దినోత్సవాన్ని పురస్కరించుకొని కాజీపేట పోలీసుల ఆధ్వర్యంలో మడికొండలోని రాజరాజేశ్వరి కళ్యాణ వేదికలో ఎంజియం రక్తనిది సహకారంతో రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా హాజరై రక్తదాన శిబిరాన్ని ప్రారంభించారు. కాజీపేట్, మడికొండ, ధర్మసాగర్, ఎల్కతుర్తి, వేలేరు పోలీస్ స్టేషన్ల పరిధిలోని యువకులు, పోలీస్ అధికారులు ఉత్సాహంగా ఈ రక్తదాన శిభిరంలో పాల్గొని స్వచ్ఛందంగా రక్తదానం చేశారు. అనంతరం రక్తదానం చేసిన వారికి పోలీస్ కమిషనర్ చేతుల మీదుగా సర్టిఫికెట్లు, పండ్లు,హెల్టీ డ్రింక్స్ అందజేశారు.ఈ కార్యక్రమంలో ఏసీపీ తిరుమల్,ఇన్స్ స్పెక్టర్లు కిషన్,పులిరమేష్,యం. జి. యం రక్తనిది ఇంచార్జ్ ఆశతో పాటు ఎస్.ఐ లు ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

# న్యూ లయోలా హై స్కూల్ లో ఘనంగా కొమరం భీమ్ జయంతి



తరంగాలు /హన్మకొండ ప్రతినిధి
తెలంగాణ గోండు బెబ్బులి కొమరం భీం జయంతి న్యూ లయోలా హై స్కూల్ లో ఘనంగా నిర్వహించారు. ముందుగా కొమరం భీమ్ చిత్రపటానికి కరస్పాండెంట్ తాడిశెట్టి క్రాంతి కుమార్, ప్రిన్సిపల్ కర్రే చంద్రశేఖర్ పూలమాలలు వేసి నివాళులర్పించారు.అనంతరం పిల్లల్ని ఉద్దేశించి కరస్పాండెంట్ క్రాంతికుమార్ మాట్లాడుతూ జల్ జమీన్ జంగల్ అనే ఉద్యమాన్ని ఆనాటి నిజానికి వ్యతిరేకంగా, ఆదివాసీల హక్కుల కోసం పోరాడినటువంటి తెలంగాణ సాయుధ పోరాట వీరుడు కొమరం భీమ్ అని అన్నారు.అన్యాయం జరిగితే ఆ అన్యాయాన్ని ప్రశ్నించడం తెలంగాణ ప్రాంత ప్రజల రక్తంలోనే ఉందని ఇక్కడ ప్రజలు విరోజిత పోరాటాలు చేసిన చరిత్ర ఉందని ఆ చరిత్రను కనుమరుగు చేశారని కానీ తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు అయిన తర్వాత తెలంగాణ ప్రాంతంలోని మహనీయుల చరిత్రలను ప్రపంచ దేశాలకు తెలియజేస్తున్నామని మరింత విశ్లేషణలు చేసి వారి చరిత్రను స్పష్టంగా ఈ ప్రపంచానికి ముఖ్యంగా తెలంగాణ ప్రాంత ప్రజలకు తెలియజేయాలని రాష్ట్ర ప్రభుత్వం పాఠశాల విద్యలో పాఠ్యాంశాలుగా మన మహనీయుల చరిత్రను ఏర్పాటు చేసి బోధించాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# అభివృద్ధికి కృషి చేయండి

**-సిపిఐ జిల్లా కార్యదర్శి పోటు ప్రసాద్**
**-డబుల్ బెడ్రూం సంక్షేమ సంఘం అధ్యక్షులుగా బోడా వీరన్న**



తరంగాలు/ఖమ్మం జిల్లా బ్యూరో ఖమ్మం :
డబుల్ బెడ్రూం ఇండ్ల నివాసుల సమస్యల పరిష్కారానికి,అభివృద్ధికి సంక్షేమ సంఘం చిత్తశుద్దితో కృషి చేయాలని సిపిఐ జిల్లా కార్యదర్శి పోటు ప్రసాద్ సూచించారు.డబుల్ బెడ్రూం సంక్షేమ సంఘం అధ్యక్షులుగా బోడా వీరన్న ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.ఖమ్మం కార్పోరేషన్ పరిధిలోని 60వ డివిజన్ మల్లేమడుగు గ్రామంలో నిర్మించిన డబుల్ బెడ్రూం ఇండ్ల సంక్షేమ సంఘం ఎన్నికలు మంగళవారం జరిగాయి.ఈ ఎన్నికల్లో సంక్షేమ సంఘం అధ్యక్షులుగా బోడా వీరన్న ఎన్నికయ్యారు. 10 మందిని కార్యవర్గ సభ్యులుగా,36 మందిని కౌన్సిల్ సభ్యులుగా ఎన్నుకున్నారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన సిపిఐ జిల్లా కార్యదర్శి పోటు ప్రసాద్ మాట్లాడుతూ సంక్షేమ సంఘం ఈ ప్రాంతాభివృద్ధికి డబుల్ బెడ్రూం ఇండ్లలో నివాసం ఉండే వారి సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని ఆయన సూచించారు. రహదారులు, డ్రైనేజీ సౌకర్యం లేదని ప్రజాప్రతినిధులు, అధికారులను కలిసి నిధులు మంజూరు చేయించాలని సూచించారు. ఈ ప్రాంతాభివృద్ధికి సిపిఐ కట్టుబడి ఉంటుందన్నారు. నూతనంగా ఎన్నికైన వీరన్న మాట్లాడుతూ ఇప్పటికే ఈ ప్రాంత సమస్యలను మేయర్ పాటు మంత్రి తుమ్మల నాగేశ్వరరావు దృష్టికి తీసుకెళ్లడం జరిగిందన్నారు.ఐక్యంగా ముందుకు సాగుతామని వీరన్న స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు ఎస్ కె జానిమియా,సిపిఐ నాయకులు బోజడ్ల సూర్యం,పీట్ల కృష్ణమూర్తి,తేజావత్ కృష్ణ, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# రైతులకు తక్షణమే రైతు భరోసా ఇవ్వాలి

**-రెండు లక్షల రుణమాఫీ చేయాలి**
**-అర్హులైన రైతులకు పంట నష్టం అందజేయాలి**
**-సిపిఎం,తెలంగాణ రైతు సంఘం డిమాండ్..**
**-తాసిల్దార్ కు వినతిపత్రం అందజేత..**



తరంగాలు /పాలేరు ఆర్సీ /
ఎన్నో కష్టాలను ఓర్చి వ్యవసాయం చేస్తున్న రైతులను కాంగ్రెస్ ప్రభుత్వం మోసం చేస్తుందని, కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే రైతులకు ఇచ్చిన హామీలను అమలు చేస్తామని చెప్పి నేడు రైతులను మోసం చేసేలా ప్రకటనలు చేయడం విడ్డూరమని అన్నారు. ఇప్పటికే రెండు పంటల కాలానికి వ్యవసాయ పెట్టుబడి కోసం రైతు భరోసా ఇవ్వలేదని,నేడు ఇవ్వటం కుదరదు వచ్చే పంటలకు రైతు భరోసా ఇస్తామని వ్యవసాయ శాఖ మంత్రి ప్రకటించటం రైతులను మోసం చేసినట్టే అవుతుందని విమర్శించారు. రెండు లక్షల రుణమాఫీని తక్షణమే అమలు చేయాలని కోరుతూ... సిపిఎం, తెలంగాణ, రైతు సంఘం ఆధ్వర్యంలో మంగళవారం కూసుమంచి మండల తహశీల్దార్ కరుణశ్రీ కి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా సిపిఎం మండల కార్యదర్శి యడవల్లి రమణారెడ్డి,తెలంగాణ రైతు సంఘం జిల్లా నాయకులు మల్లెల సన్మతరావు మాట్లాడుతూ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి పది నెలలు అవుతున్న ఇంతవరకు రైతులకు వ్యవసాయ పెట్టుబడి కోసం భరోసాను ఇవ్వలేదని,వెంటనే రైతులందరికీ రైతు భరోసాను అందజేయాలని రెండు లక్షల లోపు రుణమాఫీ చేస్తానని చెప్పారు.కానీ మండలంలో చాలా మంది రైతులకు రూ.2లక్షల రుణమాఫీ కాలేదని గుర్తుచేశారు.రైతులకు రుణమాఫీ కాకుండా వున్న రైతులకు రుణమాఫీ వెంటనే చేయాలని కోరారు అలానే ఈ ఏడాది సెప్టెంబర్ 1 పాలేరు ఏటి ప్రాంతంలో వచ్చిన వరదలకు రైతులకు తీవ్రమైన పంట నష్టం జరిగిందని,ఈ పంట నష్టం కూడా నష్టపోయిన ప్రతి రైతుకి నష్టపరిహారం అందలేదని అనర్హులైన వారికి పంట నష్టపరిహారం అందిందని, నిజమైన నష్టం జరిగిన రైతులకు పంట నష్టపరిహారం అందలేదని, కౌలు రైతులకు పంట నష్టపరిహారం అందజేయాలని, అర్హులైన ప్రతి రైతుకి పంట నష్టపరం అందజేయాలని డిమాండ్ చేశారు.లేని పక్షంలో రైతుల తరఫున కార్యాలయాన్ని ముట్టడించాల్సిన అవసరం వస్తుందని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ప్రభుత్వం ఇప్పటికైనా స్పందించి అర్హులైన రైతులందరికీ నష్టపరిహారంతో పాటు, రైతు భరోసా,రుణమాఫీ వెంటనే రైతు ఖాతాలో జమ చేయాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఎం సీనియర్ నాయకులు శీలం గురుమూర్తి, తోటకూర రాజు, తెలంగాణ రైతు సంఘం మండల కార్యదర్శి బిక్కసాని గంగాధర్, గన్యనాయక్, బాస్ నాయక్, వీరారెడ్డి,కర్ణబాబు, వెంకన్న,వెంకటేశ్వరరావు, వీరాస్వామి,వెంకటయ్య, రైతులు పాల్గొన్నారు.

## రైతువేదికలో రైతులకు దృశ్యశ్రవణం ద్వారా అవగాహన

**-వరి పత్తి పంటలో పాటించాల్సిన యాజమాన్య పద్ధతులపైన అవగాహన కల్పించిన శాస్త్రవేత్తలు**





తరంగాలు/ఆలేరు ఆర్సీ :
యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండల కేంద్రంలోని రైతువేదిక నందు వ్యవసాయ శాఖ నిర్వహిస్తున్నటువంటి రైతు నేస్తం కార్యక్రమంలో భాగంగా రైతులకు వీడియో కాన్ఫరెన్స్ (దృశ్యశ్రవణ) విధానం ద్వారా అవగాహన కార్యక్రమంలో భాగంగా రైతులకు వరి మరియు ప్రత్తి పంటలో పాటించాల్సిన యాజమాన్య పద్ధతుల పైన శాస్త్రవేత్తలు అవగాహన కల్పించడం జరిగింది. మరియు రైతుల సందేహాలను కూడా అడిగి తెలుసుకుని వారికి సూచనలు ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమానికి జిల్లా వ్యవసాయ అధికారి గోపాల్ , ఆత్మకూరు(ఎం) మండల వ్యవసాయ అధికారి బత్తుల అరుణకుమారి, ఆత్మకూరు(ఎం) మండల వ్యవసాయ విస్తరణ అధికారులు చేగూరి మనీషా, వి సరిత, టి సౌమ్య, కె శ్రీకర్, కె క్రాంతి కుమార్ మరియు రైతులు పాల్గొనడం జరిగింది.

## 6వ వార్డ్ బహదూర్ పేటలో అంగిడి ఆంజనేయులు చేయూత



తరంగాలు/ఆలేరు ఆర్సీ :
యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మున్సిపాలిటీ 6వ వార్డ్ బహదూర్ పేట కి చెందిన సుధగాని ఎల్లెందర్ కి రోడ్ ప్రమాదం జరిగి నడవరాని స్థితిలో ఉన్నారు.ఇట్టి విషయం తెలుసుకున్న 6వ వార్డ్ కాంగ్రెస్ పార్టీ కంటెస్టెడ్ కౌన్సిలర్ అంగిడి ఆంజనేయులు వెళ్లి వారిని పరామర్శించి వారికి 5000/- రూపాయల ఆర్థిక సహాయాన్ని అందించడం జరిగింది. వీరితో పాటు కాంగ్రెస్ పార్టీ వార్డ్ అధ్యక్షులు వట్టిపల్లి శ్రీనివాస్, సీనియర్ నాయకులు వట్టిపల్లి సిద్దిరాజు, కూళ్ల నర్సింహులు, వట్టిపల్లి రాములు, వట్టిపల్లి లక్ష్మణ్, కూళ్ల జహంగీర్, కమ్మంపల్లి శ్రీరాములు, మోతె అబ్బులు, పల్లె మహేష్, వార్డ్ ఉపాధ్యక్షులు కమ్మంపల్లి శివకుమార్, యూత్ అధ్యక్షులు పర్శ నరేష్, గజరాజు ప్రకాష్, సంగి రంజిత్, పుప్పాల రాజేష్, పాండు, గణేష్, తదితరులు పాల్గొన్నారు.

## ఫీజు బకాయిలు విడుదల చేయాలని కలెక్టరేట్ ముట్టడి





**-వేలాది మంది విద్యార్థులతో దద్దరిల్లిన కలెక్టరేట్**
**-పోలీసులకు విద్యార్థులకు తోపులాటరణరంగంగా మారిన కలెక్టరేట్**
**-పల్లగొర్ల మోదీరాందేవ్**

తరంగాలు ప్రతినిధి/ భువనగిరి నియోజకవర్గం
యాదాద్రి భువనగిరి జిల్లా భువనగిరి కలెక్టరేట్లో ఎస్సీ,ఎస్టి, బీసీ,ఈ బి సి మైనార్టీ విద్యార్థులకు ప్రభుత్వం చెల్లించాల్సినటువంటి 7,500 కోట్ల బకాయిలను వెంటనే చెల్లించాలి.బీసీ సంఘం జాతీయ అధ్యక్షులు మాజీ ఎంపీ ఆర్ కృష్ణన్న పిలుపుమేరకు బీసీ విద్యార్థి రాష్ట్ర ఉపాధ్యక్షులు పల్లగొర్ల మోదీరాందేవ్ ఆధ్వర్యంలోయాదాద్రి కలెక్టరేట్ ముట్టడించిన వేలాది మంది విద్యార్థులు తరలి వచ్చే తరుణంలో పోలీసులకు విద్యార్థులకు తోపులాటతో కలెక్టరేట్ రణరంగంగా మారింది,ముఖ్య నాయకులతో డిప్యూటీ కలెక్టర్ కు వినతిపత్రం ఇచ్చారు.వారు మాట్లాడుతూ విద్యార్థులకు రావలసిన ఫీజు బకాయిలు 7500 కోట్లను వెంటనే విడుదల చేయాలి చదువుకునే ప్రతి విద్యార్థికి 20 వేల స్కాలర్షిప్ ఇవ్వాలని కాలేజీ ఫీజులను ప్రభుత్వమే పూర్తిగా భరించాలి జీవో నెంబర్ 29 ను రద్దు చేసి రాష్ట్రంలో ఖాళీగా ఉన్న రెండు లక్షల 50 వేల ఉద్యోగాలను భర్తీ చేయాలి స్కైవర్లు ఫ్లైఓవర్లు కట్టడానికి ఎంఎల్ఏ ఆఫీసులు కట్టడానికి మంత్రులకు కార్లు కోనడనికి డబ్బులు ఉంటాయి గాని విద్యార్థులకు స్కాలర్షిప్ల డబ్బులు ఇవ్వడానికి ఉండవా మూసిల మురికి తీయడానికి లక్ష 50 వేల కోట్లు ఉంటాయి భవిష్యత్తు సంపద కలిగినటువంటి విద్యార్థులకు ఇవ్వడానికి డబ్బులు ఉండవా మిషన్ భగీరథ మిషన్ కాకతీయలకు లక్షల కోట్ల బడ్జెట్ పెడతారు, ఎందుకంటే అవిటి మీద కమిషన్లు వస్తాయి విద్యార్థుల మీద కమిషన్లురావు 100 రోజులలో విద్యార్థుల సమస్యలు అన్ని పరిష్కరిస్తాం యువతలకు స్కూటీలు ఇస్తామని నిండా ముంచింది.ఈ ప్రభుత్వం వైయస్సార్ ముఖ్యమంత్రి హయాం 2008లో ఆర్ కృష్ణన్న అమర నిరాహార దీక్ష చేసి పేద విద్యార్థులకు పూర్తి ఫీజులు ప్రభుత్వమే భరించే విధంగా రియంబర్స్మెంట్ పెట్టిస్తే ఈ ప్రభుత్వం తుంగలోకి దక్కింది, వెంటనే 2008 జీవో ప్రకారం ప్రభుత్వమే పూర్తిఫీజులను భరించాలి,ఇంటర్ చదివే విద్యార్థులకు రియంబర్స్మెంట్ 1800 నుంచి 15 వేలకు పెంచాలి దరఖాస్తు చేసిన ప్రతి విద్యార్థికి విదేశీ విద్య స్కాలర్షిప్ ఇవ్వాలి హాస్టల్ విద్యార్థులకు మెస్ చార్జీలు 1100 నుండి 3,000 కు పెంచాలి,స్కాలర్షిప్ల 5000 నుంచి 20 వేలకు పెంచాలి గురుకులాల్లో మెరుగైన వసతులు కల్పించి సొంత భవనాలు ఏర్పాటు చేయాలి అదనంగా నియోజకవర్గానికి రెండు గురుకుల ఏర్పాటు చేయాలి, కాలేజ్ హాస్టల్స్ జిల్లా కేంద్రాలతోపాటు హైదరాబాద్లో కలిపి మరో 400 హాస్టల్స్ మంజూరు చేయాలి ఐఐటి ఐఐఎం కోర్సులు చదివే వారికి ఫీజు రియంబర్స్మెంట్ పథకం అమలు చేయాలి పోటీ పరీక్షల కోసం జిల్లాకు మూడు కోచింగ్ సెంటర్లు ఏర్పాటు చేయాలి విద్యాశాఖ మంత్రి ఏర్పాటు చేసి విద్యార్థుల సమస్యలు వెంటనే పరిష్కరించాలి లేని యెడల ప్రభుత్వాన్ని అటుడికించి ధర్నాలు రాస్తారోకోలు బందులు చేసి బస్సులు దానం చేస్తాం అని హెచ్చరించారు.ఈ సమావేశంలో వట్టెం మధు,కరుణాకర్ రెడ్డి,ఎత్తరి చందు,భూక్య బాలాజీ నాయక్, నల్ల గుణవర్ధన్, విజ్ఞాన్, జస్వంత్, ఉపేందర్,మనసా,శంకర్,నవీన్,వాసు,శిరీష,రమాదేవి ఉషాశ్రీతదితరులు పాల్గొన్నారు.

## జనావాసాల మధ్య సిమెంట్ పరిశ్రమా...?

**-ప్రజారోగ్యం - పర్యావరణాన్ని దెబ్బతీసే సిమెంటు పరిశ్రమ మాకొద్దు**
**-తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రికి బహిరంగ లేఖ**



తరంగాలు/ఆలేరు ఆర్సీ :
యాదాద్రి భువనగిరి జిల్లా రామన్నపేట మండల కేంద్రంలో ప్రధాని గ్రూప్ వారు అంబుజా సిమెంట్ పరిశ్రమ నిర్మించ తలపెట్టారు. ఈనెల 23న ప్రజాభిప్రాయ సేకరణ రామన్నపేటలో నిర్వహిస్తున్నారు. జనాభాసాల మధ్య నెలకొల్పే ఈ పరిశ్రమను అన్ని రాజకీయ పార్టీలు విద్యావంతులు అన్ని తరగతుల ప్రజలంతా ఐక్యంగా వ్యతిరేకిస్తున్నారు ప్రజారోగ్యం పర్యావరణం పశు సంపదకు తీవ్ర నష్టం చేస్తున్న ఈ పరిశ్రమను సిపిఎం పూర్తిగా వ్యతిరేకిస్తుంది. ఈ పరిశ్రమ నెలకొల్పే ప్రాంతానికి అతి సమీపంలో ప్రజలు స్థిర నివాసాలు ఏర్పాటు చేసుకున్నారు. వ్యవసాయ భూములు వరి పత్తి పండించే రైతులు పశు సంపదపై ఆధారపడే పాడి రైతులు వందలాది మందికి జీవనోపాధి కల్పించే మూసి కాలువలు ఉన్నాయి. ఈ పరిశ్రమ నుండి వెలువడే దుమ్ము ధూళి ప్రజారోగ్యాన్ని పంట పొలాలను పర్యావరణాన్ని నష్టపరుస్తుంది ప్రజలు రోగాలు పాలవుతారు. ఏ పరిశ్రమనైనా అభివృద్ధికి ఉపయోగపడాలి కానీ ప్రజా వినాశనాన్ని కోరుకోవద్దు ఇప్పటికే మూసి విషపు జలాలతో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. కావున దయచేసి వాయు జల ధ్వని కలుష్యాన్ని కలిగించే సిమెంటు పరిశ్రమలు రామన్నపేట ప్రాంతంలో అనుమతించ కూడదని సిపిఎం జిల్లా కార్యదర్శి ఎండీ జహంగీర్ ముఖ్యమంత్రికి బహిరంగ లేఖ ద్వారా విజ్ఞప్తి చేసారు అని సిపిఎం ఆత్మకూరు(ఎం) మండల కార్యదర్శి వేముల బిక్షం పత్రికలకు విడుదల చేసిన లేఖలో పేర్కొన్నారు.

## బీసీ సంక్షేమ సంఘం ఖానాపురం మండల కమిటీ నియామకం

**-అధ్యక్ష,ప్రధాన కార్యదర్శులుగా గంద్రాతి శ్రీనివాస్,బాశెట్టి అశోక్ కుమార్**
**-బీసీ సంఘం జిల్లా నాయకులు ద్యాగల శ్రీనివాస్ ముదిరాజ్**





తరంగాలు/ నర్సంపేట ఆర్సీ :
వరంగల్ జిల్లా నర్సంపేట నియోజకవర్గం ఖనాపురం మండల బీసీ సంక్షేమ సంఘం మండల కమిటీని వరంగల్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్,నర్సంపేట నియోజకవర్గ ఇన్చార్జ్ ద్యాగల శ్రీనివాస్ ముదిరాజ్ మండల కమిటీని ఎన్నుకున్నారు. మండల అధ్యక్షునిగా గంద్రాతి శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శిగా బాశెట్టి అశోక్ లతో పాటు అధ్యక్షునిగా సుంకరి నాగేశ్వరరావు, ఉపాధ్యక్షునిగా అనంతుల వెంకటేశ్వర్లు గౌడ్, కోశాధికారిగా తూడి కోటేశ్వరరావు,కార్యదర్శిగా తూడి మధు, సహాయ కార్యదర్శిగా చింతకింది శోభన్ లను ఎన్నుకున్నారు.ఈ సందర్భంగా ద్యాగల శ్రీనివాస్ మాట్లాడుతూ రాష్ట్రంలో బీసీల వెనుకబాటు తనానికి కారకులైన అగ్రవర్ణ నాయకుల పెత్తనానికి చరమగీతం పాడాలని అన్నారు.బీసీల ఐక్యతతో పాటు బీసీల హక్కుల కోసం నిరంతరం పోరాడుతున్న జాతీయ అధ్యక్షులు జాజుల శ్రీనివాస్ గౌడ్ నాయకత్వంలో మనం కుల వృత్తులుగా వేరైనా మనమంతా ఒక్కటే అనే నినాదంతో ఏకమై ఉద్యమించాలని అన్నారు. జాతీయ అధ్యక్షులు జాజుల శ్రీనివాస్ గౌడ్ పోరాట ఫలితంలో భాగంగా కోనసాగుతున్న సమగ్రకుల గణన బీసీల రిజర్వేషన్ల పోరాటంలో వరంగల్ జిల్లాతో పాటు నర్సంపేట నియోజకవర్గం ముందు వరుసలో ఉండాలని ద్యాగల శ్రీనివాస్ పిలుపునిచ్చారు. నర్సంపేట నియోజకవర్గం తో పాటు వరంగల్ జిల్లాలోని బీసీలను బలోపేతం చేసేందుకు మా వంతు కృషి చేస్తామని అన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు నందగిరి రజనీకాంత్,కోడి అశోక్ కుమార్ యాదవ్,నాయకులు మద్దెల శ్యాం కుమార్ యాదవ్, మరి క్రాంతి కుమార్,రాజు, విక్రమ్ తదితరులు పాల్గొన్నారు.



# 31న వస్తున్న కిరణ్ అబ్బవరం క... మూవీ

కిరణ్ అబ్బవరం కాంపౌండ్ నుంచి వస్తోన్న తొలి పాన్ ఇండియా ప్రాజెక్ట్ క . సుజిత్-సందీప్ డైరెక్ట్ చేస్తున్నారు. 1970స్ ఆంధ్రప్రదేశ్‌లోని కృష్ణగిరి గ్రామం బ్యాక్ డ్రాప్‌లో సాగే పీరియాడిక్ థ్రిల్లర్‌గా తెరకెక్కుతున్న ఈ చిత్రం అక్టోబర్ 31న దీపావళి కానుకగా గ్రాండ్‌గా విడుదల కానుంది. ప్రమోషన్స్‌లో భాగంగా ట్రైలర్ లాంచ్ చేయనున్నారు మేకర్స్. మిస్టరీ, థ్రిల్లింగ్, సస్పెన్స్ ఎలిమెంట్స్‌తో క ప్రపంచంలో మిమ్మల్ని ముంచెత్తడానికి అంతా సిద్ధంగా ఉంది.. అంటూ ట్రైలర్‌ను అక్టోబర్ 24న లాంచ్ చేయనున్నట్టు ప్రకటించారు. డార్క్ షేడ్స్‌లో ఎండిన చెట్ల మధ్యలో అనుమానాస్పద ఆకారం.. దానిపై గొడ్డలి లాంటి ఆయుధం నీడ కనిపిస్తున్న విజువల్స్ ట్రైలర్‌తోపాటు సినిమాపై సూపర్ క్యూరియాసిటీ పెంచేస్తున్నాయి. టైం ట్రావెల్ స్టోరీ చుట్టూ తిరిగే క చిత్రం నుంచి విడుదలైన రషెస్‌కు మంచి స్పందన వస్తోంది. ఈ చిత్రంలో 2018 ఫేం తాన్వి రామ్, గం గం గణెళిశా ఫేం నయన్ సారిక ఫీ మేల్ లీడ్ రోల్స్ పోషిస్తున్నారు. వరలక్ష్మి సమర్పణలో శ్రీచక్రాస్ ఎంటర్‌టైన్‌మెంట్స్ బ్యానర్‌పై నిర్మిస్తున్న ఈ చిత్రానికి శ్యా?మ్ సీఎస్ మ్యూజిక్, బ్యాక్‌గ్రౌండ్ స్కోర్ అందిస్తున్నాడు.

# వారెవ్వా.. ఏం మారింది భయ్యా..

## నెట్టింట గత్తరలేపుతోన్న ప్రేమ కావాలి హీరోయిన్..

విలక్షణ నటుడు సాయి కుమార్ తనయుడు ఆది సాయి కుమార్ హీరోగా వెండితెరకు పరిచయమైన సినిమా ప్రేమకావాలి. డైరెక్టర్ విజయ్ భాస్కర్ దర్శకత్వం వహించిన ఈ సినిమా 2011లో విడుదలై భారీ విజయాన్ని అందుకున్న సంగతి తెలిసిందే. ఇందులో ఇషా చావ్లా హీరోయిన్.ఈ మూవీతోనే కథానాయికగా తన కెరీర్ స్టార్ట్ చేసింది ఇషా. ఫస్ట్ మూవీతోనే అందం, అభినయంతో ప్రేక్షకులను కట్టిపడేసింది ఈ వయ్యారి. ఈ సినిమాలోని సాంగ్స్ సూపర్ హిట్ అయ్యాయి. అలాగే ఇషా చావ్లాకు కూడా మంచి క్రేజ్ వచ్చేసింది.ప్రేమ కావాలి సినిమా హిట్ కావడంతో ఇషా చావ్లాకు యూత్?లో మంచి ఫాలోయింగ్ వచ్చింది. అతి తక్కువ సమయంలోనే ఇండస్ట్రీలో క్లిక్ అయ్యింది. కానీ ఆ తర్వాత ఈ బ్యూటీకి అదృష్టం కలిసిరాలేదు. తెలుగులో వరుస ఆఫర్స్ వచ్చాయి.. కానీ స్టార్ డమ్ రాలేదు.ఆ తర్వాత చిన్న చిన్న చిత్రాల్లో నటించిన ఇషా చావ్లా చాలా రోజులుగా సినిమాలకు దూరంగా ఉంటుంది. ప్రస్తుతం తెలుగులోకి రీఎంట్రీ ఇచ్చేందుకు రెడీ అయ్యింది. మెగాస్టార్ చిరంజీవి నటిస్తోన్న విశ్వంభర మూవీలో నటిస్తున్నట్లు టాక్.పదేళ్ల గ్యాప్ తర్వాత తిరిగి తెలుగు సినిమాల్లో నటిస్తుంది ఇషా చావ్లా. తాజాగా ఈ అమ్మడుకు సంబంధించిన లేటేస్ట్ ఫోటోస్ నెట్టింట ఆకట్టుకుంటున్నాయి. చదువు పూర్తైన వెంటనే యాక్టింగ్ కోర్స్ తీసుకున్న ఈ ఢిల్లీ బ్యూటీ.. ఇప్పుడు సరైన క్రేజ్ కోసం చూస్తుంది.




# పొట్టేల్ ప్రమోషన్లలో అనన్య నాగళ్ల

## -ఓ మంచి చిత్రం ..ఆదరించడని వినతి

అనన్య నాగళ్ల ప్రధానపాత్రలో నటించిన చిత్రం 'పొట్టేల్' అక్టోబర్ 25న విడుదల కానున్న నేపథ్యంలో వరుస ప్రమోషన్స్‌లో పాల్గొంటున్నారు. కమిట్‌మెంట్‌ను ఎదుర్కొన్నారా?అన్న సామాజిక మాధ్యమాల వేదికగానూ తీవ్ర చర్చకు దారి తీసింది. తాజాగా ఈ అంశంపై అనన్య మాట్లాడారు. ఇంత డైరెక్ట్‌గా వేదికపై ఉన్న నటిని సున్నితమైన అంశంపై ఎలా ప్రశ్నించారని ఇంటికి వెళ్లాక కూడా ఆలోచించాను. అప్పుడు నాకు ఒక్కటే అనిపించింది. 'సంస్కారం అనేది ఉంటే ఇలాంటి ప్రశ్నలు వేయరు కదా' అనుకున్నా. నటిగా గుర్తింపు తెచ్చుకోవాలనేది నా కల. 5 సంవత్సరాల నుంచి దీని కోసం నేను ఇంట్లో ఫైట్ చేస్తున్నా. 'ఇండస్ట్రీలోకి వెళ్లి కుటుంబం పరువు తీసేసింది' అని కొందరు ఆలోచిస్తుంటారు. కానీ, 'పొట్టేల్' చూసిన తర్వాత మా ఇంట్లో వాళ్లందరూ గర్వంగా ఫీలవుతారనుకున్నా. 'ఇంత గొప్ప సినిమాలో మా అమ్మాయి నటించింద'ని మా అమ్మ అందరితో చెబుతారని చాలా ఆనందించాను. అలాంటప్పుడు ఈ ప్రశ్న వేసి ఆనందం లేకుండా చేశారు. ఇప్పుడు నేను సక్సెస్ అయినా.. కమిట్‌మెంట్‌కు అంగీకరించాను కాబట్టి సక్సెస్ అయ్యానని అందరూ అనుకుంటారు. ఇప్పుడు మళ్లీ బంధువులందరూ ఇదే విషయం మా అమ్మను అడుగుతారు. హీరోయిన్లు మేకప్ వేసుకుని.. ఎప్పుడూ నవ్వుతూనే ఉంటున్నంత మాత్రాన వారికి హృదయం ఉండదు, ఫ్యామిలీ ఉండదని కాదు. మమ్మల్నీ గౌరవించండని పేర్కొన్నారు.



# రాజా సాబ్‌లో ఆ విషయంపై ప్రభాస్ ఫోకస్



అయితే ఫాంటసీ డ్రామాలు.. లేదంటే భారీ యాక్షన్ థ్రిల్లర్స్.. అదీ కాదంటే లార్జర్ దెన్ లైఫ్ కారెక్టర్స్.. ఇవన్నీ చేసి చేసి ప్రభాస్ తెగ బోర్ ఫీల్ అవుతున్నారేమో..? అందుకే తను ఈ మధ్య మిస్ అయిందంతా మారుతి రాజా సాబ్ సినిమాలో చూపించేస్తున్నారు రెబల్ స్టార్. తాజాగా ఫ్యాన్స్‌కు మరో గిఫ్ట్ ఇచ్చారు మారుతి. మరి అదేంటో మీరే చూసేయండి..! బాహుబలి తర్వాత ప్రభాస్‌తో రెగ్యులర్ సినిమాలు చేయడమే మరిచిపోయారు దర్శకులు. ఆయన డేట్స్ ఇస్తే చాలు.. భారీ యాక్షన్ సినిమాలు లేదంటే లార్జర్ దెన్ లైఫ్ కారెక్టర్లు చేయిస్తూ ఒకప్పటి డార్లింగ్‌ను మర్చిపోయేలా చేసారు దర్శకులు. మధ్యలో రాధే శ్యామ్‌లో లవర్ బాయ్‌లా కనిపించినా.. అందులోనూ భారీగా విజువల్ ఎఫెక్ట్స్ జొప్పించారు దర్శకుడు రాధాకృష్ణ కుమార్. సాహెూ, ఆదిపురుష్, సలార్, కల్కి.. ఇలా ఏ సినిమా తీసుకున్నా బడ్జెట్ వందల కోట్లు పక్కా. అందుకే కాస్త రిలీఫ్ కోసం మారుతితో పక్కా ఎంటర్‌టైనర్ చేస్తున్నారు ప్రభాస్. దీనికోసం కూడా 200 కోట్లు ఖర్చు చేస్తుంది పీపుల్ మీడియా ఫ్యాక్టరీ.ప్రతిరోజు పండగే తర్వాత మారుతికి సరైన హిట్ లేదు. మంచి రోజులొచ్చాయి, పక్కా కమర్షియల్ ఫ్లాపయ్యాయి. అయినా మారుతిపై నమ్మకంగా ఉన్నారు ప్రభాస్. గ్లింప్స్‌తోనే ప్రభాస్ లుక్‌పై ఓ క్లారిటీ వచ్చింది. తాజాగా రాజా సాబ్ నుంచి మరో లుక్ వచ్చింది. ఇందులో డార్లింగ్ లుక్‌లో దర్శనమిచ్చారు ప్రభాస్. హార్రర్ కామెడీగా రాజా సాబ్ వస్తుంది. అక్టోబర్ 23న ప్రభాస్ బర్త్ డే కానుకగా టీజర్ విడుదల కానుంది. 2025 ఎప్రిల్ 10న రానున్నాడు రాజా సాబ్. ఇందులో మాళవిక మోహనన్, రిద్ధి కుమార్, నిధి అగర్వాల్ హీరోయిన్లుగా నటిస్తున్నారు.

# కవిన్ బ్లడీ బెగ్గర్ తెలుగు రిలీజ్ డేట్ ఫైనల్.. !




కోలీవుడ్ టాలెంటెడ్ యాక్టర్ల జాబితాలో టాప్‌లో ఉంటాడు కవిన్. ఈ స్టార్ యాక్టర్ లీడ్ రోల్‌లో నటిస్తోన్న తాజా చిత్రం బ్లడీ బెగ్గర్ . శివ బాలన్ ముత్తుకుమార్ దర్శకత్వం వహిస్తున్నాడు. బ్యానర్‌పై స్టార్ డైరెక్టర్ నెల్సన్ దిలీప్ కుమార్ ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. బ్లడీ బెగ్గర్ తమిళ్ వెర్షన్ దీపావళి కానుకగా థియేటర్లలో సందడి చేయనుంది.కాగా తెలుగు వెర్షన్ విడుదలయ్యేది ఎప్పుడో క్లారిటీ వచ్చేసింది. బ్లడీ బెగ్గర్‌ను తెలుగులో నవంబర్ 7న విడుదల చేయనున్నారు. ఈ చిత్రాన్ని తెలుగులో ఏసియన్ సురేశ్ ఎంటర్‌టైన్‌మెంట్ ఎల్‌ఎల్‌పీ విడుదల చేయనుంది. ఈ విషయాన్ని తెలియజేస్తూ రిలీజ్ చేసిన పోస్టర్ నెట్టింట వైరల్ అవుతోంది. జెన్ మార్టిన్ ఈ చిత్రానికి సంగీతం అందిస్తున్నాడు. ఈ చిత్రం నెల్సన్ దిలీప్‌కుమార్ తొలి ప్రొడక్షన్ వెంచర్ కావడం విశేషం.

Printed,Published by,Owened by **GADDAM NAGARAJU &** Printed at ,arun publication ,HNO 51/1 indhiramma colony,phase 1,nizampet, Hyderabad **RNI. NO TELTEL/2022/83463 &** Published at .HNO 3-123shivanagar colony,Ellanda, Wardhannapet, warangal 506313.. telangana
**EDITOR : GADDAM NAGARAJU . CELL :9494923460 . Website : WWW.tharangalu.com Email : nagarajugaddam009@gmail.com**